# కార్మిక లోకం



We are a fast growing Pharmaceutical Company with a modern factory promoted by a Non-Resident Indian from U.S.A. manufacturing and marketing a wide range of Formulations for the first time in the country to alleviate the misery of pain and disease.

We specialise in the latest drug delivery system — 'Microdialysis Cells' which offers precision in the timing of drug release the rate of drug release thus ensuring smooth plasma levels with convenience of dosage.

## PRODUCT SPECIALITIES

**BETACAP-TR 40, 80, & 120 mg.**
(Propranolol Hydrochloride in timed release 'Microdialysis Cells')

**CARDICAP-TR 20, 40 mg.**
(Isosorbide dinitrate in timed release 'Microdialysis Cells')

**POTRELEASE T.R. 600 mg.**
(Potassium Chloride in timed release 'Microdialysis Cells')

**POTRELEASE LIQUID-210 ml.**
(Potassium Chloride Liquid)

**T.R. PHYLLIN SYRUP 200 ml.**
(Theophylline Syrup)

**T.R. PHYLLIN-125, 250 mg.**
(Theophylline in timed release 'Microdialysis Cells)

**CAMRELEASE-TR 10, 15 mg.**
(Diazepam in timed release 'Microdialysis Cells')

**COTASPIRIN-ER 325 mg.**
(Enteric Release Aspirin tablet)

**CEPIAM-TR 8 mg.**
(Chlorpheniramine Maleate in timed release Microdialysis Cells')

**IBUBID-TR 300 mg.**
(Ibuprofen in timed release 'Microdialysis Cells')

**COLDACT CAPSULES**
(Phenylpropanolamine Hcl and Chlorpheniramine Maleate in timed release 'Microdialysis Cells')

**COLDACT SYRUP 60 ml.**
(Phenylpropanolamine Hcl and Chlorpheniramine Maleate )

NATCO

AN ADVANCED TECHNOLOGY FOR AN IMPROVED QUALITY OF LIFE

# కార్మికలోకం

సి.ఐ.టి.యు. ఆంధ్రప్రదేశ్ కమిటీ మాసపత్రిక

సంపుటి : 15 ఏప్రిల్ 1989 వెల 1-50 సంచిక 4


# మేడే సాంప్రదాయాలకు పునరంకితమౌదాం !

మరోసారి మేడే వస్తోంది.

ఎక్కడో అమెరికా రాష్ట్రాలలో ఏనాడో, నూట మూడు సంవత్సరాల క్రితం వినపడింది ఒక కేక. "ఎనిమిది గంటలేపని" అని వేల కంఠాలు గర్జించిన వేళ అది.

ఈ నాడు ఆ కేక. ఇందుగల దందు లేద"నే చందంగా విశ్వవ్యాప్తమైంది. పని గంటలకే పరిమితమైన ఆనాటి గర్జన "కష్టజీవుల రాజ్యం" అనే నినాదంగా మారి ప్రపంచాన్ని కుదిపి వేస్తోంది.

కరకు తుపాకుల కరాళ నృత్యంతో ఆ ఉద్యమాన్ని అణచి వేసినట్లు భ్రమపడి జబ్బలు చరుచుకున్నారు ఆనాటి పారిశ్రామిక వేత్తలు, వారి ప్రభుత్వమూ.... కానీ.... బూడిదైన అది శక్తి మరలా సజీవమై విజృంభించినట్లే, అణగి పోయినట్లు కనిపించిన ఆనాటి ఎర్రజెండా ముప్పై ఏండ్లకే "రెక్క విప్పిన రివల్యూషన్" అయింది. పని గంటలు తగ్గింపుగా, ఒక దేశపు పరిపాలననే చేపట్టింది. మరో మూడు దశాబ్దాలు గడిచే సరికి ప్రపంచంలో మూడవ వంతు దోపిడి లేని సమాజంగా రూపు దాల్చింది. పరదేశాల దోపిడితో, పరాన్న భుక్కుగా బతికే సామ్రాజ్య వాదపు ధృతరాష్ట్ర కౌగిలినుండి వలస దేశాలు విముక్తి పొందాయి.

ఇదే ఆనాటి చికాగో వీరులు చిందించిన రక్తం ఈనాటికి తెచ్చిన ఫలితం. ఆ వీరుల రక్తంతో ఎర్రబారిన జండా సాగించిన మహాప్రస్థానం.

## సంపాదకీయం

మరొకసారి మేడే వస్తోంది.
తలచుకుందాం ఆనాటి త్యాగాలను
మలచుకుందాం ప్రపంచాన్ని కష్టజీవుల స్వర్గంగా
అందుకే పిడికిలి బిగిద్దాం ఈనాడు అయితే.

మనకు అడ్డంకులు తక్కువ కాదు. మనపై సాగుతున్న దాడి పెరుగుతోంది. దివాలా ఎత్తుతున్న ఈ దేశపు పెట్టుబడి దారీవర్గం, తన చేతగాని తనపు భారాలను కష్టజీవులపై రుద్దాలని చూస్తున్నది పెరిగే జీవన ప్రమాణాలకు సరిపడా జీతాలు లేవు.

తానే పెంచే ధరలకు కష్టజీవులు బలౌతుంటే పరిహారం తగ్గించే మార్గాలు వెతుకుతోంది. కొత్త ఇండెక్స్ అందుకు సరికొత్త ఉదాహరణ సంక్షోభం పెరిగి పరిశ్రమలకు ఆర్డర్లు తరుగుతుంటే ఉత్పత్తితో ముడి పెట్టి జీతాలంటూ కొత్త కొత్త సిద్ధాంతాలు, వల్లిస్తోంది

కాంట్రాక్టు, క్యాజువల్ కార్మికులను అంతకంతకూ పెంచి జీతాలకోత విధిస్తోంది. పరిశ్రమల మూసివేతలు యజమానులకు లాభసాటి వ్యాపారమైంది. లే ఆఫ్‌లు. లాకౌట్లు, రిట్రెంచ్‌మెంట్లు నిత్యవ్యవహారంగా తయారైనాయి.

ఈ సవాళ్ళను ఎదిరిస్తున్నది కార్మికవర్గం.

"ఐక్యత పోరాటం". అన్న సి.ఐ.టి.యు నినాదం అంతకంతకూ విజయవంతంగా ఆచరణలోకి వస్తున్నది.

ఈ సమైక్య ప్రతిఘటనను అడ్డుకునేందుకు

మధ్యవర్తి ముసుగు తొలగించుకున్న కేంద్రప్రభుత్వం ట్రేడ్ యూనియన్, పారిశ్రామిక వివాదాల చట్టాలను మార్చి సంఘ హక్కు, సమ్మె హక్కు హరించ చూ [illegible] ప్రజా సంఘాల అండగా నిలిచే సంఘాల పుట్టుకకు, ట్రేడ్ యూనియన్ దళారీల పెరుగుదలకూ పూనుకుంటున్నది. ఉత్పాదనశీలత పేరిట నేల విడిచి సాములాంటి ఆధునీకరణ, యాంత్రీకరణ కంప్యూటరైజేషను తన విధానాలుగా ప్రకటిస్తున్నది. అంతేనా

కష్టజీవుల మధ్యనే తగవులు పెంచేందుకు ఉద్యోగికి వ్యతిరేకంగా నిరుద్యోగిని, సంఘటిత కార్మికులకు ప్రతిగా అసంఘటిత కార్మికులను రెచ్చగొడ్తోంది. ప్రాంతీయంగా, కులాల పేరిట, మతాల మాటున కష్టజీవులను విభజించి పాలించాలని పాలకులు పలు పాట్లు పడుతున్నారు.

ఈ పన్నాగాలు సాగవని ఎన్ సి సి.గా రూపొందిన కార్మిక వర్గ ఐక్యత,దాని నాయకత్వాన సాగే పోరాటాలు, ప్రభుత్వరంగ కార్మికులు సాధిస్తున్న విజయాలు నవకళ చట్టాలు చేరిన చెత్త బుట్ట, ఇండెక్స్ దగాను ఎదిరించే కార్మికవర్గం రుజువు చేస్తున్నాయి. ఆశల సౌరభాలను గుబాళిస్తున్నాయి మేడే సాంప్రదాయాలకు మరోసారి పునరంకితం మౌదాం ఐక్యతా-పోరాటపు బాటన మహా ప్రస్థానానికి ప్రతిజ్ఞ పడదాం.

# ఇందిరాగాంధీ హత్యకేసులో ఎవరి పాత్ర ఏమిటి?

అధికార రోగ పూరిత
బధి రాంధక శవము జూడ..........
రోత! సరీగ్గా రాజీవ్‌గాంధీ ప్రభుత్వం యెడకూడా ఇంతే

ఒకటా, రెండా? జర్మను జలాంతర్గాముల కుంభకోణాలు మరో ఆయిల్ కుంభకోణం కల్పనాథరాయ్‌రలుల్ ఎక్రాంబ్లా బోఫోర్స్–ఎన్ని కుంభకోణాలను దాచి పెట్టగలరు?

అదునాతనంగా ధక్కర్ కమిషన్ నివేదిక.

ఇందిరాగాంధీ 1984 అక్టోబరు 30న హత్య గావింపబడింది. హత్య చేసింది ఎవరు? ఆమె అంగరక్షకులే – బియాంత్ సింగ్, సత్వంత్‌సింగ్‌లు హత్య గావింపబడ్డ చోటు ఏది? ఆమె నివాసగృహం వద్దనే.

వీరిద్దరే చంపారా? దీని వెనకాల కుట్ర వున్నదా?

రాజీవ్‌గాంధీ ప్రభుత్వం ఈ విషయాన్ని తేల్చటానికే ఒక ఏక సభ్య కమిషను నియమించింది సుప్రీంకోర్టు జడ్జి ధక్కర్ కమిషనుకు నియమించబడ్డారు.

ఒక కుట్ర వున్నదని భారత ప్రభుత్వమే కేహార్‌సింగ్ అనేవానిపై కుట్ర కేసు పెట్టింది. ఎన్నో సంవత్సరాలు వట్టి. చివరకు దోషిగా తేల్చి కేహార్‌సింగ్‌కు ఉరితీయడం జరిగింది.

ధక్కర్ కమిషను విచారణ రహస్యంగా జరిగింది చివరకు 5 సంపుటాలు గల ఒక నివేదికను ఈ కమిషను రాజీవ్ ప్రభుత్వానికి సమర్పించింది.

దేశ రక్షణ దృష్ట్యా ఈ నివేదికను బహిరంగ పర్చలేమంటూ ఈ నివేదికను ప్రభుత్వం అతి రహస్యంగా దాచి వుంచింది.

రాష్ట్రపతిగా జైల్‌సింగ్ ఈ రిపోర్టు కాపీని అడిగాడు ప్రధాని ఇవ్వటానికి వీలులేదన్నారు. దేశ అత్యున్నత శాసన సభయైన పార్లమెంటు తనకు సమర్పించమనికోరింది వీలులేదంటే వీలులేదన్నారు.

ఇందిరాగాంధీ మరణ కాలంలో ఆమె స్వంత కార్యదర్శిగా వున్న ధావన్‌నూ, మరికొందరు ఉన్నత పోలీసు అధికారులూ వారి వారి స్థానాలనుండి మార్చబడ్డారు. తిరిగి వారిని ముఖ్యస్థానాలలోకి చేర్చటం జరిగింది. కొంతమంది పోలీసు అధికార్లకు ప్రమోషన్ కూడా ఇవ్వబడింది.

ఈ ఏడాది ధావన్ తిరిగి ప్రధాన మంత్రి కార్యాలయంలో పూర్వపు స్థానంలో నియమించబడ్డాడు. అందరూ విస్తుపోయారు.

ఇటువంటి తరుణంలో ఈ ఏడాది మార్చి 14న ఒక పెద్ద బాంబు పేలింది. ఆ బాంబు మరేమిటో కాదు. రాష్ట్రపతి జైల్‌సింగ్‌కు కూడా చూపబడకుండా దాచిపెట్టబడిన ధక్కర్ నివేదికలో కొన్ని భాగాలు, ఒక్క అక్షరం పొల్లు పోకుండా ఆనాటి ఇండియన్ ఎక్స్‌ప్రెస్ పత్రికలో ప్రచురింపబడినవి.

రిపోర్టు కాపీలు మూడు :– ఒకటి రాజీవ్‌గాంధీ వద్ద మరొకటి హోంమంత్రి బూటాసింగ్ వద్ద మూడవది లోగడ స్టేట్ మంత్రిగా పనిచేసిన అరుణ్ నెహ్రూ వద్ద వున్నవి. అరుణ్‌నెహ్రూ మంత్రిగానూ లేడు ఆయన వద్దవుండే కాపీ ప్రభుత్వంవద్దనే భద్రంగా సీలువేయబడి వున్నది.

మరి ఎవరి.........కాపీ బయటకు పోయింది?

ఇందిరా గాంధీ హత్యలో ధావన్‌కు కూడా ప్రమేయమున్నదన్న భావాన్ని కమిషన్ వెలిబుచ్చింది.

స్వర్ణదేవాలయం నుండి భింద్రన్‌వాలే, తదితర ఖలిస్తాన్ వాదులను తొలగించటానికై "ఆపరేషన్ బ్లూ స్టార్" నిర్వహించబడిన పిమ్మట ఇందిరా గాంధీ భద్రతా దళాల నుండి సిక్కులు తొలగించబడ్డారు. తర్వాత ధావన్ ఆదేశంపై వారు భద్రతా దళంలో చేర్చబడ్డారు.

ఇందిరాగాంధీ ఒక ఫిల్ము డైరెక్టరుకు ఉదయం 8-30 గం॥లకు కలుసుకోవటానికి సమయం ఇవ్వనున్నది. ఆమెకు తెలియకుండాదీనిని 9 గంటలకు ధావన్ మార్చాడు.

ఆ రోజున అక్కడ డ్యూటీలో లేని సత్వంత్‌సింగ్ సరీగ్గా ఆ సమయానికి ఇందిరాగాంధీ ఇంటివద్ద డ్యూటీకివచ్చాడు.

ఇందిరా గాంధీతో కలిసి నడుస్తున్న ధావన్ రివాల్వర్లు పేల్చబడే సమయానికి ఇందిరాగాంధీకి వెనకబడ్డాడు

ఇందిరాగాంధీని హాస్పటలుకు తీసుకు వెళ్ళటంలో జాప్యం జరిగింది.

బియాంత్‌సింగ్ అక్కడికక్కడే కాల్చి చంపబడగా సత్వంత్‌సింగ్‌కు గాయాలై హాస్పటల్‌లో చేర్చబడ్డాడు. అతడు బ్రతికి వున్నాడా, చచ్చిపోయాడా అని ధావన్ పదేపదే డ్రైరెస్‌పై అడిగాడు

కమిషన్ విచారణలో ఈ మార్పులన్నీ ఇందిరాగాంధీ ఆదేశాల మేరకేనని ధావన్ అబద్దాలు చెప్పాడు. రాజీవ్‌గాంధీని కూడా ఈ సందర్భంలో బరిలోకిలాగాడు సిక్కులను తిరిగి భద్రతా దళంలో జేర్చడం రాజీవ్‌గాంధీ ఎరుకతోనే నన్నాడు.

వీటన్నిటిని బట్టి ధావన్ అనుమానితుడుగా ధక్కర్ భావించారు.

ఇండియన్ ఎక్స్‌ప్రెస్‌కు నివేదికలోని ఈ భాగాలు అందటమేమిటి వెంటనే ప్రతిపక్షాలు ఆ నివేదికను పార్లమెంటు ముందుంచబడాలని డిమాండు చేసినవి. పెద్ద రగడ జరిగింది. కేంద్ర మంత్రి బూటాసింగ్, పార్లమెంటు వ్యవహారాల మంత్రి హరికృష్ణలాల్ భగత్ నివేదిక అతిరహస్యమని బయటపడితే దేశరక్షణకే ప్రమాదమని అసలు ధక్కర్ దానిని రహస్యంగా ఉంచమని కోరాడనీ బుకాయించారు. లోక్‌సభ రాజ్యసభల కార్యక్రమాలు దాదాపు స్థంభించి పోయినవి 70 మంది పార్లమెంటు సభ్యులు కొన్నిరోజుల పాటు పార్లమెంటు సమావేశాల నుండి బహిష్కరింపబడ్డారు.

ఇంత జరిగినా రాజీవ్‌గాంధీ పార్లమెంటు సమావేశాలలోనే వుంటూ ఆ అనలేదు ఊ అనలేదు స్థాణువుగా కూర్చున్నాడు ప్రతి

(మిగతా తరువాయి 6 పేజీ)

# అసంఘటిత రంగ కార్మికులకు వి. డి. ఏ.

రాష్ట్రంలో సి ఐ.టి.యు ఆధ్వర్యాన 50వేల మంది సమ్మె చేశారు. మరొక 50 వేల మంది పలు ప్రాంతాలలో ప్రదర్శన చేశారు. ఇది గత నవంబరు 28న జరిగిన పోరాటం

దాని కొనసాగింపుగా గత జనవరి 24న హైదరాబాద్‌లో ప్రదర్శన జరిపి ప్రభుత్వ కార్యదర్శికి విజ్ఞప్తి చేశాము

కనీస వేతనాలు 100 పాయింట్లవద్ద రూ. 650 లుగా నిర్ణయించాలని ధరల పెరుగుదలకు పరిహారంగా కరువు భత్యం యివ్వాలని, ఇప్పటికీ కనీసవేతనాల చట్టం క్రిందకురాని కార్మిక రంగాలను వెంటనే షెడ్యూల్‌లో చేర్చాలని మనం కోరాము.

ఈ ఆందోళన మొదటి విజయం సాధించింది. కనీసవేతనాల చట్టం క్రిందకు వచ్చే కార్మికులకు ఇకపై కరువు భత్యం నిర్ణయించాలని ప్రభుత్వం జి.వో. యిచ్చింది.

## జీ. వో. సారాంశం

కనీస వేతనాల చట్టం క్రింద వేతనాలు నిర్ణయించే కార్మికులకు ఇక మీదట ధరల పెరుగుదల, తరుగుదలలకు అనుగుణ్యంగా మారుతుండే విధంగా కరువు భత్యం చెల్లిస్తారు.

ఇకపై కనీసవేతనాల చట్టం క్రింద నిర్ణయించే వేతనాలలో బేసిక్ వేజ్, కాస్ట్ ఆఫ్ లివింగ్ అలవెన్స్ అని రెండు అంశాలు వుంటాయి వినిమయ ధరల సూచీ రాష్ట్ర సరాసరిని దృష్టిలో వుంచుకొని కాస్ట్ ఆఫ్ లివింగ్ అలవెన్స్ నిర్ణయిస్తారు.

ప్రతి ఏడాది ఏప్రిల్ ఒకటిన, అక్టోబరు ఒకటిన అంతకు ముందు ఆరునెలల కాలంలో ఇండెక్స్ మార్పును బట్టి లేబర్ కమీషనర్ వి.డి.ఏ. ని నిర్ణయిస్తారు

ఇది కార్మికవర్గం తన పోరాటం ద్వారా సాధించుకున్న విజయం. ప్రత్యేకించి సిఐటియు పట్టుదలగా కొనసాగించిన, ఉద్యమ ఫలితం.

రాష్ట్రంలో మొదటిసారిగా ఈ అవకాశం సాధించిన కార్మిక వర్గాన్ని అభినందిస్తున్నాము. జి వో. యిచ్చిన ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాము.

ఈ జీ.వో. నుండి చేనేత సంస్థలను, చేనేత కార్మికులను మినహాయించి వేలాది మందికి నష్టం కలిగించారు. ఇప్పటికే అమలులో వున్న నోటిఫికేషన్లకు ఇది వర్తించదు. కాని వాటిని తిరిగినోటిఫై చేసే అధికారం వున్నది. కాబట్టి ఇదివరకే ప్రచురించిన రంగాలకు ఈ జీ.వో ప్రయోజనం కలిగే విధంగా వెంటనే రీనోటిఫికేషన్ యివ్వడం అవసరం.

## ముందున్నది ముసళ్ళ పండుగ

అయితే జీ వో రాగానే సరిగాదు. ఇది మొదటి విజయమే. వి.డి.ఏ. రేటు నిర్ణయంలో లాభదాయకంగా వుండేలా చూచుకోవాలి. నిర్ణయించిన వి డి ఏ. ప్రతి ఒక్క అసంఘటిత రంగ కార్మికునికి అందేలా చూడాలి ఇవ్వని యజమానుల నుండి కరువు భత్యం సాధించుకునేందుకు నిరంతరం వివిధ రూపాలుగా పోరాడవలసి వుంటుంది.

అసంఘటిత రంగ కార్మికులకు ఈ విజయాన్ని, అందులో సి ఐ.టి యు పాత్రను మారుమూలలలో వుండే కార్మికులందరికి తెలియజేయండి.

వారిని భవిష్యత్ పోరాటాలకు సిద్ధం చేయండి.

(జీవోను ప్రక్క పేజీలో యిస్తున్నాం)

## వి.డి.ఏ; రాష్ట్రఉద్యోగుల సమస్యలు

డి ఎ లింక్ చేయాలని, కనీస వేతనాల పెంపుదల చేయాలని సి ఐ.టి.యు సాగించిన ఆందోళన ఫలితంగా యిటీవల రాష్ట్ర ప్రభుత్వం కనీస వేతనం రు. 360 నుండి 500/-లకు పెంపు జరిగింది. డి ఎ. లింక్ చేస్తూ జీ. వో. యం. యస్ నెం 36 విడుదల చేసింది. ఇందుకు సి.ఐ.టి.యు రాష్ట్రకౌన్సిల్ హర్షం ప్రకటిస్తున్నది.

ప్రభుత్వ ఉద్యోగులు, కార్మికులు, ఉపాధ్యాయుల ఆందోళన ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం మార్చి 31న ప్రకటించిన రాయితీలు గ్రాట్యుటీ 36వేల రూ॥ల నుండి 50 వేలకు పెంచుటకు డి.ఏ. విడుదల చేయుటకు. యల్ టి.సి. ప్రాజెక్టు అలవెన్సులు వగైరా పునరుద్ధరించుటకు, స్వంత రెవెన్యూ డివిజన్‌లో పనిచేయగూడదనే నిబంధనలు సడలింపు, ఉపాధ్యాయుల ఖాళీలు భర్తీ చేయుటకు, స్కేల్సు వర్తింపు చేయుటకు రాయితీలు ప్రకటించడాన్ని సి.ఐ టి.యు రాష్ట్ర కౌన్సిలు హర్షించుచున్నది. మిగిలియున్న 53 రోజుల సమ్మెకాలం వేతనాలు, బోనసు గురించి పునరాలోచించి సర్దుబాటు చేయాలని రాష్ట్రప్రభుత్వాన్ని సి.ఐ.టి యు. రాష్ట్ర కౌన్సిల్ కోరుతుంది.

చదవండి!
WORKING CLASS
CITU MONTHLY
6-TALKATORA ROAD
NEW DELHI-110 001

## GOVERNMENT OF ANDHRA PRADESH
## ABSTRACT

MINIMUM WAGES ACT, 1948 – Fixation/revision of minimum rates of wages – Comprising basic wage and cost of living allowance and linking the cost of living allowance to the Consumer Price Index in respect of Scheduled Employments under the Act – Orders Issued.

WOMEN S DEVELOPMENT, WELFARE & LABOUR (LAB. II) DEPARTMENT

G O.Ms.No. 36 Dated 15th March, 1989.

Read the follow ng :

1. G O Ms No. 475, Employment & Social Welfare (T) Department, dt. 11-6-1975.

**O R D E R :**

In the G.O. read above, it was ordered that the review and revision of the minimum rates of wages for the scheduled employments may be taken up once in two years with a view to set off the increase in cost of living The practice in vogue is to ind'cate an all inclusive wage.

2. The Labour Ministers's Conference held in May, 1987 reiterated the principle to revise minimum wages once in two years or for every rise of 50 points. It has been observed that the recenttrends in the rise of Consumer Price Index warrant revision of minimum wages earlier than two years if they are to keep pace with every rise of 50 points.

3. Govenment have reviewed the position and after detailed examination, issue the following orders :

a. The minimum wages to be fixed/revised under the Minimum Wages Act, 1948 shall comprise of a basic wage and a 'cost of living allowance'. The cost of living allowance shall be linked to the Consumer Price Index obtaining in December and June and shall be noticed by the Commissioner of Labour by the Ist of April of the succeding year and by the 1st of October respectively. The State average of the Industrial Worker's Consumer Price Index shall be taken into consideration for this purpose.

b The orders in para 3(a) shall apply to all employments in Part I except in respect of Handloom Weaving Establishments and Handloom (Silk) weaving establishments.

4 The procedure listed in para 3 above shall not however, apply to cases where the Minimum Wages Advisory Board have already given their recommendation and where final notification is to be issued This shall however not prevent issue of a fresh draft notification indicating the VDA amount in respect of such employments.

5. The Commissioner of Labour is requested to take action accordingly.

(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF ANDHRA PRADESH)

S. SARMA

EX-OFFICIO SECRETARY TO GOVERNMENT.

---

(4వ పేజీ తరువాయి)

వక్షాలపై కాంగి సభ్యులను ఉసికొల్పాడు. చివరకు, ఈ నివేదికను మార్చి 27న పార్లమెంటు ముందు వుంచుతానన్నాడు 10 రోజుల తర్వాత నన్న మాట.

మార్చి 27న పార్లమెంటుకు సమర్పించిన నివేదిక పూర్తి నివేదిక కాదు. రెండు సంపుటాలు మాత్రమే. తక్కిన సంపుటాలను కూడా సమర్పించమని ప్రతిపక్షాలు పట్టుబట్టినవి నివేదిక అంటే ఆ రెండు సంపుటాలేననీ తక్కినవి సాక్ష్యాలూ మున్నగునవనీ ప్రభుత్వం బుకాయించింది లోక్ సభ స్పీకరు తాను అటార్నీ జనరల్‌ను సంప్రదించి తన రూలింగు నిస్తానన్నాడు. ఆ అటార్నీ జనరల్ ఎవరు ? రాజీవ్‌గాంధీ తనువన్నలలో మెలిగేవాడు.

ఇటువంటి సందర్భంలో తిరిగి ఈ సంపుటాలలోని కొన్ని భాగాలను తిరిగి ఇండియన్ ఎక్స్‌ప్రెస్ ప్రకటించింది. రాజీవ్‌గాంధీని కూడా ధావన్ ముగ్గులోకి లాగిన భాగాన్నే ఈ పత్రిక ప్రకటించింది ఈ హత్యలో విదేశీ హస్తమున్నదన్న విషయం ఈ భాగంలోనే వున్నది వైర్‌లెస్‌లో మాట్లడింది సోనియాగాంధీ పనుపైననీ ఆమె పిల్లల భద్రతకుసంబంధించిన వాకబు అనీ ధావన్ చెప్పిన విషయాలు అందులో వున్నవి.

తీగెలాగితే డొంకంతా కదులుతుంది. బహుశః అందువల్లనే ఈ నివేదికలను రాజీవ్ ప్రభుత్వం నొక్కి పెట్టివుంచుతోంది.

పార్లమెంటులో ఈ రభస సాగుతూనే వున్నది.

రాజీవ్‌గాంధీ, సోనియాగాంధీలు కూడా దీనిలోకి లాగబడ్డారు.

పుట్టలో ఎన్ని పాములున్నవో ? పుట్టతవ్వితే ఎన్ని బయటపడుతాయో ?

రాజీవ్‌గాంధీకి పట్టుకున్న ప్రాణభయం అదే. తనపాపాల పుట్టికో తనే కూసుకు పోతున్నది రాజీ గాంధీ ప్రభుత్వము.

### విజ్ఞప్తి

'కార్మికలోకం' పత్రికకు పైకం పంపేవారు మనియార్డరు ద్వారాకాక డి.డి ద్వారా పంప కోరు చున్నాము. చిన్న మొత్తాలు మాత్రమే మనియార్డరు ద్వారా పంపవచ్చు

మేనేజర్
'కార్మికలోకం'

# అసెంబ్లీ వద్దకు విద్యుత్ కార్మికుల ప్రదర్శన

రాష్ట్రవిద్యుచ్ఛక్తిమండలిలో కాంట్రాక్టుకార్మిక విధానాన్ని రద్దుచేయాలని కాంట్రాక్టు కార్మికులను శాశ్వత ఉద్యోగాల్లో నియమించాలని డిమాండ్‌చేస్తూ సి.ఐ.టి.యు రాష్ట్ర కమిటీ అధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ప్రాంతాలనుండ వచ్చిన 1000 మందికి పైగా కార్మికులు ప్రదర్శనలు జరిపారు. కాంట్రాక్టు వద్ధతిని రద్దుచేయాలని వివిధ యూనియన్ల బ్యానర్లతో నినాదాలిస్తూ ఆర్.టి.సి. క్రాస్ రోడ్ నుండి ప్రారంభమైంది. ప్రారంభానికి ముందు వారిని ఉద్దేశించి భారత విద్యుత్ ఉద్యోగుల సమాఖ్య (ఇ. ఎఫ్.ఐ) ప్రధాన కార్యదర్శి శ్రీ ఇ బాలానందన్, సి.ఐ.టి.యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ నండూరి ప్రసాదరావుప్రసంగించారు. ప్రదర్శన అనంతరం సి ఐ. టి.యు కాంట్రాక్టు కార్మిక సంఘాల నాయకుల ప్రతినిధివర్గం శాసనసభలో ఆర్థిక, విద్యుచ్ఛక్తి శాఖల మంత్రి శ్రీ రాజయ్యను కలిసి ఒక వినతిపత్రం సమర్పించిచర్చలు జరిపారు. ప్రతినిధి వర్గంలో శ్రీ నండూరి ప్రసాదరావు, సి.ఐ.టి.యు రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ వర్స సత్యనారాయణ, రాష్ట్ర కమిటీ సభ్యుడు శ్రీ వి. ఉమామహేశ్వరరావు, కాంట్రాక్టు కార్మిక సంఘం నాయకులు శ్రీయుతులు దేవిడ్, జి. రాములు, అజీజ్ ఉన్నారు.

ప్రదర్శన చిక్కడవల్లి,నారాయణగూడ బషీరాబాగ్‌ల మీదుగా సచివాలయం చేరుకొనడానికి ఒక గంట 15 నిమిషాలు పట్టింది. శాసనసభ వద్ద ప్రదర్శకులనుద్దేశించిసి.పి.ఎమ్. శాసనసభ్యుడు, శ్రీ మంచికంటిషన్ రావు, శ్రీ కొండ్రగుంట, శ్రీ ఉమామహేశ్వరరావు ప్రసంగించారు.

### సభలో ప్రస్తావన

రాష్ట్ర విద్యుచ్ఛక్తిమండలిలో కాంట్రాక్టు కార్మిక విధానాన్నిరద్దు చేయాలనికోరుతూ సి.ఐ టి.యు తరపున మార్క్సిస్టు పార్టీ శాసనసభ్యుడు శ్రీ మంచికంటి రాంకిషన్ రావు శాసనసభలో ఒక వినతిపత్రాన్ని స్పీకర్ శ్రీ జి. నారాయణరావుకు సమర్పించారు. కాంట్రాక్టు కార్మికులకు వేతనాలు సక్రమంగా లేవని, ఏ.పి ఎస్. ఇ.బి.లో నైపుణ్యం గల కార్మికునికి రు. 26చొప్పున నైపుణ్యంలేని కార్మికునికి రు. 14 50చొ॥న పాక్షికనైపుణ్యం గల వారికి రు. 19.00 చొప్పున తక్కువగా చెల్లిస్తున్నారనిచెప్పారు నేడు రాష్ట్రవ్యాప్తంగా వచ్చిన కాంట్రాక్టు కార్మికులు శాసనసభకు ప్రదర్శన జరిపారని చెప్పారు.

## విద్యుత్ కార్మికుల

### మెమొరాండం

రాష్ట్ర విద్యుత్ మండలిలో కాంట్రాక్టు కార్మికవిధానాన్ని రద్దు చేయాలని, శాశ్వత స్థానాల్లో కాంట్రాక్టు కార్మికులను నియమించాలని సి.ఐ.టి. యు ప్రతినిధివర్గం విద్యుచ్ఛక్తి శాఖామంత్రికి సమర్పించిన సుదీర్ఘ వినతిపత్రంలో చెప్పారు. దోపిడీని నివారించి ఉపాధి అవకాశాలను, ఉద్యోగ భద్రతనుకాపాడటానికిఆదర్శయజమానిగా ఉండాలని, ప్రభుత్వసంస్థ కాంట్రాక్టుకార్మిక విధానాన్ని అవలంభించడాన్ని వినతిపత్రంలో విమర్శించారు.

ఈ విధానం పారిశ్రామిక ఉపాధి చట్టాన్ని, కాంట్రాక్టు కార్మిక విధానానికి సంబంధించి సుప్రీంకోర్టు ఇచ్చిన వివిధ తీర్పులను ఉల్లంఘిస్తుందని వివరించారు. వేతనాల చెల్లింపుతో, ఇతర సర్వీస్ స్థితిగతుల ప్రయోజనాలకు సంబంధించి క్రమబద్ధమైన కార్మికునితో పోల్చితే కాంట్రాక్టు కార్మికుడు వివక్షతకు గురిచేయబడుతున్నాడని, ధరల పెరుగుదలను గురించి కరువుభత్యం సర్దుబాటు వదవీవిరమణ ప్రయోజనాలు పొందే హక్కులేకుండా పోతుందని విమర్శించారు. చట్టాన్ని ఉల్లంఘిస్తున్న ఎ పి.ఎస్.ఇ బి కాంట్రాక్టర్లపై ఒక్క కేసు కూడా పెట్టలేదని, ఈ చట్ట విరుద్ధ చర్యలను నిలుపుచేయడానికి కార్మికశాఖ దురదృష్టవశాత్తు శక్తి లేనిదైందని వినతిపత్రంలో విమర్శించారు.

## విద్యుత్ బోర్డు

### కాంట్రాక్టు కార్మికుల సదస్సు

ఎ పి యస్ ఇ బోర్డులో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల సదస్సు మార్చి 30వ తేదిన హైదరాబాద్ నగరంలో సి ఐ. టి. యు. కార్యాలయంలో సా॥ 3 గంటలకు జరిగినది. వివిధజిల్లాల నుండి 1000మంది ప్రతినిధులు హాజరైనారు.

సదస్సుకు శ్రీయుతులు దేవిడ్, అజీజ్ కె. నరశింహులు మల్లు వెంకటరమణ వర్స సత్యనారాయణ అధ్యక్షత వహించారు.

విద్యుత్ ఉద్యోగుల అఖిలభారత ఫెడరేషన్ అధ్యక్షులు శ్రీ ఇ బాలానందన్ విద్యుత్ ఉద్యోగులు సంఘటితం కావలసిన అవసరం గురించి వివరించారు.

విద్యుత్ బోర్డు ఉద్యోగులు నిర్వహించే పనులు క్రమేపి కాంట్రాక్టర్ల ప్రయివేటు ఏజన్సీలపరం చేస్తూ కార్మికులకు చట్టపరంగా రావలసిన వేతనాలను, సౌకర్యాలను నిరాకరిస్తున్నారని ఉద్యోగ భద్రత లేకుండా పోయిందని జిల్లాల ప్రతినిదులు వివరించారు. జిల్లా స్థాయిలో సంఘాలు నిర్మించుకొని పని చేస్తున్నామన్నారు.

జిల్లా సంఘాల కార్యకలాపాల కృషిని సమన్వయం చేయటకు సమైక్యశక్తితో బోర్డులో వ్యవహరించటానికి ఫెడరేషన్ అవసరమని ఆమేరకు సదస్సు తీర్మానించింది.

శ్రీ వి ఉమామహేశ్వరావు కన్వీనరుగా ఆర్గనైజింగ్ కమిటీని సదస్సు ఎన్నుకుంది, సంఘాలులేని జిల్లాల్లో సంఘాలు స్థాపించాలని, నిర్మాణమైన సంఘాలన్నింటిని ఫెడరేషన్‌కు అనుబంధించాలని తీర్మానించడమైనది.


చదవండి కార్మికలోకం

సంవత్సర చందా :– రు 12.00లు

మే డే విప్లవాభినందనలతో

# విశాఖ జిల్లా సి. ఐ. టి. యు.

# అనుబంధ సంఘాలు

1) స్టీలు ప్లాంటు ఎంప్లాయీస్ యూనియన్

2) స్టీలు ప్లాంటు కాంట్రాక్టు లేబరు యూనియన్

3) HSCL ఎంప్లాయీస్ యూనియన్

4) విశాఖ కో-ఆపరేటివ్ డైరీ ఎంప్లాయీస్ యూనియన్

5) విశాఖ కో-ఆపరేటివ్ డైరీ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్

6) జింకు స్మెల్టరు కాంట్రాక్టు లేబరు యూనియన్

7) విశాఖజిల్లా మున్సిపల్ అండ్ పంచాయితీ వర్కర్స్ యూనియన్

8) జార్జి మైకో వర్కర్స్ యూనియన్

9) ఆంధ్రా స్టీలు వర్కర్స్ యూనియన్

10) A K C. వర్కర్స్ యూనియన్

11) ధన రెడ్డి అండ్ కో వర్కర్స్ యూనియన్

12) అపోలో ట్రేడర్స్ వర్కర్స్ యూనియన్

13) షిప్ యార్డు కాంట్రాక్టు లేబరు యూనియన్

14) I.O C. కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్

15) కోరమాండల్ ఫెర్టిలైజర్స్ కాంట్రాక్టు లేబరు

16) HPCL క్వార్టర్సు వాచ్‌మన్స్ యూనియన్

17) అనకాపల్లి మున్సిపల్ వర్కర్స్ యూనియన్

## విశాఖ జిల్లా సి. ఐ. టి. యు. అనుబంధ సంఘాలు

18) అనకాపల్లి రైల్వే గూడ్స్ కళాసీ వర్కర్స్ యూనియన్
19) విశాఖ హోటల్ అండ్ రెస్టారెంటు వర్కర్స్ యూనియన్
20) విశాఖ షాప్స్ అండ్ ఎస్టాబ్లిష్‌మెంట్సు శ్రామిక సంఘం
21) విశాఖ సామిల్లు అండ్ టింబర్ డిపో వర్కర్స్ యూనియన్
22) వైజాగ్ ట్రాలర్ వర్కర్స్ యూనియన్
23) బెస్ట్ అండ్ కాంప్టన్ వర్కర్స్ యూనియన్
24) విశాఖజిల్లా ముఠా వర్కర్స్ యూనియన్
25) విశాఖ మోటారు ట్రాన్సుపోర్టు వర్కర్స్ యూనియన్
26) విశాఖ టైలరింగు వర్కర్స్ యూనియన్
27) విశాఖ సినిమా వర్కర్స్ యూనియన్
28) విశాఖ పామోయానా సప్లయి వర్కర్స్ యూనియన్
29) వాల్తేరు పార్కు (HPCL) హౌసింగ్ కోలనీ వర్కర్స్ యూనియన్
30) ఫిషరీస్ వర్కర్స్ యూనియన్
31) టా టా ఆయిల్ మిల్లు కర్మచారీ యూనియన్ (పిషింగ్)
32) శారదా బేకరీ వర్కర్స్ యూనియన్
33) దేవీ మెరైన్ వర్కర్స్ యూనియన్
34) సన్‌షైన్ లాంప్ వర్కర్స్ యూనియన్
35) సత్యసాయి ఆస్‌బెస్టాస్ వర్కర్స్ యూనియన్
36) సత్యసాయి ఇండ్రస్టీస్ వర్కర్స్ యూనియన్
37) పి.యస్. రాజు అండ్ కో వర్కర్స్ యూనియన్
38) హిందుస్థాన్ పాలిమర్స్ వర్కర్స్ అండ్ స్టాఫ్ యూనియన్
39) కోస్టల్ ఏజన్సీ జిప్సమ్ లోడింగ్ అండ్ అన్ లోడింగ్ వర్కర్స్ యూనియన్
40) గోపాలం పట్నం కళాసీ వర్కర్స్ యూనియన్
41) A.P. బేవరేజస్ కార్పొరేషన్ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్
42) E.C.M P వర్కర్స్ యూనియన్
43) A.P.S.E.B డిస్ట్రిక్టు స్టోర్స లోడింగ్ అండ్ అన్‌లోడింగు వర్కర్స్ యూనియన్
44) A.P.S.E.B. పి.యస్.సి. కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్
45) కాడా గుడాకు వర్కర్స్ యూనియన్
46) విశాఖ జిల్లా లారీ లేబరు యూనియన్
47) కామిలి రిక్షా వర్కర్స్ యూనియన్

# మూతబడ పరిశ్రమలను తెరిపించండి

(పరిశ్రమల పద్దుపై శాసనసభలో శ్రీ మంచికంటి రామక్రిష్ణరావు ప్రసంగం క్లుప్తంగా యిస్తున్నాం)

రాష్ట్రంలో ఎనిమిదేళ్ళ క్రితం 32 జౌళి మిల్లులుండగా ప్రస్తుతం 54 మిల్లులున్నాయని అంటూ విద్యుచ్ఛక్తి తగినంతగా వుంటే పరిశ్రమలను అభివృద్ధి చేసుకోవచ్చునని చెప్పారు. పారిశ్రామికీకరణకు సంబంధించి తెలుగుదేశం ప్రభుత్వానికి సరయిన ఆలోచనావిధానం లేదని శ్రీ రాంకిషన్‌రావు చెప్పారు. ప్రభుత్వంఅంటే వ్యాపారం చేసేదికాదని ముఖ్యమంత్రి శ్రీ ఎన్ టి రామారావు వెలిబుచ్చిన అభిప్రాయాన్ని ప్రస్తావిస్తూ, ప్రైవేటు పరిశ్రమలు అభివృద్ధి కావాలేతప్ప ప్రభుత్వం పరిశ్రమలను స్థాపించదని ఆయన ఉద్దేశమని శ్రీ రాంకిషన్‌రావు వివరించారు రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ, పౌరసరఫరాల సంస్థల వంటి వాటినేగాక సారా బాట్లింగ్‌నుకూడా రాష్ట్రప్రభుత్వం నిర్వహిస్తున్నదని ఆయన చెప్పారు. మూసివేసిన, పనిచేయడానికి వీలున్న పరిశ్రమలను తెరిపించడానికి చర్యలు తీసుకోవడంలేదని చెప్పారు

ఎ. పి. కార్బైడ్స్ యాజమాన్యాన్ని కార్మికులకు అప్పగించడానికి ప్రభుత్వం సంసిద్ధతను వ్యక్తం చేయగా, కార్మికులు అందుకు అంగీకరిస్తూ 50శాతం మొత్తాన్ని భరిస్తామని, మిగిలిన 50 శాతం మొత్తాన్ని పెట్టుబడిగా పెట్టడానికి అందరికీ ఆమోదయోగ్యం అయిన వారికి అవకాశమివ్వాలని రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధి సంస్థకు ప్రతిపాదన పంపారని శ్రీ రాంకిషన్‌రావు తెలిపారు. అయితే ప్రభుత్వం ఇందుకు చర్య తీసుకోలేదని విమర్శిస్తూ ఎ. పి, ఐ. డి. సి. ఉన్నదిదేనికని శ్రీరాంకిషన్‌రావు ప్రశ్నించారు. కొల్లేరు పేపర్ మిల్స్ వారు కాలుష్య నివారణకు ప్రభుత్వం నిధులు సమకూర్చితే కర్మాగారాన్ని నడుపుతామని చెప్పారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వానికి నిజాయితీఉంటే ఇలాంటి కొద్దిపాటి సౌకర్యాలను కల్పించి పరిశ్రమలను నడపడానికి ఎందుకు దోహదం చేయటంలేదని శ్రీ రాంకిషన్‌రావు ప్రశ్నించారు. మాటలతో దాటవేసే ప్రయత్నంచేస్తున్నదని వ్యాఖ్యానించారు. ఆంధ్రాస్టీల్స్ మూసివేసి 3 సం॥ రాలు అయింది యజమాని దగా చేస్తున్నాడు ప్రభుత్వం ఏమి చర్య తీసుకొన్నదని రామకృష్ణారావు ప్రశ్నించారు.

దేశనాయకుడు కావాలని ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు హిందీ నేర్చుకుంటున్నారు. ఐతే అర్థశాస్త్రం పాఠాలను నేర్చుకొనడానికి ఆయన ముందుకురావడంలేదని శ్రీ రాంకిషన్‌రావు అన్నారు. ప్రభుత్వాన్ని నడపాలంటే అర్థశాస్త్రాన్ని తెలుసుకోవాలని అన్నారు. అర్థశాస్త్రాన్ని నేర్చుకుంటే ముఖ్యమంత్రి అలా మాట్లాడరని వ్యాఖ్యానించారు. ముడి సరుకులు, మార్కెట్ లేక చిన్నతరహాపరిశ్రమలు అభివృద్ధికావడంలేదని శ్రీ రాంకిషన్‌రావు చెప్పారు. ఆ పరిశ్రమల ఉత్పత్తులను కొనుగోలు చెయ్యడానికి ప్రభుత్వం ముందుకు రావడంలేదని విమర్శించారు. ప్రభుత్వ సబ్సిడీ సహాయంతో అవి బ్రతికి బట్టకట్టలేదనిఅన్నారు. చిన్నతరహా పరిశ్రమలకు తగిన పెట్టుబడిని మార్కెట్‌ను సమకూర్చాలని కోరారు. ప్రభుత్వానికి చిన్న పరిశ్రమలను అభివృద్ధిచేసే దృక్పథంలేదని విమర్శించారు. దేశంలో సమ్మెలకన్నా అక్రమ లాకౌట్‌లవల్ల ఎక్కువ పనిదినాలను నష్టపోయినట్లు శ్రీ రాంకిషన్‌రావు చెప్పారు. 1982లో సమ్మెల వల్ల 10.71 మిలియన్ల పనిదినాలు నష్టపోగా, లాకౌట్ల వల్ల 22 56 మిలియన్ల పనిదినాలను నష్టపోయినట్లు తెలిపారు. అదేవిధంగా వరుసగా 1982లో 22.54 మిలియన్ల పనిదినాలను, 21.94 మిలియన్ల పనిదినాలను 1984లో 39.56 మిలియన్ల 15.57 మిలియన్ల పనిదినాలను, 1988లో 4.47 మిలియన్‌ల పనిదినాలను, 9 53 మిలియన్‌ల పనిదినాలను నష్టపోయినట్లు తెలిపారు.

## యఫ్. సి. ఉద్యోగులు వేతన సవరణ సుప్రీం కోర్టు తీర్పు

యఫ్ సి ఐ ఉద్యోగుల వేతనసవరణకు సంబంధించి నేషనల్ కోఆర్డినేషన్ కమిటి చేసిన కార్మిక వ్యతిరేక ఒప్పందంపై తలెత్తిన వివాదంపై సుప్రీంకోర్టు మార్చి 15న తాత్కాలిక తీర్పుచెప్పింది

14.1.89న యన్ సి సి చేసుకున్న ఒప్పందాన్ని అమలుచేయటానికి యాజమాన్యానికి సుప్రీం కోర్టు అనుమతించింది. ఒప్పందం చేసుకున్న యూనియన్ సభ్యులకున్నూ అలాగే 1989 ఏప్రిల్ 31 లోగా పెవేతన సవరణ తమకు కూడ వర్తింపచేయాలని కోరిన ఉద్యోగులకు మాత్రమే వేతన సవరణ జరుగుతుందని కోర్టుతీర్పు స్పష్టం చేసింది.

పై ఎగ్రిమెంటు ప్రకారం యింతకు ముందు అమల్లో వున్న సెంట్రల్ డి ఎ కు బదులు ఇండస్ట్రియల్ డి ఎ తీసుకోవటానికి యన్ సి సి ఒప్పకుంది పనిభారం విషయంలోను ప్రమోషన్ పాలన విషయంలోను మేనేజిమెంటుముందర తలవంచింది మిగతా ప్రభుత్వరంగ పరిశ్రమల ఎగ్రిమెంటలతో పోలిసే లాభదాయకంకాదు గత 17 సంవత్సరాలుగా వేతన సవరణ లేకపోగా అగ్రిమెంటు వ్రాసుకున్న 20 నెలల వరకూ అమలు జరగనందున యఫ్ సిఐ ఉద్యోగులు దేశవ్యాపితంగా ఎదురు తిరిగి ఎక్కడికక్కడ కొత్త ఐక్యవేదికు నిర్మించుకుంటున్నారు.


సంపాదకవర్గం

ఛైర్మెన్: నండూరి ప్రసాదరావు
వర్కింగ్ ఎడిటర్: వి శ్రీహరి
పర్వా సత్యనారాయణ
కొండ్రగుంట వెంకటేశ్వర్లు
యస్. వీరయ్య
ఆర్. సుధాభాస్కర్

# ఆందోళనలు - విజయాలు

## యల్.ఐ.సి, లో సమ్మె

వేతన ఒప్పందం ఆలస్యం చేయడాన్ని నిరసిస్తూ లైఫ్ ఇన్సూరెన్సు ఎంప్లాయీస్ ఫెడరేషన్ వివిధ బ్రాంచీలు మార్చి 16న ఒక గంటసేపు సమ్మె చేశాయి. కావలి, శ్రీకాకుళం, కోదాడ, విశాఖ పట్టణాల్లో యీ విధంగా సమ్మెలు జరిగినవి.

o o o

కక్ష సాధింపు చర్యగా యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంటును అక్రమంగా బదిలీ చేసినందుకు ఎ. పి. బేవరేజెస్ కార్పోరేషన్ కార్మికులు విశాఖపట్నంలో ఒక రోజు సమ్మె చేశారు. బదిలీని ఉపసంహరించకపోతే పోరాటం తీవ్రతరం చేయించ బడుతుందని యూనియన్ అధ్యక్షులు శ్రీ అజయ్ శర్మ హెచ్చరించారు.

o o o

ఆరు మాసాలుగా బిర్లా యాజమాన్యం అక్రమంగా మూసివేసిన తుంగభద్ర యిండస్ట్రీస్‌ను తెరిపించాలని, విషమపరిస్థితులను ఎదుర్కొంటున్న 500 కుటుంబాలను ఆదుకోవాలనీ యూనియన్ అధ్యక్షుడు శ్రీ నాయిని నరసింహారెడ్డి ఎం.ఎల్.ఎ ముఖ్యమంత్రికి వినతి పత్రం సమర్పించారు.

కార్మికులకు న్యాయం కలుగచేస్తామని ముఖ్యమంత్రి హామీ యిచ్చారు.

o o o

హైదరాబాద్‌లోని రిజర్వుబ్యాంకు కార్యాలయానికి కంప్యూటర్లను తెప్పించటాన్ని నిరసిస్తూ ఆర్.బి.ఐ ఉద్యోగుల సంఘం (బెఫి అనుబంధం) కమిటీసభ్యులు నగర కేబిన్‌వద్ద అడ్డంగా కూర్చున్నారు. నినాదాలు యిచ్చాక మేనేజరును కలిసి తమ నిరసన తెలియజేశారు.

o o o

నంద్యాలలోని సహకార నూలుమిల్లు కార్మికులు మూడు రోజులు పనిని స్తంభింపచేసి తర్వాత రిలే నిరహార దీక్షలు ప్రారంభించారు. ఆపరేటర్లను అప్రెంటిస్‌లుగా కాకుండా రెగ్యులర్ కార్మికులుగా గుర్తించాలి; స్కిల్డు కార్మికులకు నెలకు రు॥ 1050/-లు కొత్తవారికి రు॥ 750/లు యివ్వాలి, 240 రోజులు పూర్తి చేసిన వారిని పర్మనెంటు చేయాలి, జాతీయ శెలవులు యివ్వాలి మొదలగునవి వారి కోర్కెలు. సోదర కార్మిక సంఘాల నాయకులు తమమద్దతు తెలుపుతూ సందేశాలిచ్చారు.

## నిరసన ప్రదర్శనలు

ఆర్.టి.సి కార్మికుని సస్పెన్షన్‌కు నిరసన తెలుపుతూ సూర్యాపేటలో 100 మంది సి ఐ.టి.యు సభ్యులు మిల్లు డ్రైవర్ల యూనియన్ నాయకత్వాన ప్రదర్శన జరిపారు.

అక్రమ బదిలీలు చేయటాన్ని నిరసిస్తూ ఆర్.టి సి కార్మికులు రిలే నిరహార దీక్షలు చేస్తున్నారు.

o o o

మంచి నీరు, కరెంటు, విద్యా సౌకర్యాలు కల్పించడంలో మేనేజిమెంటు నిర్లక్ష్యం చేయడాన్ని నిరసిస్తూ సింగరేణి బొగ్గుగని కార్మికులు 300 మంది ఇల్లెందు పట్టణంలో ప్రదర్శన జరిపి కాలరీ జనరల్ మేనేజరుకు మహజరు సమర్పించారు. పై సమస్యలు పరిష్కరిస్తామని జనరల్ మేనేజరు హామీ యిచ్చారు.

o o o

ఉద్యోగుల, కార్మికుల సమస్యలకు పరిష్కారాన్ని కోరుతూ నెల్లూరులో సి.ఐ.టి.యు అనుబంధ సంఘాలు రిలే నిరాహార దీక్షలో పాల్గొన్నాయి.

o o o

కక్ష సాధింపు చర్యగా ఆర్.టి సి గూడూరు డిపో కార్యదర్శి శ్రీ ఎం. ఆర్ రెడ్డిని బదిలీ చేయటాన్ని నిరసిస్తూ 500 మంది నెల్లూరు డివిజన్ కార్యాలయం ఎదుట ధర్నా జరిపారు. వీరిలో స్త్రీలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

o o o

హైదరాబాద్ నాచారం పారిశ్రామిక ప్రాంతంలో సంజయ్ రీరోలింగ్ మిల్లు కార్మికులను వెంటనే పనిలోకి తీసుకోవాలని కోరుతూ మౌలాలీ ఏరియాలో వందలాది మంది కార్మికులు సి.ఐ.టి.యు ఆధ్వర్యాన ప్రదర్శనచేశారు. మిల్లు యజమాని శ్రీ శంకరరావు కార్మికులపై జరుపుతున్న గూండాయిజాన్ని ఆపుచేయాలని ప్రదర్శకులు నినాదాలు యిచ్చారు.

## ఆర్టీసీ కార్మికుల నిరశన

డ్రైవర్ ఎం ఆర్ రెడ్డి అక్రమ బదిలీని రద్దుచేయాలని, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యాన ఆర్టీసీ కార్మికులునెల్లూరు డివిజనల్ మేనేజర్ కార్యాలయం ముందు జరుపుతున్న నిరాహార దీక్ష సాగించారు ఎస్. డబ్ల్యు ఎఫ్. నెల్లూరు డివిజన్ గౌరవాధ్యక్షులు శ్రీ నారుకృష్ణయ్య ఇటీవల కార్మికులనుద్దేశించి ప్రసంగిస్తూ అధికారులు కక్షసాధింపు వైఖరి నవలంభించడం పట్ల నిరసన వ్యక్తంచేశారు.

## పోస్టల్ ఉద్యోగుల ధర్నా

తమ కోర్కెల సాధనకోసం నెల్లూరు పెద్ద పోస్టాఫీసువద్ద 150 మంది, దర్గామెట్ట ఆఫీసువద్ద 50 మంది పోస్టల్ ఉద్యోగులు ధర్నాచేశారు. శాశ్వతవేతనసంఘాన్ని నియమించాలని, బకాయిపడిన కరువు భత్యాన్ని వెంటనే ఇవ్వాలని, ఇ.డి. వారిని ఆర్. టి పి. వారిని వెంటనే పర్మనెంట్ ఉద్యోగులుగా గుర్తించాలని, పనిభారానికి తగిన సిబ్బందిని నియమించాలని వారు కోరారు. క్లాసు 3 సంఘం రాష్ట్ర అధ్యక్షులు శ్రీ డి. సుబ్బారెడ్డి నెల్లూరు క్లాసు 3 సంఘం కార్యదర్శి శ్రీ సి హెచ్ నాగభూషణం, రాష్ట్ర ట్రాఫిక్ క్లాస్ 3 సంఘ అధ్యక్షులు శ్రీ ఇ ఎల్. రెడ్డి తదితరులు ప్రసంగించారు.

o o o

అఖిలభారత డిమాండ్లదినం సందర్భంగా కేంద్రప్రభుత్వోద్యోగుల జె.సి.ఎం. భాగస్వామ్య సంస్థల ఆధ్వర్యంలో రైల్ నిలయం వద్ద దాదాపు 2వేల మంది ఉద్యోగులు ధర్నా జరిపారు. ధర్నాను జె.సి.ఎ. ప్రాంతీయ కమిటీ సమన్వయకర్త

శ్రీ సుందరేశన్ ప్రారంభించారు. కేంద్ర ప్రభుత్వోద్యోగుల కాన్ఫెడరేషన్ నాయకుడు శ్రీ ప్రభాకర్ నాయర్, ఎన్ఎఫ్‌పిఇ సర్కిల్ కార్యదర్శి శ్రీ. ఆర్. లక్ష్మయ్య, ఎన్.ఎఫ్. టిఇ. నాయకులు శ్రీ ఎం. జనార్ధనరావు. ఎఫ్.ఎన్.పిఒ నాయకులు శ్రీ రత్నశ్రీ, ఎఐడిఇయఫ్ నాయకులు శ్రీ కె.ఎం కిషన్‌రాజ్ ధర్నానుద్దేశించి ప్రసంగించారు. శాశ్వత వేతన సమీక్ష సంస్థను ఏర్పాటు చేయాలని, రాజ్యాంగంలో పనిచేసే హక్కును పొందు పర్చాలని, పారిశ్రామిక సంబంధాల నల్ల బిల్లును ఉపసంహరించాలని, విచక్షణారహితంగా కంప్యూటర్లను ప్రవేశ పెట్టటాన్ని నిలుపు చేయాలని, శాఖపరమైన పనులకు కాంట్రాక్టర్లకు అప్పగించడాన్ని నిలుపు చేయాలని ఉద్యోగనియమకాలపై నిషేధాన్ని ఎత్తి వేసి, ఖాళీ స్థానాలన్నింటినీ భర్తీ చేయాలని అన్ని రకాల కక్షసాధింపు చర్యలను ఉపసంహరించాలని, పనిగంటలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ ధర్నా జరిపారు.

o o o

తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కృష్ణాజిల్లా మచిలీపట్నంలోని జీవితబీమా సంస్థ (ఎల్.ఐ.సి) డివిజన్ కార్యాలయంలోని మూడు, నాలుగు తరగతుల ఉద్యోగులు శుక్రవారం నాడు రెండు గంటలపాటు విధులకు గైరుహాజరయ్యారు భోజన విరామ సమయానికి ముందు రెండు గంటలపాటు జరిగిన ఈ "వాకౌట్ సమ్మె" లో 90 శాతం మంది ఉద్యోగులు పాల్గొన్నారు. జీతాల స్కేళ్ళు పెంచాలని, గత ఒప్పందం ముగిసిన 1987 ఏప్రిల్ మొదటి తేదీనుండి నూతనఒప్పందం అమలు పర్చాలని డిమాండు చేశారు.

మార్కాపురంలో

ప్రకాశంజిల్లా మార్కాపురం బ్రాంచిలోని మూడు, నాలుగు తరగతుల ఉద్యోగులు ఎల్ ఐ సి బ్రాంచి కార్యాలయం ముందు 2 గంటలపాటు సమ్మె చేశారు.

కందుకూరు

ప్రకాశం జిల్లా కందుకూరులో కూడా ఎల్.ఐ.సి. ఉద్యోగులు వాకౌట్, సమ్మె నిర్వహించారు.

ఎ.ఐ.బి.ఇ.ఎ. (21వ పేజీ తరువాయి)

గతంలో కంటె కొన్ని పెరుగుదలలు సాధించుకున్నారు.

23-2-89 బ్యాంకు ఒప్పందపు అంశాలు

| | |
|---|---|
| సబ్‌స్టాఫ్ స్కేలు | రు 815-1510 |
| క్లరికల్ స్కేలు | రు. 900-2835 |
| స్టాగ్నేషన్ ఇంక్రిమెంట్లు : | |
| సబ్ స్టాఫ్ | 6 సం॥ గాను 3 |
| క్లరికల్ | 9 సం॥ గాను 3 |
| కరువు భత్యం బేసిక్ | |
| రూ. 1650/- వరకు | 100% |
| రూ. 2835/- వరకు | 75% |

16-12-88 నాటికి ఎల్. ఐ. సి. లో AIIEA తిరస్కరించినవి.

రూ. 815-1510
రూ. 1000-2850
6 సం॥ - లకు-3
6 సం॥ లకు-3
రూ. 1650/- వరకు 100%
రూ. 2850/- వరకు 75%

ఎల్ ఐ సి లోని యూనియన్ ముఖ్యంగా అతి పెద్ద సంఘంగా వున్న ఎ ఐ ఐ ఇ ఎ కేంద్ర ప్రభుత్వం, మేనేజిమెంట్లనేగాక ఎ ఐ బి ఇ ఎ ను కూడా సైద్ధాంతికంగా ఎదుర్కొనాల్సిన పరిస్థితిలో పడింది. గత నెల (మార్చి) లో వేతన ఒప్పందం కోసం వాకౌటు సమ్మెలు నిర్వహించింది. ఎల్. ఐ సి లో ఎ ఐ.ఐ ఇ.ఎ తో ఒప్పందం కార్మికుల్లోని అతి పెద్ద సంఖ్యతో ఒప్పందం అవుతుంది. కాని ఎల్ ఐ.సి.లో దేశం మొత్తం మీద 300 కంటె సభ్యులు లేని ఐ.ఎన్ టి.యు.సి సంఘాన్ని కూడా తనతో కలుపుకుని ఐక్య ఉద్యమ నిర్మాణం చేస్తున్నది. ఎ.ఐ.ఐ ఇ.ఎ. అసలు చార్టరు రూపొందించేటప్పుడు బ్యాంకులు, జి ఐ.సి ఎల్ ఐ.సి , రిజర్వు బ్యాంకులలోని మొత్తం యూనియన్లు కలిసి సమిష్టిగా చర్చించి సంప్రదింపుల్లోకి పోయి సమైక్య ఉద్యమం ద్వారానే మంచి ఒప్పందాలు చేసుకోగలుగుతామని ప్రతిపాదించింది. దానికి ఎ.ఐ. బి ఇ ఎ. ససేమిరా అంగీకరించ లేదు. అంతేగాక దాదాపు 1 లక్షా ఇరవై అయిదు వేల సభ్యత్వం ఉన్న బెఫిని చర్చల్లోకి రానీయకుండా ఉండటానికి పదరాని పాట్లు పడ్డది. మొదటినుంచి చివరి వరకు ఎ.ఐ.బి.ఇ.ఎ. వారి పోరాటం మేనేజిమెంట్లపై కాదు, కేంద్ర ప్రభుత్వంపై అసలేకాదు. కేవలం బెఫిపైననే కేంద్రీకరించింది.

ఎ ఐ బి ఇ ఎ ఉద్యోగులను పోరాటపథం నుండి తప్పించటమేగాక ఈనాడు పెరుగుతున్న ఐక్యతా వాంఛకు భంగం కలుగచేసింది అనేక చెడు సాంప్రదాయాలను అంగీకరించటం ద్వారా ఇతర మేనేజిమెంట్లు - కార్మికుల ఉద్యోగుల ప్రయోజనాలపై దాడజరపడానికి లైసెన్సు ఇచ్చింది. ఇప్పుడు అన్ని పరిశ్రమల్లోను మేనేజిమెంట్లు 5 సం॥ల ఒప్పందాలకై పట్టుబడుతున్నారు. రెట్రాస్పెక్టివ్ ఒప్పందాలు కష్టమవుతున్నాయి 600 పాయింట్ల వద్దనే మూలవేతనం స్థిరమౌతోంది.

ఇంతగా దిగజారి లొంగుబాటు వైఖరితో ఒప్పదాలను కుదుర్చుకొన్న ఎ ఐ బి ఇ ఎ తమ ఒప్పందంకంటె ఇంకెవరూ మంచి ఒప్పందం చేసుకోలేరని ఉపన్యాస ప్రసంగాలు చేసింది. కాని చివరకు ఎల్ ఐ సి మేనేజిమెంటు ప్రతి పాదించిన రూ. 1650/- బేసిక్ వరకు డి ఎ 100% న్యూట్రలైజేషన్‌ను తమకు కూడా వర్తింప చేయాలని పట్టుబట్టి మూడవసారిగా తమ డిమాండ్లు మార్చుకొని 23. 2 89న సంతకాలు చేసింది. ఇప్పుడు మరల తమఒప్పందం వల్ల 14.5% పెరుగుదల ఉంటే బ్యాంకు ఆఫీసర్లకు 16 5% LIC ఉద్యోగులకు 15.5 నుండి 16% వరకు ఉండేలా ఒప్పందాలు జరుగుతున్నాయి. కాబట్టి ఇది అన్యాయమని ఎ ఐ బి ఇ ఎ మొత్తుకుంటూ IBA చైర్మన్‌కు మరల అర్జీలు పంపుతున్నది.

ఇంత నూతన "ఒరవడికి శ్రీకారం" చుట్టిన ఎ ఐ బి ఇ ఎ నాయకత్వాన్ని "బహుపరాక్" అనాలి కదా!

శ్రామిక్

# యస్. యఫ్. రైల్వేలో 127 మందికి తిరిగి వుద్యోగం

## దీర్ఘకాల ఆందోళనకు విజయం

1981లో లోకోసిబ్బంది చేసిన ఆందోళన సందర్భంగా కక్షసాధింపు చర్యకు గురై పనినుండి తొలగింపబడినవారు వేరు వేరు కోర్టులలో తమకు న్యాయం జరగాలంటూ సంవత్సరాల తరబడి కేసులు నడుపుతున్నారు. కొన్ని రాష్ట్రాల హైకోర్టులు కార్మికుల అనుకూల తీర్పులు యిచ్చినా రైల్వే అధికారవర్గం సుప్రీంకోర్టుకు అప్పీలు చేసి కార్మికులను ఎన్నో బాధలకు గురి చేస్తూ వచ్చింది. కార్మికులు అనేక రకాల ఉద్యమాలు ఆందోళనలు జరిపారు. స్థానికంగా ప్రదర్శనలు ధర్నాలు ఢిల్లీలో బోట్ క్లబ్ వద్ద ధర్నాలు ప్రధాని యింటి ముందర ప్రదర్శనలు నిర్వహించారు. నెలల తరబడి రైలు ప్రయాణీకులకు తమగోడు వినిపించి రైల్వేయాజమాన్యం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను బట్టబయలు చేశారు.

ఎనిమిది సంవత్సరాల సుదీర్ఘ ఆందోళన తర్వాత ఇపుడు యస్. యఫ్. రైల్వే అధికారవర్గం కార్మికుల పోరాటం దీక్షను వారిపట్ల తోటిరైల్వే కార్మికులు ప్రయాణీకులు ప్రదర్శిస్తున్న సంఘీభావాన్ని గమనించి లోకోసిబ్బంది సంఘం జోనల్ కార్యదర్శికి కబురు పెట్టారు. 127 మందిని పనిలోకి తీసుకుంటున్నానన్నాడు. ఇది లోకోసిబ్బందికి వారిని బలపర్చిన ప్రజాతంత్ర శక్తులకు విజయం.

o o o

## ఏప్రిల్ 17 నుండి ఓడరేవు కార్మికుల సమ్మె

ఎపుడో 1984లో చేసుకున్న వేతన ఒప్పందం గడువుతీరి ఎంతో కాలమైన 15 నెలలపాటు సంప్రతింపులను సాగదీసి బి. పి. ఇ. సూచనల మేరకే నిలబడతామని మొండికేసినందున నాలుగు కార్మిక ఫెడరేషన్ల నాయకులు మార్చి 17న సమావేశమై తుదినిర్ణయంచేశారు. ఏప్రిల్ 17 నుండి సమ్మెలోకి పోతామంటూ తమతమ యాజమాన్యాలకు సమ్మెనోటీసులు జారీ చేయవలెనని అనుబంధ సంఘాలను కోరారు. నిరవధిక సమ్మెకు సిద్ధంకండి అని కార్మికులకు పిలుపు యిచ్చారు.

o o o

విశాఖపట్నంలో సౌత్ ఇండియా కార్బానిక్ గ్యాస్‌కంపెనీ కార్మికులకు మేనేజిమెంటకు ఒప్పందం కుదిరింది. దాని ప్రకారం జీతభత్యాలలోని నికరంగా రు 215/-లు నుండి 265/- వరకు పెరిగినది. 4గురు కాంట్రాక్టు కార్మికుల పర్మినెంటు మొదటి సంవత్సరానికి రు 50/-లు రెండువ సంవత్సరానికి రు 60/-లు యింక్రిమెంట్లు కాంట్రాక్టు కార్మికులకు రు 15/- నుండి 20/-ల వరకు పెంచుటకు కాజువల్ లీవులు 6, పండుగ సెలవులు 13 యిచ్చుటకు ఎగ్రిమెంటును జనవరి 89 నుండి జనవరి 91 వరకు అమలుచేయటానికి ఒప్పందం కుదిరింది.

ఈ ఒప్పందం సాధించినందుకు సి ఐ టి. యు. డివిజన్ కమిటీకి రు 3185-00లు ఆ కార్మికులు సమర్పించారు.

o o o

విశాఖ గీతా రెస్టారెంటు కార్మికులు సి. ఐ. టి. యు. నాయకత్వాన సంఘటితపడి అపాయింట్‌మెంటు లెటర్సు సంపాదించుకున్నారు. తొలగించిన కార్మికులను తిరిగి పనిలోకి పెట్టుకుంటామన్న హామీని పొందగాలగారు. వీరి పోరాటానికి పట్టణంలోని సోదర కార్మికసంఘాలు మద్దతునిచ్చాయి.

o o o

కొండపల్లిలోని అప్మెక్ మేనేజిమెంటుకు ఉద్యోగుల సంఘానికి మధ్య ఒప్పందం కుదిరింది దీనిప్రకారం రు 157/-ల నుండి రు 211/-ల వరకు పెరుగుదలవుంది. ప్రమోషన్‌లేని వారికి అదనంగా ఒక యింక్రిమెంటు యిస్తారు. యం. పూర్ణచంద్రరావు (సి ఐ. టి యు.) చర్చలలో సహకరించారు.

o o o

వెయ్యి బీడీలకు రు 11-35లు గావున్న కూలిరేటును రు. 14-30 లకు పెంచుతూ ఒప్పందం కుదిరినందుకు కర్నూలు పట్టణంలో 14 రోజులపాటు జరిగిన సమ్మె విరమించబడినది. సఫాయిబిడ విధానం రద్దు అయింది. లాగ్‌పుస్తకాలు గుర్తింపు కార్డులు యిస్తారు. ఇ. యస్. ఐ. పి. యఫ్. అమలుచేస్తారు.

o o o

రాజమండ్రి క్వారీ క్రషర్ వర్కర్స్ యూనియన్‌కు క్వారీయాజమాన్యానికి మధ్య ఒప్పందం కుదిరినందున వారం రోజులు జరిగిన సమ్మె విరమించబడింది. లారీ ఒక్కంటికి రు 10/- పెంచటానికి బోనస్ యివ్వటానికి వైద్యసదుపాయల పండుగసెలవులు అమలు చేయటానికి యాజమాన్యం అంగీకరించింది దీనివల్ల 1000 మంది కార్మికులకు ప్రయోజనం చేకూరుతుంది.

o o o

"కొట్టే వానికే క్వారీ పథకం" క్రింద కార్మికులకు నంది కొట్కూరు, ఔర్వకొల్లు, మిడుతూరు, బనగానపల్లి, ఎమ్మిగనూరు ప్రాంతాల్లో భూములు కేటాయించాలని సొంతంగా శారీరక శ్రమచేసే గని కార్మికుల సహకార సంఘాలకే వర్తించే విధంగా జీ. ఓ 1055|75ను సవరించాలని కోరుతూ శాసన సభ్యులు శ్రీయుతులు నర్రా రాఘవరెడ్డి జక్కా వెంకయ్యగార్లు ముఖ్యమంత్రికి మహజరు సమర్పించారు.

గని కార్మికుల సమస్య పరిష్కారానికి ముఖ్యమంత్రి హామీ యిచ్చారు.

# సభలు - సమావేశాలు

## యఫ్ సి ఐలో నూతన సంఘం

ఉద్యోగుల సమస్యలపట్ల శ్రద్ధ చూడ చూపలేకుండా చౌకబారు నినాదాలతో కాలం వెళ్ల బుచ్చుతున్న ఉద్యోగ సంఘాల వైఖరి నిరసనగా నల్లగొండ పట్టణంలోని యఫ్.సి.ఐ ఉద్యోగుల అన్ని తరగతుల వారు మార్చి 10 వ తేదిన సమావేశమై నూతనసంఘం నిర్మాణానికిపూనుకున్నారు 1984 నుండి కేరళ రాజధాని త్రివేంద్రంను కేంద్రంగా చేసుకొని పని చేస్తున్న యఫ్. సి.ఐ ఎంప్లాయీస్ ఎసోసియేషన్ రి.జి. 124/84 (సిఐటియు) కు నల్లగొండశాఖగా పనిచేయుటకు తీర్మానించారు

రెగ్యులర్ కమిటిని ఎన్నుకునేటంత వరకు ఒక ప్రమోట్ కమిటీని ఏర్పాటు చేసుకున్నారు

సభ్యులను చేర్పించి త్వరలోనే బ్రాంచి మహాసభ జరపబడుతుంది. సభ్యత్వం చేర్పించే కార్యక్రమం పై కమిటి మొదలు పెట్టింది. వివిధ కేంద్రాలను సందర్శించి మికతన సంఘంలో చేర్పించేందుకు పై నూటికి అభినందిస్తూ సమావేశం తీర్మానించింది.

ఈ అసోసియేషన్‌లో దినకూలి మొదలు అసిస్టెంట్ మేనేజరు వరకుసభ్యులుగా చేర్చవచ్చునని తెలియచేయబడినది.

యఫ్ సి ఐ. ఉద్యోగులందరు నల్లగొండ శాఖలో సంప్రదించవలసిందిగా సమావేశం వివిధ జిల్లాలలోని ఉద్యోగులకు విజ్ఞప్తి చేసింది.

సూర్యాపేట పార్‌బాయిల్డ్ రైస్ అండ్ ఆయిల్ మిల్ డ్రయివర్స్ యూనియన్ మహాసభ జరిగింది. శ్రీ ఆనందరాములు, శ్రీ యస్. సత్యనారయణ అధ్యక్ష కార్య దర్శులుగా 21 మందితో నూతన కార్య వర్గం ఎన్నికయింది.

ఎలక్ట్రిసిటీ వర్కర్స్ యూనియన్ వరంగల్ జిల్లా మహాసభ మార్చి 29 న వరంగల్‌లో జరిగింది. శ్రీ బిక్షమయ్య మహాసభను ప్రారంభించారు కాంట్రాక్టు పద్ధతిని రద్దు చేసి ఇప్పటికే పని చేస్తున్న వారిని రెగ్యులరైజ్ చేయాలని మొదలగు తీర్మానాలు చేయబడినవి. సభకు 300 మంది హాజరైనారు మహాసభ అనంతరం సూపరింటెండింగ్ ఇంజనీరు కార్యాలయానికి ప్రదర్శనగా వెళ్ళి హాజరయ్యారు

సి.ఐ.టి.యు కృష్ణాజిల్లా నాయకులు శ్రీ ఉమామహేశ్వరరావు సభలో పాల్గొని సందేశం యిచ్చారు.

నూతన కార్యవర్గానికి గౌరవాధ్యక్షులుగా శ్రీ కె. విజయభాస్కరరావు, అధ్యక్షులు శ్రీ జి. రాములు, కార్యదర్శిగా శ్రీ జి. మొగిలి ఎన్నికయారు.

o o o

హైదరాబాద్ పటాంచెరువు పారిశ్రామిక ప్రాంతంలో ఆగర్వాల్ రబ్బర్ ఎంప్లాయీస్ యూనియన్ మహాసభ జరిగింది 100 మంది సభ్యులు గల యీ యూనియన్ సహాసభకు వివిధ యూనియన్ల నాయకులుహాజరై సంఘీభావ సందేశాలిచ్చారు. శ్రీ ఆర్. సుధాభాస్కర్ గౌరవాధ్యక్షుడుగా, శ్రీ సి రాములు అధ్యక్షులుగా, శ్రీ శేషయ్య ప్రధానకార్యదర్శిగా నూతన కమిటి ఎన్నుకోబడినది.

o o o

కృష్ణాజిల్లా కొండపల్లిలో సి పి సి. కంపెనీ కార్మిక యూనియన్ 5 వ మహాసభ జరిగింది. 90 మంది కార్మికులు హాజరైనారు శ్రీ జాని, శ్రీ ప్రభాకర్‌లు అధ్యక్ష కార్యదర్శులుగా 11 మందితో నూతన కమిటి ఎన్నికైనది.

o o o

5 సంవత్సరాల సర్వీసు పూర్తయిన ఎన్. ఎ.ఆర్ లను పర్మినెంటు చేయాలని, సీజనల్ కార్మికులకు రిటైనింగ్ అలవెన్సు యివ్వాలని నంద్యాల సహకార చక్కెర ఫ్యాక్టరి ఉద్యోగులకోసం ప్రథమ మహాసభ తీర్మానించింది.

లోకో సిబ్బంది సంఘం బిట్రగుంట బ్రాంచి సమావేశం బిట్రగుంటలో జరిగింది. జాయింట్ జనరల్ సక్రటరి శ్రీ. టి. హనుమయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

గూడూరు సెక్షన్‌లో నడిచే బండ్లను దక్షిణ రైల్వేవారు తీసుకుంటారన్నవారిపై సమావేశం ఆందోళన వెలిబుచ్చింది. అలాంటి మార్పులను సహించబోమని హెచ్చరించింది గత 5 సంవత్సరాలు ప్రావిడెంటు ఫండు లెక్కలు ఉద్యోగులకు తెలుపటం లేదని విమర్శించింది. నైట్‌డ్యూటి అలవెన్సు బకాయిలను చెల్లించాలని ఎక్టిమైజ్ చేయబడిన వారిని తిరిగి పనిలోకి తీసుకోవాలని సమావేశం విజ్ఞప్తి చేసింది.

## సి.ఐ.టి.యుపై దాడి

విశాఖపట్నంలో ఆంధ్రాప్లాస్టిలు కంపెనీ రెండు సంవత్సరాలుగా మూత పడింది. దానిని తెరిపించటానికి సి.ఐ.టి.యు. నిరంతరం ఆందోళన గావిస్తున్నది. టి. యన్.టి.యు.సి. యీ ఆందోళనకు మద్దతు యివ్వకపోగా టి.డి.పి గా చెలామణి అవుతున్న ముత్యాలరావు తన గూండాలతో కాలనీలోని కార్మికులపై దాడి చేయించాడు తాను పెడుతున్న యూనియన్‌లో చేరకపోతే యిళ్ళు తగల బెడతానని బెదిరించాడు.

కార్మికులలో చీలికలు తేపడానికి గతంలో ఐ.యన్.టి యు సి, సి ఐ.టి.యు సి. బి ఎం.ఎస్. ఓంకార్ ముఠావాళ్ళు ప్రయత్నించేశారు. కాని కార్మికులు ఆ ప్రయత్నాలను సాగనివ్వలేదు. ఇప్పుడు టి.డి.పి. పేరుతో ముత్యాలరావు దాడులు సాగిస్తున్నారు.

## విశాఖలో పిక్‌నిక్‌లు

మార్చి 19 వ తేదిన విశాఖపట్నంలో వేరువేరు పరిశ్రమలఉద్యోగులు పిక్‌నిక్‌లు ఏర్పాటు చేసుకున్నారు. నావల్‌డాక్ ఉద్యోగులు 1600 మంది ఒక చోట సమా

(తర్వాత 23వ పేజీలో)

# రాష్ట్రంలో విస్తరిస్తున్న సి.ఐ.టి.యు. కృషి

గతసంవత్సరం జనవరి 9, 10 తేదీలలో రాష్ట్ర సిఐటియు కౌన్సిల్ విశాఖలో సమావేశమైంది. 14 నెలల తరువాత ఈ నెల 1,2,3, తేదీలలో మరల కౌన్సిల్ జరిగింది.

ఈ యేడాది కార్యకలాపాలను కౌన్సిల్ ఆత్మవిమర్శనా పూర్వకంగా సమీక్షించింది గత అనుభవాన్ని దృష్టిలో వుంచుకొని రానున్న కాలానికి కొన్ని కర్తవ్యాలను రూపొందించింది.

ఈ కాలంలో రాష్ట్రంలో సిఐటియు కార్యకలాపాలు బాగా విస్తరించాయి. పోరాటాలు లోతును సంతరించుకున్నాయి. రాష్ట్రవ్యాపితంగా సమస్యలను అనేకం చేపట్టింది సి.ఐ.టి.యు. యీ కాలంలో. అయితే ఉద్యమ విస్తరణ జరిగిన మేరకు బలం పెరిగిన మేరకు నిర్మాణం పెరగకపోవడం కూడా కొట్టవచ్చినట్లు కనబడుతున్నది. అనేక అవరోధాల మధ్య ఐక్య కార్యాచరణకు పోరాటం కొనసాగించిన విషయమూ స్పష్టమయింది.

కార్మికవర్గాన్ని విస్తృతంగా వేధించే సమస్యలను చేపట్టాము. కాంట్రాక్ట్ కార్మికుల సమస్య, కనీస వేతనాల సమస్య క్యాజువల్ కార్మికుల సమస్య, ధరలసూచీ సమస్య పరిశ్రమల మూసివేతలపై ఆందోళన ఈ కాలంలో చేపట్టిన ప్రధాన విషయాలు. వీటిఅన్నింటిలోనూ రాష్ట్ర కార్మిక వర్గం కొన్ని విజయాలు సాధించేందుకు సి.ఐ.టి.యు కార్యకలాపాలు ఆధారభూతమైనాయి.

దాదాపు 30 ఏండ్లుగా నిద్రాయోజనంగా వున్న కాంట్రాక్ట్ కార్మికచట్టాన్ని దాని అమలును సమీక్షించేందుకు శాసనసభలోని సి.ఐ.టి యు ప్రతినిధులు ప్రయత్నించారు. కమిటీ నియామకం జరిగింది. దాని విచారణలో పాల్గొని మనవంతు కర్తవ్యం పూర్తి చేశాము. చట్టంలోని లొసుగులను ఎత్తిచూపాము. దీనితో రాష్ట్రంలో కాంట్రాక్టు కార్మికులను అత్యధికంగా నియమిస్తున్న విద్యుత్ కాంట్రాక్టు కార్మికులను ఆకర్షించగలగాము. మార్చి 30 న జరిగిన ప్రదర్శన, సదస్సులలో వెయ్యిమంది పైగా పాల్గొన్నారు. రాష్ట్రంలో ఇతర కాంట్రాక్టు కార్మికులతో సంబంధాలు వచ్చాయి.

కనీసవేతనాలపై నవంబరు 28 న 50 వేల మందితో ప్రదర్శనలో పాల్గొన్నారు. తిరిగి డిసెంబరు 24 న రెండు వేలతో ప్రభుత్వ కార్యదర్శికి విజ్ఞప్తి యిచ్చారు. ప్రైవేటు సెక్టారులో కనీసం రు.500 జీతం వుండేలా చూసే ప్రయత్నాలు జరుగుతున్నాయి. కాగా కనీసవేతనాలలో భాగంగా వి.డి.ఎ. చెల్లింపులకు జీ.వో వచ్చింది.

క్యాజువల్ కార్మికులుగా యేండ్ల తరబడి కార్మికులను కొనసాగించే విధానానికి వ్యతిరేకంగా బయోలాజికల్ లో సాగించిన పోరాటం పాక్షిక విజయం సాధించింది. ఈ సమస్యపై రాష్ట్రవ్యాపిత ఉద్యమానికి అవకాశం యేర్పడింది. అదే సమస్యపై తిరుపతి దేవస్థానంలో వివిధ శాఖలలో పనిచేసే కార్మికులను పర్మినెంట్ చేయడం జీతాల పెరుగుదల సాధించాము.

లోపభూయిష్టమైన ధరల సూచీని కేంద్రప్రభుత్వం ఏకపక్షంగా ప్రవేశపెట్టింది. ఇందుకు వ్యతిరేకంగా అన్ని వర్గాల ఉద్యోగులను కదిలించేందుకు నాందిగా విశాఖ, హైదరాబాద్‌లలో కామ్రేడ్ పాంధే ఉపన్యాసాలు ఏర్పాటు చేశాము. ఈ ప్రమాదాన్ని కార్మికులలో ప్రచారానికి 50 వేల కాపీలు కరపత్రం వేసి అమ్మాము ఈ సమస్య ప్రాధాన్యత దృష్ట్యా రాష్ట్ర వ్యాపితంగా ప్రచారోద్యమాన్ని కొనసాగించాలని కౌన్సిల్ భావించింది.

పరిశ్రమల మూసివేతలపై నిరంతరం ఆందోళన సాగిస్తున్నాము. రెండు గంటల పాటు ఈసమస్యపై రాస్తారోకోకు యిచ్చిన పిలుపు రాష్ట్రమంతటా అమలు జరిగింది ఈ వత్తిడితో ప్రభుత్వం కదిలింది మూసివేతల నివారణకు మూసిన పరిశ్రమలను నడిపేందుకు అవసరమైన మార్గాలను సూచించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఒక కమిటీని నియమించింది. ఈ కమిటీ పారిశ్రామిక వ్యాధిగ్రస్తను అరికట్టేందుకు మానిటరింగ్ యంత్రాంగాన్ని, మేనేజ్‌మెంటులో కార్మికులకు చట్టబద్ధంగా భాగస్వామ్యం కల్పించాలని, మూతబడిన పరిశ్రమల పునరుద్ధరణకు ఆదేశించే రిహాబిలిటేషన్ బోర్డు ఏర్పరచాలని, వ్యాధిగ్రస్తమయిన పరిశ్రమలను, మూతబడిన పరిశ్రమలను నడిపేందుకు కార్మికుల సహకార సంఘాల ఏర్పాటును, మూసివేసిన కార్మికులకు సహాయపడేందుకు నిధి ఏర్పాటును చూపిస్తూ నివేదికను రూపొందించింది. మూసివేసిన పరిశ్రమల నిర్వహణను ప్రభుత్వమే చేపట్టాలనే మన మౌలిక విధానం పునరుద్ఘాటిస్తూనే, ఈలాగా ఇతర ఏర్పాట్లు కార్మికులపై భారాలు పడకుండా ఎలా తెరిపించాలో పరిశీలించాలని మన ప్రతినిధులు స్పష్టం చేశారు. కమిటీ రూపొందిన చట్టాల నమూనాలను మరింత లోతుగా అధ్యయనం చేయాలనే మన సూచన కూడా ఆమోదించబడింది.

"కార్మికలోకం" పత్రికను రెట్టింపు చేయాలని గత కౌన్సిల్ యిచ్చిన పిలుపు అమలు జరిగింది. అనాటికి నాలుగువేలగా వున్న సర్క్యులేషన్ గత మాసం 8,200 లకు పెరిగింది. మరింతగా సర్క్యులేషన్ పెంచేందుకు అన్ని జిల్లాలలో ప్రయత్నాలు జరగడాన్ని కౌన్సిల్ గమనించింది.

ఒకవైపు ఇలా స్వతంత్ర కార్యాచరణకు పూనుకుంటూనే ఐక్యకార్యాచరణను పెంపొందించేందుకు కూడా ఎంతో తీవ్రంగా ప్రయత్నిస్తున్నాము. ప్రభుత్వరంగ ఉద్యోగుల ఆందోళనలో మన కార్యకర్తలు ఈ మార్గానికి కట్టుబడి కృషి చేస్తున్నారు. పంచదార పరిశ్రమలో సమన్వయ కమిటీని ఏర్పర్చడమేగాక, ఆ కమిటీ కన్వీనర్‌గా ఇతరులు ఎన్ని ఇబ్బందులు కలిగించాలని ప్రయత్నించినా, అందరి మన్ననలను పొందేవిధంగా కృషి చేస్తున్నారు మన కార్యకర్తలు. అలాంటి కృషి ఫలితంగానే రాష్ట్రంలో అపూర్వమైనరీతిలో సమ్మె జరిగింది. పారిశ్రామిక వివాదాల చట్టం మీద అంతకుముందు ఏనాడూ లేనంత విస్తృతమైన సమావేశం మనం చొరవతో ఏర్పాటు చేశాము. ఈ చొరవను సహించలేని ఏ ఐ.టి యు సి. ఆసమావేశానికి హాజరుకాలేదు. ఐక్యతా వాంఛతో ఆ కార్యక్రమాన్ని ఎన్‌సిసి పేర సాగించాము. రాష్ట్రంలో ఎన్‌సిసి పిలుపుకు ఎన్‌సిసి అనుచరుల నుండి తప్ప ప్రతిస్పందన రాలేదు. ఇది ఆ ఉద్యమానికి ఎంతో నష్టం కలిగించింది. జౌళి కార్మిక రంగంలో కూడా ఎఐటియుసి వైఖరి ఐక్యకార్యాచరణకు ప్రతిబంధకంగానే వుంది. ఈ వైఖరి ఫలితంగా ఆరంగంలో కార్మిక వర్గం ఎంతో నష్టపోతున్నది. ఈ ప్రతిబంధకాన్ని అధిగమించేందుకు సి ఐ. టి.యు, ఎంతో కృషి చేస్తున్నది ఇలాంటి ఐక్యపోరాటం ద్వారా చీరాలలో జరిగిన అక్రమఒప్పందాన్ని రద్దు చేసుకోగలిగాము కో-ఆపరేటివ్ రంగంలో స్పిన్నింగ్ మిల్లులు ఎదుర్కొనే సమస్యలపై ప్రదర్శన విజయవంతంగా నడిపాము. ఈ పరిస్థితిని సమీక్షించిన ఆఫీసు బేరర్ల సమావేశం కలిసి వచ్చే వారితో ఐక్యకార్యాచరణను కొనసాగించాలని తీర్మానించింది. రాష్ట్రప్రభుత్వోద్యోగులలో ఐక్యతను సాధించేందుకు మనం కృషి సాగిస్తున్నాము. సిమెంటు కార్మికులలో అలాంటి ప్రయత్నమే మన కార్యకర్తలు సాగిస్తున్నారు. కర్నూలు బీడీకార్మిక పోరాటంలో, తిరుపతిదేవస్థానం ఎన్ ఎం ఆర్‌ల పోరాటంలోనూ ఈవిధానం సాగుతుంది. ఆర్టీసీలో మన అనుబంధ సంఘం అన్ని స్థానిక సమస్యలపైనా ఈ మార్గాన్ని విజయవంతంగా చేపడుతున్నది అయితే కార్మికుల ప్రయోజనాలు భగ్నమయ్యేస్థితిలో ఐ.డి.పి యల్. జౌళి పరిశ్రమ వంటివాటిలో విచ్ఛిన్నతలను ఎదిరించి పోరాడవలసి వస్తున్నది.

ఈ కాలంలో అన్ని రంగాలలో, అన్ని జిల్లాలలో మన ఉద్యమం పురోగమించింది. లారీ, ఆర్.టి.సి, కుషాయిగూడా, పటాన్‌చెరువు, విశాఖలో వివిధ ప్రాంతాలు ప్రత్యేకంగా పేర్కొనవచ్చు శ్రామిక మహిళా కార్యకలాపాలలో బయోలాజికల్ పోరాటం వంటివి ఎంతో ఉత్తేజమిచ్చే ఉదాహరణలు.

ఉద్యమ పెరుగుదల సంఘటిత ఉద్యమంగా కన్పించకపోవడం సి.ఐ.టి.యు. కార్యకలాపాలలో కొట్టవచ్చినట్లు కన్పించే కీలకమైన బలహీనత పోరాటాలు జరిపి కూడా ఆ పలుకుబడిని యూనియన్‌లుగా రూపొందించకపోవడం, యూనియన్‌లు ఏర్పరచినా రిజిస్ట్రేషన్ చేయించకపోవడం, రిజిస్టరైన యూనియన్‌లను సిఐటియుకు అనుబంధింపడంలో, యాన్యువల్ రిటర్న్స్ పంపడంలో విపరీతమైన నిర్లక్ష్యం కనపడుతోంది. దీనిపై కౌన్సిల్లో తీవ్రమైన ఆత్మవిమర్శ చేసుకున్నారు. సాధారణ సభ్యులలో చైతన్యం లోపించడం, కార్యకర్తల కొరత ఇందుకు ప్రధాన కారణాలుగా వ్యక్తమయింది.

శాంతి ఉద్యమంలోనూ, సౌహార్ధతా ఉద్యమాలలోనూ తగినంత అవకాశమున్న మేరకు కూడా కృషి జరగక పోవడాన్ని కౌన్సిల్ ఆత్మవిమర్శనా పూర్వకంగా సమీక్షించింది. ఆగష్టు 6 హిరోషిమాడే ఘనంగా జరిపి అణు యుద్ధ ప్రమాదం పట్ల కార్మికులలో జాగృతిని కలిగించాలని నిర్ణయించింది.

## నిర్ణయాలు

చర్చల అనంతరం కౌన్సిల్ ఈ క్రింది ప్రధాన నిర్ణయాలు చేసింది. అనేక సమస్యలపై తీర్మానాలు చేసింది.

ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటి బోర్డులో కాంట్రాక్ట్ కార్మికులకు, పర్మనెంట్ కార్మికులకు కొత్త యూనియన్లు ఏర్పర్చాలని సి.ఐ.టి.యు రాష్ట్ర కౌన్సిల్ తీర్మానించింది.

## రైతు సంఘీభావం

ఆలిండియా కిసాన్ సభ 26వ మహాసభ సందర్భంగా రైతాంగానికి సౌహార్ధత తెల్పాలని సి.ఐ.టి.యు రాష్ట్ర కౌన్సిల్ పిలుపునిచ్చింది. 1988 ఏప్రిల్ 20న రాష్ట్ర వ్యాపితంగా వివిధ ఫ్యాక్టరీల వద్ద, కార్మికవాడల్లో రైతు సంఘీభావ దినోత్సవం జరపాలని, 30 న ఖమ్మంలో జరిగే ప్రదర్శనలో వేలాదిగా కార్మికులు పాల్గోనాలని తీర్మానించింది.

ఈ తీర్మానానుసారంగా ఖమ్మం ప్రదర్శనలో పాల్గోనేందుకు 20 వేలమంది కార్మికులను సమీకరించాలని, 20వేలరూపాయలు విరాళాలు సేకరించాలని కౌన్సిల్ సభ్యులు బాధ్యత తీసుకున్నారు.

గత సంవత్సరంలో కొన్ని పరిశ్రమలలో సి ఐ టి.యు ఉద్యమం విస్తృతమైంది స్థానికంగా వివిధ రంగాలలో అనేక యూనియన్లు ఏర్పడుతున్నాయి. అయితే ఈ రంగాల సమస్యలు మాత్రం రాష్ట్ర వ్యాపిత ఉద్యమం ద్వారానే పరిష్కారం కాగల అవకాశాలు వున్నాయి.

వివిధ ప్రాంతాలలో భవన నిర్మాణంలో పాల్గొంటున్న బేల్దారులు, కార్పెంటర్లు, కమ్మరుల వంటి వారున్నారు. వీరు దాదాపు ప్రతి పెద్ద గ్రామంలో వున్నారు. రాష్ట్రంలో ఇలాంటి వారికి ఎలాంటి రక్షణలేని స్థితి. సి.ఐ టి.యు ఆధ్వర్యాన అనేక సంఘాలు ఏర్పడి పని చేస్తున్నాయి. వాటి కార్యకలాపాలను సంఘటిత పరచి రాష్ట్ర వ్యాపిత ఉద్యమంగా సాగించేందుకు రాష్ట్ర ఫెడరేషన్ ఏర్పర్చాలని కౌన్సిల్ నిర్ణయించింది.

అలాగే సోడా బాట్లింగ్ ప్లాంట్లు ప్రతి జిల్లాలో వున్నాయి వీటిలో పనిచేసే కార్మికులకు ఉద్యోగ భద్రతలేదు. హీనమైన

జీతాలు యిస్తున్నారు. బ్రివరేజ్ కార్పొరేషన్ వీరి జీవితాలతో ఆడుకుంటున్నదని చెప్పవచ్చు. అందువల్ల బాట్లింగ్ వర్కర్స్ ఫెడరేషన్ కార్యకాలాపాలను విస్తృత వరచాలని నిర్ణయించింది కౌన్సిల్.

అనేక ప్రాంతాలలో ముఠా కార్మికులు సంఘాలలో సంఘటితమై వున్నారు. అయితే వివిధ మార్కెట్లలో వుండే ముఠా కార్మికుల సమస్యలకు, ప్రభుత్వ రంగ సంస్థలైన ఎఫ్.సి.ఐ; సి.డబ్ల్యు.సి ఎస్. డబ్ల్యు.సి, మార్కెట్ యార్డులలో వుండే ముఠా కార్మికుల సమస్యలకు సంబంధం లేకుండా వున్న దృష్ట్యా ప్రస్తుతం వున్న ఒకే సమన్వయ కమిటీ స్థానే రెండు సమన్వయ కమిటీలుగా పనిచేయించాలని కౌన్సిల్ నిర్ణయించింది.

అలాగే వివిధ కో ఆర్డినేషన్ కమిటీల పనిని కౌన్సిల్ సమీక్షించి, వాటిని మరింత సమర్థవంతంగా పని చేయించేందుకు అవసరమైన చర్యలు నిర్ణయించింది.

దగా కోరు ఇండెక్సుకు వ్యతిరేకంగా ఆందోళనకు నాందిగా రాష్ట్రమంతటా అన్ని కేంద్రాలతో కొత్త ఇండెక్స్ విషయంలో కార్మికులకు వివరించేందుకు సదస్సులు జరపాలని కౌన్సిల్ నిర్ణయించింది

# ఇవీ కర్తవ్యాలు అమలుకు పూనుకోండి

1) వెంటనే యాన్యువల్ రిటర్న్ వంపాలి
2) విద్యుత్‌బోర్డు కాంట్రాక్ట్ కార్మికులను సమీకరించి, సంఘటిత వరచాలి,
3) విద్యుత్ బోర్డు పర్మనెంట్ కార్మికుల సంఘం ఏర్పాటుకు కృషి చేయాలి.
4) బిల్డింగ్ వర్కర్స్, బాట్లింగ్ వర్కర్స్ ఫెడరేషన్ల ఏర్పాటుకు స్థానిక యూనియన్లను కదలించాలి.
5) ముఠా కార్మికుల సమన్వయకమిటీ ఏర్పాటుకు పూనుకోవాలి.

# పిలుపులు

## ఏప్రిల్ 20 రైతాంగ సౌహార్థతా దినం

## ఖమ్మం ప్రదర్శన

## ఆగస్టు 6 హిరోషిమాడే

(25వ పేజీ తర్వాయి)

రాష్ట్రస్థాయిలో అగ్రిమెంటులేని పరిస్థితిని ఆధారంగా చేసుకొని స్థానికంగా విపరీతంగా వర్క్‌లోడ్ పెంచుతూ ఒప్పందాలు చేసుకునేలా మేనేజిమెంట్లు వత్తిడి చేస్తున్నాయి.

కార్మికులలో బాగా అసంతృప్తి వుంది. పరిశ్రమ మూత పడుతుందనే భయమూ వున్నాయి. ఈ స్థితిలో వారిలో విశ్వాశం కలిగించి ఐక్యంగా కదిలించ గలిగిన వేదిక లేకపోవడం దురదృష్టకరం. అలాంటి వేదిక ఏర్పడేందుకు ఏ.ఐ.టి.యు.సి వైఖరి సానుకూలంగా లేదు.

సి.ఐ.టి.యు ఆధ్వర్యాన కోపరేటివ్ స్పిన్నింగ్ మిల్స్ కార్మికులు పెద్ద ఎతున ప్రదర్శన చేశారు. ఎన్.టి.సి కార్మికులు ఈ మధ్యనే సమైక్యంగా రిలే నిరాహార దీక్షలకు పూనుకున్నారు వీరందరినీ ఈ కౌన్సిల్ అభినందిస్తున్నది.

కోపరేటివ్ స్పిన్నింగ్ మిల్స్‌కు తగినంత పెట్టుబడులను సమకూర్చి సమర్థవంతంగా పనిచేసేలా చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఈ సమావేశం డిమాండ్ చేస్తున్నది.

ఎన్.టి.సి కార్మికుల కోర్కెలనువెంటనే తీర్చాలని కోరుతున్నది

కార్మికుల సమైక్య వేదికను ఏర్పర్చేందుకు ఎక్కడికక్కడ సి.ఐ టి.యు. కార్యకరలు తీవ్రంగా కృషి చేయాలని ఈ సమావేశం అదేశిస్తున్నది.

రాష్ట్రంలో జీతాల పునర్నిర్ణయం, వృత్తి భద్రత కోసం జౌళి కార్మికులు సమైక్యంగా కదలగలరని ఈ సమావేశం ఆశిస్తూ, అలాంటి ప్రయత్నాలకు కౌన్సిల్ తన పూర్తి మద్దతు ప్రకటిస్తున్నది.

# ప్రభుత్వరంగ సంస్థల్లో 'అదనపు కార్మికులకు' త్వరలో వీడ్కోలు

దేశంలోని ప్రభుత్వరంగ పరిశ్రమలలో 86మినహా మిగతా అన్నింటిలోనూ కార్మికుల సంఖ్య అవసరానికి మించి ఉన్నదని, వారిని త్వరలోనే తొలగిస్తామని కేంద్ర పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ జలగం వెంగళరావు చెప్పారు మార్చి 27న రాజ్యసభలో ఈ మేరకు ఒక ప్రకటనచేస్తూ, 31 ప్రభుత్వ రంగ పరిశ్రమలల్లో ఇప్పటికే 50287 మంది కార్మికులు అవసరానికి మించిఉన్నరని, శ్రీ వెంగళరావు అన్నారు. మరో 92 పరిశ్రమలలో ఎంతమంది కార్మికులు అవసరానికి మించి ఉన్నారో తేల్చవలసి యున్నదని ఒక వ్రాతపూర్వక సమాధానంలో ఆయన వెల్లడించారు. వీరిని స్వచ్ఛంద ఉద్యోగవిరమణ పథకం"ద్వారా తొలగిస్తామని ఆయన చెప్పారు.

ఈ పథకం వేటు ఎవరి మెడపై పడనున్నదో, ఏ పరిశ్రమలో ఎంతమంది బలి కానున్నారో, ప్రాణాలు అరచేతిలో బెట్టుకొని ఎదురుచూడవల్సిందే ప్రభుత్వరంగ పరిశ్రమల్లోని కార్మికుల్లో ఈ మధ్య పెరుగుతున్న ఐక్యత, పోరాట చైతన్యమే. ఈ కేంద్రప్రభుత్వ కుట్రను త్రిప్పికొట్టాలిక.

సిఐటియు రాష్ట్ర ఆఫీసుకు
బిఇఎల్ ఉద్యోగుల
బహుమతి
గోడ గడియారం

# తక్షణ కర్తవ్యాలు మరింత వ్యాప్తికై నిర్ణయాలు

ఈ కాలంతో జరిపిన మరొక పెద్ద ఉద్యమం నిరుద్యోగ సమస్య. రాజీవ్‌గాంధీ ప్రభుత్వం అనుసరిస్తున్న ఆర్థిక విధానాల మూలంగా నిరుద్యోగ సమస్య మరింత పెరిగింది దీనికి తోడు ప్రభుత్వ ఆర్థికస్థితి దివాలా కోరుగా తయారు కావడంతో అన్ని ప్రభుత్వ శాఖలలో రిక్రూట్‌మెంట్ నిషేధిస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉత్తర్వులు జారీ చేశాయి పారిశ్రామిక ప్రగతి కుంటుబడడంతో ప్రైవేట్ పరిశ్రమలలో సహితం ఉద్యోగాలు అదనంగా ఏర్పడడంలేదు సరిగదా ఘూనివేతల ఫలితంగా వున్న ఉద్యోగులు గూడా పోయి కార్మికులు విధిస పడుతున్నారు. ఇలాంటి స్థితిలో ఈ సమస్య ప్రాధాన్యత మరింత పెరిగింది.

గత సంవత్సరం డి వై ఎఫ్ ఐ యస్ యఫ్ ఐ లతో కలిసి స్థానిక సదస్సులు సర్వేలు జరిపాము ఈ ఏడాది హైద్రాబాద్‌లో మూడు సంఘాలు కలసి హైద్రాబాద్‌లో జరిపిన సదస్సుకు అనుకున్న దానిని మించి ప్రతినిధులు వచ్చారు ఆసదస్సులో యిచ్చిన పిలుపు మేరకు లక్ష మందితో ప్రదర్శన ఏర్పాటు చేశాము

ప్రదర్శన ముందు రోజున రాష్ట్ర ప్రభుత్వం నియామకాలపై గల నిషేధాన్ని రద్దు చేసింది. కాని ఆచరణలో నియామకాలు జరగడంలేదు

ప్రభుత్వాలలో గల ఖాళీలు నన్నింటిని వెంటనే నింపాలనే నినాదంతో కేంద్ర ప్రభుత్వ నిషేధం రద్దు చేయాలనే డిమాండ్‌తో ఈ ఉద్యమాన్ని యింకా కొనసాగించాలి.

కార్మికులు ఫ్యాక్టరీలలో తమ సమస్యలకే పరిమితమై వుండడం కాక, తాము నివశించే ప్రాంతాలలో ఇతర ప్రజలతో కలసి ఆప్రాంతాల ప్రజలతో కలసి కృషి చేయాలని, ఆవిధంగా ప్రజలపట్ల తమ బాధ్యత నిర్వహించాలని సి ఐ టి యు విధానం

ఈ విషయంలో దాదాపు అన్ని ప్రాంతాలలో కృషి జరుగుతున్నది. కాని అలాంటి కృషిని విశాఖ కౌన్సిల్ ఒక ఉద్యమంగా కొనసాగించింది. వందలాది మంది కార్మికులు ప్రజలను కలిశారు. స్థానిక సమస్యలపై సంతకాలు సేకరించారు. తుదకు వివిధ ప్రాంతాలలో ధార్నాలు నిర్వహించారు. ఇది ఆయా సమస్యల తక్షణ పరిష్కారానికే గాక కార్మికులుగా వుండి ఇంతవరకు యూనియన్లలో లేని అనేక మందితో సంబంధాలు ఏర్పడి కొత్తగా సంఘాలు పెట్టే అవకాశం ఏర్పడింది. ఇది చక్కటి అనుభవం

చీరాలలో చేనేత కార్మికులు ఆర్థిక దుస్థితికిలోనై ఆత్మహత్యలకు పూనుకున్నారు. సమస్యను ప్రభుత్వ ప్రజదృష్టికి తేవడమేగాక చేనేత కార్మికులను సంఘటిత పరచడంలో గూడా ఒంగోలు జిల్లా సి ఐ టి యు కౌన్సిల్ సాగించిన కృషి ఎంతో అభినందనీయం.

బైనాజికల్ యివాన్స్ మహిళా కార్మికుల పోరాటం సందర్భంగా హైద్రాబాద్‌లో అమలు జరిపిన సంఘీభావ ఉద్యమం ఎంతో విస్తృతంగా సాగింది.

ఈ అనుభవాల నుండి నేర్చుకొని వివిధ రూపాలలో కార్మికవర్గం ఇతర వర్గాల ప్రజలలో వారి సమస్యల మీద కదిలి ప్రజా నాయకుడుగా కార్మికవర్గం రూపొందే కృషిని మరింత విస్తతంగా సాగించాలని కౌన్సిల్ అభిప్రాయపడింది.

కార్మికవర్గం కేవలం తన ఆర్థికకోర్కెలకు మాత్రమే పరిమితమై వుండకుండా రాజకీయ చైతన్యాన్ని పెంచుకునేలా కృషి చేయడం అవసరం. చైతన్యవంతులైన కార్మికులే సంఘ కార్యకలాపాలలో సామాజిక బాధ్యతలలో భాగం పంచుకోగలరు. ఇందుకోసం సి ఐ టి యు సభ్యులందరికీ చైతన్యం కలిగించేందుకు సాముహిక విద్యకు రెండు రోజుల సిలబస్ తయారు చేసి అన్ని జిల్లా కమిటీలకు అందించాము.

ఆశించిన విధంగా దానిని అమలు జరప లేదు. కొన్ని ప్రాంతాలలో బాగా అమలు జరిగింది. కౌన్సిల్‌లో ఈ అంశం పరిశీలించారు. పోరాటాల సమయంలోనే చైతన్యవంతులను చేసేలాగా క్లాసులు నడపడం ప్రయోజనకరంగా వుంటుందని విశాఖ అనుభవం తెల్పుతోంది. రోజువారి పని వత్తిడి సెలవుల సమస్య వంటిది కూడా ఈ కార్యక్రమానికి అడ్డంకులుగా కనపడుతున్నా, దీని ప్రాధాన్యత అందరూ గమనించక పోవడమే ఈ కార్యక్రమం ఆశించిన విధంగా సాగకపోయేందుకు ప్రధాన కారణం ఆలోపాన్ని సరిజేసుకొని సామూహిక విద్యా కార్యక్రమాన్ని కొనసాగించాలని కౌన్సిల్ అభిప్రాయబడింది.

గత సంవత్సరం మిర్యాలగుడలో జరిపిన రాష్ట్రస్థాయి స్కూల్‌లో పాల్గొన్నవారంతా ఎంతో ఉత్సాహంతో కార్యకలాపాలలో పాల్గొంటున్న విషయం కౌన్సిల్ గమనించింది. అలాంటి పాఠశాలను ఐదు వందల మందితో ఆగష్టు, సెప్టెంబరు నెలలో జరపాలని కౌన్సిల్ తీర్మానించింది.

మనదేశ ఆర్థిక జీవితంలో అనేక మార్పులు వస్తున్నాయి. అదే విధంగా పారిశ్రామిక రంగంలో సహితం ఎన్నో ఎదురౌతున్నాయి. కార్మికులపై వివిధ రూపాలలో దోపిడి తీవ్రతర మౌతున్నది. పారిశ్రామిక రంగం అస్తవ్యస్తమౌడంతో అనేక కొత్త సమస్యలు తలెత్తుతున్నాయి. వీటన్నిటిని విశ్లేషించి సాధారణ కార్మికునికి సహితం అర్థమయ్యేలాగా వివరించగలిగితేనే కార్మికులు తమ ఆర్థిక పోరాటాలకు రాజకీయ వ్యవస్థకుమధ్య సంబంధాలను అర్థం చేసుకోగలుగుతారు.

అందువల్ల ఇలాంటి ప్రత్యేక విషయాలపై లోతైన అవగాహన యిచ్చేవిధంగా వివిధ జిల్లాలలో నాయకత్వ బాధ్యలు వహిస్తున్న 150 మంది కార్యకర్తలకు ప్రత్యేక పాఠశాల నిర్వహించాలని కౌన్సిల్ నిర్ణయించింది.

# ఏప్రిల్ 21న నూతన ఇండెక్స్‌కు నిరసన తెల్పండి

లోపభూయిష్టమైన నూతన ధరల సూచీకి వ్యతిరేకంగా ఏప్రిల్ 21న నిరసన దినం పాటించాలని, ఈ సందర్భంగా ప్రదర్శనలు, ఊరేగింపులు నిర్వహించాలని, పోస్టర్లు కరపత్రాలద్వారా ప్రచారం చేయాలని సి.ఐ.టి.యు కేంద్ర కార్యదర్శి వర్గం పిలుపు నిచ్చింది. రాష్ట్ర, జిల్లా, ప్రాంతీయ స్థాయిల్లో ఈ సమస్యపై సెమినార్లు నిర్వహించాలని కూడా పిలుపు నిచ్చింది. ఈ మేరకు సి.ఐ.టి.యు రాష్ట్ర కమిటీలు, వివిధ యూనియన్లు తగిన చర్యలు తీసుకోవాలని కార్యవర్గం కోరింది.

1982 ప్రాతిపదికగా కేంద్ర ప్రభుత్వం ఏకపక్షంగా నూతన వినిమయధరల సూచీ ప్రవేశపెట్టడాన్ని సి.ఐ.టి.యు కార్యవర్గం ఖండించింది. ఇది కార్మికులకు నష్టం కలిగించే రీతిలో, తప్పులతడకగా రూపొందించబడింది. అంతేగాక 1960 సూచీ లోపాన్ని సరిదిద్దకుండానే ఈ నూతన సూచీ రూపొందించారు. 1960 సూచీ ప్రకారం కార్మికులు 8 పాయింట్లు నష్టపోయారని ప్రభుత్వంచే నియమించబడిన రథ్ కమిటీ సూచించింది. దీనివల్ల కార్మికులు తమ కరువుభత్యం బాగా నష్టపోయారు. ఉదా : బొంబాయి కార్మికులు నెలకు రు. 40/- నష్టపోయారు. దీనిని సరిదిద్దకుండానే మరింత లోపాలతో నూతన సూచీ ప్రవేశపెట్టారు. ఈ విషయంలో కార్మిక సంఘాలతో చర్చించవల్సిందిగా ఎన్.సి.సి అనేకసార్లు కోరింది. అయినా కేంద్ర ప్రభుత్వం కార్మిక నాయకులతో సంప్రదించక నిరాకరించింది. అందువల్ల ఈ నూతన ఇండెక్సుకు వ్యతిరేకంగా నిరంతర పోరాటం సాగించాలని, నూతన ఇండెక్సును ఉపసంహరించుకొనే విధంగాను, కార్మిక నాయకులతో చర్చించే విధంగాను కేంద్రంపై వత్తిడి చేయాలని సి.ఐ.టి.యు పిలుపునిచ్చింది. అన్ని కార్మిక సంఘాలు ఈ ఐక్యఉద్యమంలో చేరాలని విజ్ఞప్తి చేసింది.

## నిరసన సదస్సులు

ఈ మోసపూరితమైన నూతన వినిమయ ధరల సూచీని వ్యతిరేకిస్తూ మార్చి 13, 14 తేదీలలో విశాఖ, హైదరాబాద్‌లలో సదస్సులు నిర్వహించారు. ఈ సదస్సులలో సి.ఐ.టి.యు కేంద్ర కార్యదర్శి శ్రీ ఎం కె. పాండే గారితో బాటు స్థానికంగా వివిధ యూనియన్ల ప్రతినిధులు పాల్గొన్నారు. కార్మిక సంఘాలన్నీ వ్యతిరేకిస్తున్నప్పటికీ నూతన సూచీని కార్మికులపై రుద్దడానికి కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలపట్ల వివిధ పరిశ్రమల్లో పని చేసే కార్మికులు తమతీవ్ర అభ్యంతరాన్ని తెలియ జేశారు. ఈ మోసపూరిత విధానాలను వివరిస్తూ సి.ఐ.టి.యు కార్యదర్శి శ్రీ ఎం. కె. పాండేగారు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా శ్రీ ఎండూరి ప్రసాదరావు గారు, వివిధ కార్మిక నాయకులు ప్రసంగించారు. అనంతరం నూతన ఇండెక్సును నిరసిస్తూ సదస్సులు, తీర్మానించాయి.

1960 ప్రాతిపదికగా రూపొందించబడి ప్రస్తుతం అమలులో ఉన్న ఇండెక్స్ లోపభూయిష్టంగా ఉన్నదని, దీనిని సవరించడానికి భట్టాచార్య కమిటీ, రథ్ కమిటీలు చేసిన సూచనలను ప్రభుత్వం ఆమోదించలేదని సదస్సులు విమర్శించాయి. సూచనను రూపొందించడానికి కేంద్ర ప్రభుత్వం నియమించిన సిల్ కమిటీలో కార్మిక సంఘాలకు ప్రాతినిధ్యం ఇవ్వని విషయాన్ని గుర్తు చేస్తూ, ఈ కమిటీ అనుసరించిన తప్పుడు విధానాలు హానికరంగా ఉన్నాయని సదస్సులు విమర్శించాయి. నిజవేతనాలు నానాటికి దిగజారుతున్న తరుణంలో సిల్ కమిటీ సూచనలు అమలు చేసే పరిస్థితి మరింత అధ్వాన్న మవుతుందని సదస్సు పేర్కొన్నది. ఇప్పటికే కేంద్రం అమలు జరుపుతున్న కరువుభత్యం ఫార్ములా జీవన వ్యయాన్ని పూర్తిగా న్యూట్రలైజ్ చేయటంలేదు. 1982 సూచీ వేతనాలను మరింత కృంగ దీస్తుందని సదస్సులు వివరించాయి.

1982 సూచీని ప్రకటించడం మాని, సూచీని రూపొందించడంలో అనుసరించవల్సిన విధానాన్ని సవరించడానికి, ట్రేడ్ యూనియన్ల ప్రాతినిధ్యంతో కూడిన ఒక కమిటీని నియమించాలని సదస్సులు డిమాండ్ చేసాయి. నూతన సూచీని త్రిప్పి కొట్టాలని కార్మికులకు విజ్ఞప్తి చేసాయి.

డా॥ ఎం. కె. పాండే మాట్లాడుతూ జీవన వ్యయ సూచికను రూపొందించటంలో జరిగిన లోపాన్ని సరిదిద్దడానికి 1977లో రథ్ కమిటీ సిఫారసును ప్రభుత్వం నిరాకరించినందున ఏడాదికి రు. 1260 కోట్లు చొ॥న, పదేళ్ళలో రు. 12600 కోట్లు కార్మికవర్గం నష్టపోయిందని అన్నారు. కొత్త ఇండెక్స్ ప్రకారం బొంబాయి జౌళి కార్మికుడు అప్పుడే తమ జీతంలో రు. 40/-లు తక్కువగా పొందారని, సమ్మెకు సన్నాహాలు చేస్తున్నారని ఆయన అన్నారు. సూచీకను రూపొందించడంలో అంతర్జాతీయ కార్మిక సంస్థ మార్గదర్శక సూత్రాలను ప్రభుత్వం ఉల్లంఘిస్తున్నదని చెప్పారు. కార్మికులు ఏ ప్రదేశాలనుండి సరుకులు కొంటున్నారో తెల్సుకోవాలని అంతర్జాతీయ కార్మికసంస్థ సూచించగా, నాసిరకం సరుకుల కంట్రోలు రేటను పరిగణనలోకి తీసుకొని సూచికను రూపొందిస్తున్నట్లు శ్రీ పాండే వివరించారు. ధరల వివరాలు సేకరించడానికి పూర్తి కాలపు యంత్రాంగం ఉండాలన్న వివిధ కమిటీల సిఫారసులను గూడా ప్రభుత్వం పట్టించుకోవటం లేదని ఆయన అన్నారు. కేంద్ర కార్మిక శాఖపై పెట్టుబడిదారులు బలమైన పట్టు కల్గి ఉన్నారన్నది నగ్నసత్యమని ఆయన చెప్పారు. హిమాచల్ ప్రదేశ్‌లో ఉన్నిదుస్తుల వాడకం తప్పని సరి అయినప్పటికీ వాటిని పరిగణనలోకి తీసుకోవటం లేదని అన్నారు. పూర్తి న్యూట్రలైజేషన్ కావాలని కార్మికులు ఆందోళన చేయాలని ఆయన కోరారు

# కె. ఎల్. నరసింహం గారి ఆశయాలకు అంకితమయ్యే కార్మిక యూనియన్ అవసరం

## ఏ. పి. ఎలక్ట్రిసిటీ బోర్డులో కొత్త యూనియన్‌కై పిలుపు

ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ బోర్డులో పని చేస్తున్న ఉద్యోగులు, కార్మికులు నేడు ఎంతో విపత్కర పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. ఉద్యోగ భద్రత భవిష్యత్ అవకాశాలు క్రమేపి కుదించుకు పోతున్నాయి. బోర్డు కార్యకలాపాలన్ని అతివేగంగా కాంట్రాక్టర్ల పరంచేస్తున్నారు. రిక్రూట్‌మెంటు ప్రమోషన్ అవకాశాలు మృగ్యం అవుతున్నాయి

పని భారం విపరీతంగా పెరుగుతున్నది. 1960-61లో ప్రతి తొమ్మిదిమంది వినియోగదారులకు ఒక కార్మికుడు వుండేవాడు 1983-84 వచ్చే సరికి ప్రతి కార్మికుడు 58 మంది వినియోగదారులకు సేవ చేయవలసి వస్తున్నది. విద్యుత్ బోర్డు స్వయంగా నిర్ణయించిన నార్మ్స్ రీత్యా చూచినా ఈ నాటికి 18 వేల పోస్టులు నింపాల్సివుంది. అవినింపకపోగా క్రమేపి పనిని ప్రైవేటు ఏజన్సీల వ్యక్తుల పరం చేస్తున్నారు.

అంతేకాదు కార్మిక వర్గంపై యాజమాన్యం దాడి విపరీతంగా సాగుతున్నది. మెమోలు సస్పెన్షన్లు ట్రాన్స్‌ఫర్లు ముమ్మరమైనాయి.

అదే సమయంలో జీతాల నిర్ణయం అత్యంత లోప భూయిష్టంగా జరిగింది. అనేక క్యాడర్లకు ప్రత్యేకించి నష్టం జరిగినది. ఇతర పారిశ్రామిక కార్మికులకు ధరల పెరుగుదలతో జీతాల పెరుగుదల ఆటోమేటిక్‌గా జరుగుతుండగా మన విడిఏ ప్రభుత్వ నిర్ణయానికి వదలివేశారు. ఇది ఎంతో నష్టం కలిగిస్తున్నది.

వీటన్నిటినీ ఎదిరించి కార్మికునికి అండగా నిలవాల్సిన కార్మికులను పోరాటాలలోకి తీసుక రావాల్సిన గుర్తింపు యూనియను కార్మికులందరికీ వర్తించే సాధారణ సమస్యలను గాలికి వదలి వ్యక్తుల సమస్యలచుట్టూ తిరుగుతూ పైరవీకార్యక్రమాలకు అంకితమై నాయకుల జేబు సంస్థలుగా వారి ప్రయోజనాలకు మాత్రమే ఉపయోగపడే సంస్థలుగా తయారైనాయి. భారత దేశంలో కార్మికవర్గమంతా ఐక్యపోరాటాల ద్వారా ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు కార్మికవర్గ ప్రయోజనలకు పోరాడుతుండగా విద్యుత్‌బోర్డులో అలాంటి ఆలోచనను గూడా దానీయకుండా యూనియన్ల మధ్య స్పర్ధలూ కార్మికుల మధ్యనే శత్రుత్వం పెరిగే విధంగా యూనియన్లు ప్రవర్తిస్తున్నాయి. ఈ వైఖరిని మేనేజిమెంటు చక్కగా వాడుకొని కార్మికులపై అన్ని విధాలా దాడి చేస్తున్నది.

కార్మికవర్గం ఐక్యమై ఈ దాడిని తిప్పికొట్టి ఉద్యోగ భద్రత సక్రమమైన జీతభత్యాలు మంచి భవిష్యత్ కోసం పోరాడాలి.

కామ్రేడ్ కె ఎల్ నరసింహంగారి నాయకత్వాన ఈ రంగంలో ఏర్పడిన ట్రేడ్ యూనియన్ ఉద్యమం అనేక విజయాలను సాధించింది. ఆయన చనిపోయిన తరువాత ఆయన ఈ ఉద్యమాన్ని ఏ లక్ష్యంతో ఆశయంతో నిర్మించారో అది మరుగున పడి విద్యుత్ రంగంలో ట్రేడ్ యూనియన్ ఉద్యమం ఆశయమనే చుక్కాని లేక గాలివాటంగా కొట్టుకపోయే పడవలాగ తయారైంది. ఈనాడు ఉద్యమంలో చీలికలు వచ్చి మేనేజిమెంటు దాడి అనేతుఫానం ముందు చెల్లా చెదురయ్యే పరిస్థితి యేర్పడింది.

పాలకపార్టీల అధ్వర్యాన ఏర్పడిన యూనియన్లు ప్రభుత్వ విధానాల అడుగులకు మడుగులు వత్తేవిగా తయారైనాయి. కార్మికుల ప్రయోజనాలకన్నా ట్రేడ్ యూనియన్ ఉద్యమంలో చీలికలు తెచ్చి అది కారానికి అండకాగేందుకే ప్రధానంగా వుపయోగపడ్డాయి

మన రాష్ట్ర విద్యుత్‌రంగంలో పరిస్థితి ఇదికాగా ఇతర రాష్ట్రాలలోగల విద్యుత్ కార్మికులు క్రమేపి ఐక్యమౌతున్నారు. దేశంలోగల ఏడులక్షల మంది కార్మికులను ఒకే పోరాటవేదిక మీదికితెచ్చే ప్రయత్నం జరుగుతున్నది. దేశవ్యాపితంగ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా విద్యుత్‌కార్మికులను సమీకరించి పోరాటాలు సాగిస్తున్నది. ఆ విధంగా విద్యుత్ కార్మికుల జీతభత్యాలు పని పరిస్థితులు దేశవ్యాపితంగా ఒకే విధంగా నిర్ణయింపబడాలనే ప్రయత్నం ప్రారంభమైంది.

ఐక్య ఉద్యమ నిర్మాణానికి దేశవ్యాపితంగా పిలుపువిచ్చి ఐక్యవేదికలను ఏర్పర్చడంలో సి ఐ టి యు ముందు పీఠిన వుంది.

ఆశయ శుద్ధి, ఒక లక్ష్యము ట్రేడ్ యూనియన్ ఉద్యమంలో కొన్ని సూత్రాలకు కట్టుబడి పోరాట పటిమతో పనిచేసే యూనియన్ వుంటే తప్ప మన సమస్యలు పరిష్కారం కావనేది మన అనుభవం.

ఎలక్ట్రిసిటీ బోర్డులో ఈనాడు కార్మికులు ఎదుర్కొంటున్న విపత్కర పరిస్థితులలో ఆశయం లక్ష్యం పోరాట చరిత్ర కలిగిన సి ఐ టి యు ఆధ్వర్యాన యూనియన్‌ను ఏర్పర్చుకొని ముందుకు సాగడం తక్షణ అవసరంగా మేము భావించాము.

అలాంటి యూనియన్ ఏర్పడినప్పుడే ఈనాటి లాగా విద్యుత్ కార్మికులు ఒంటరిగా పోరాడే స్థితినుండి ఇతర రంగాల కార్మికులతో కలసి పోరాడే స్థితి పోరాటాలకు ఇతర రంగాల కార్మికుల అండదండలు పొందే పరిస్థితి ఏర్పడుతుంది.

# తోక తెగిన నక్క— ఎ. ఐ. ఇ. బి. ఎ.

"కథ కంచికి మనం ఇంటికి" పోవటా నికి ఇది బామ్మగారి కాశీమజిలీ కథ కాదు. నీతి సూత్రాలు నేర్చుకోవటానికి చిన్నయ సూరిగారి పంచతంత్రం కథ అసలేకాదు. ఏడెనిమిది లక్షల మంది ఉద్యోగుల జీత భత్యాల్తో ఆటలాడుకున్న ఓ "ఘనత వహించిన" బ్యాంకు ఉద్యోగుల సంఘం ఏ ఐ.బి ఇ.ఏ వారి వ్యవహారం ఇది. తోక తెగిన ఒక నక్క "తోక లేకుండా నేను ఎంత అందంగా ఉన్నానో చూడండర్రా, మీరు కూడా నాలాగే తోకలు కోసేసు కోండి" అంటూ తోటి నక్కల వెంట పడ్డట్టున్నది ఏ.ఐ.బి.ఇ.ఏ వాలకం. మేనేజి మెంట్ల అనుకూలవైఖరి, కేంద్ర ప్రభుత్వం యెడల మెతక స్వభావంవల్ల వారితోమిలా ఖత్ అయి 6 లక్షల మంది బాంకు ఉద్యో గులను నట్టేట ముంచింది ఏ.ఐ.బి.ఇ.ఏ.

అంతేనా?

"తాచెడ్డ కోతి వనమెల్ల చెరిచింది" అన్నట్టు రిజర్వు బాంకు, ఎల్.ఐ.సి., జి.ఐ సి.ల్లోని ఉద్యోగుల్తో తాను గీసిన లక్ష్మణ రేఖ దాటి వేతన ఒప్పందాలు చేయరాదని చేస్తే తాను తన ఒప్పందాన్ని తిరగతోడ తానని ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్ (బ్యాంకుల మేనేజిమెంటు) పై ఒత్తిడి తెస్తున్నది.

ఇప్పుడు హఠాత్తుగా "5వ వేతన ఒప్ప దానికి రెస్ట్ సెల్యూట్" అంటూ అన్ని బ్యాంకులవద్ద పోస్టర్లు వెలిసినాయి. ఆ ఒప్పం దంలోని ప్రధాన భాగాలు చూస్తే ఈ ఊదరగొట్టుడు యొక్క అసలు ఉద్దేశ్యం బోధపడుతుంది.

1. 5 సం॥కు ఒప్పందకాలాన్ని పెంచు కొని నాలుగు నెలల అరియర్స్‌కు తిలో దకాలిచ్చారు.
2. భద్రతా సిబ్బంది నమ్మె హక్కు బాంకు మేనేజిమెంట్లకు తాకట్టు పెట్టారు.
3. నగరానికి ఒక్కొక్క బ్యాంకుకు ఒక్కొక్క బ్రాంచినిపూర్తిగా కంప్యూ టరైజేషన్‌కు అంగీకరించారు.
4. వ్యాపార వేళల్లో పెంపుదల కాలాన్ని నిర్ణయించే అధికారం మేనేజిమెంటుకు దారాదత్తం చేశారు.
5. పెన్షన్ సాధించకపోగా, పి.ఎఫ్ లో కూడా నష్టపోయేలా చేశారు.
6. బేసిక్ రూ. 3,500/- వరకు పూర్తి న్యూట్రలైజేషన్ అన్న తన వినాదాన్ని గాలికి వదలి రూ. 1650/- వరకే 100% న్యూట్రలైజేషన్‌కు అంగీ కరించారు.

ఇక ఎల్ ఐ.సిలో పరిస్థితి చూద్దాం

1981లో ఎల్ ఐ.సి సవరణ చట్టం ద్వారా కేంద్ర ప్రభుత్వం ఆ సంస్థలో ద్వైపాక్షిక ఒప్పందాలకు స్వస్తి పలికి జీత భత్యాల నుంచి సర్వీసు కండిషన్ల వరకు అన్నీ తామే ఏక పక్షంగా నిర్ణయించే అధి కారాన్ని సంక్రమింపజేసుకొన్నది

అయినా తమతో చర్చించకుండా ఏక పక్ష నిర్ణయాలు చేస్తే ఎల్ ఐ.సి.లో తీవ్ర పారిశ్రామిక అశాంతి ఏర్పడుతుందని ఖండి తంగా చెప్పింది. అక్కడి ప్రధాన సంఘం అయిన ఎ ఐ ఐ.ఇ ఎ. చార్టర్ ఆఫ్ డిమాండ్సు పై చర్చ ప్రారంభం కాగానే బాంకుల ఒప్పందమే మీరు కూడా చేసు కోండని ఎల్.ఐ సి. మేనేజిమెంటు యూని యన్లకు సలహా ఇచ్చింది. దానిని ఎ.ఐ. ఐ ఇ.ఏ తీవ్రంగా వ్యతిరేకించింది. స్థూలంగా ఆల్ ఇండియా ఇన్సూరెన్సు ఎంప్లాయీస్ అసోసియేషన్ ప్రతిపాదనలివి.

1) వినిమయ ధరల సూచీ 600 వద్ద కాక మరింత హెచ్చు పాయింట్ల వద్ద బేసిక్‌ను నిర్ణయించాలి. 2) రూ. 3,500 బేసిక్ వరకు 100% న్యూట్రలై జేషన్ వుండాలి. 3) గతంలో ప్రతినాలుగు పాయింట్ల డి.ఏ. పెరుగుదలకు ఏకపక్షంగా నిర్ణయించబడ్డ రూ 15.80 స్లాబ్ పద్ధతిని ఎత్తివేయాలి. 4) మూడవ సూపర్ అన్యు యేషన్ బెనిఫిట్‌గా పెన్షన్ స్కీము ఉండా లని డిమాండ్ చేసింది.

1988లో మూడు విడతలు జరిగిన చర్చల్లో ఎల్ ఐ.సి ప్రతిపాదనలన్నింటిని ఎ.ఐ.ఐ.ఇ.ఎ తిరస్కరించింది. ఈ దశలో బ్యాంకుల్లో వేతన చర్చలు ప్రతిష్ఠంబనలో పడ్డాయని వార్త. ఎ.ఐ.బి ఇ.ఎ. వారి 'ఉత్తరకుమారు'ని ప్రగల్భాలు సమ్మె పిలుపులు, పిలుపుల ఉపసంహరణలు, ఒప్పందం అయిపోయిందనే వార్తలు.

బ్యాంకుల్లో 26-12-1988 నాటి ఒప్పందం ఇది.

సబ్‌స్టాఫ్ స్కేలు — రూ. 810—1480
క్లరికల్ స్కేలు — రూ. 900—2820

కరువు భత్యం — రూ 1500/ వరకు మాత్రమే 100% న్యూట్రలైజేషన్ (4 12. 88న రూ. 1540/- వరకు 100% న్యూట్రలైజేషన్‌కు జరిగిన అంగీకారం నుంచి కూడా దిగజారి రూ. 1500 లకే ఒప్పు కున్నారు).

రూ 2800/- వరకు 75% న్యూట్రలైజేషన్.

పి. ఎఫ్ - 1. 11 87 నుండి 31 12 88 వరకు 8 శాతం
1. 1 89 నుండి 31.12 89 వరకు 9 శాతం
1.1 90 నుండి ........10%

ఈ దిగజారుడుకు వ్యతిరేకంగా దేశ వ్యాపితంగా బ్యాంకు ఉద్యోగులు నాయ కత్వంపై తిరుగుబాటు చేశారు. వెంటనే బ్యాంకు మేనేజిమెంట్ల దగ్గరికి పరుగెత్తింది ఎ. ఐ. బి. ఇ ఎ. నాయకత్వం. కనీసం ఎల్.ఐ.సి ఇచ్చిన ప్రతిపాదనలైనా తమకు కూడా వర్తించక పోతే తాము బ్రతకలేమని మొరపెట్టుకుంది. తమకంటె ఎల్ ఐ.సిలో అధిక వేతనాలివ్వరాదని మరో అంశ పెట్టింది. మేనేజిమెంట్ల (IBA) ద్వారా సంబంధిత మంత్రిత్వ శాఖపై ఒత్తిడి తెచ్చింది.

చివరకు 1989 ఫిబ్రవరి 23న బ్యాంకుల్లో ఒప్పందపు అంగీకారం (MOU) పై సంతకాలు పూర్తి అయినవి.

(తర్వాయి 12వ పేజీలో)

| | | |
|---|---|---|
| 1. | ముఠా వర్కర్స్ యూనియన్ | విజయవాడ |
| 2. | మునిసిపల్ వర్కర్స్ యూనియన్ | విజయవాడ |
| 3. | షాప్ ఎంప్లాయీస్ యూనియన్ | విజయవాడ |
| 4. | వి. టి. పి. యస్. కార్మిక యూనియన్ | ఇబ్రహీంపట్నం |
| 5. | అల్యూమినియమ్ రేకు మట్నావర్కర్స్ యూనియన్ | |
| 6. | విజయవాడ ఆటో ఓనర్స్ అండ్ డ్రైవర్స్ యూనియన్ | |
| 7. | విజయవాడ రిక్షా వర్కర్స్ యూనియన్ | |
| 8. | ప్రెస్ వర్కర్స్ యూనియన్ | విజయవాడ |
| 9. | గవర్నమెంట్ ప్రెస్ వర్కర్స్ యూనియన్ | విజయవాడ |
| 10. | కృష్ణాజిల్లా బిల్డింగ్ వర్కర్స్ ఫెడరేషన్ | |

మే డే శుభాకాంక్షలతో

---

# మే డే శుభాకాంక్షలతో

## సి. ఐ. టి. యు. జిల్లా కౌన్సిల్

పశ్చిమ గోదావరి జిల్లా

వేశమైనారు. బి హెచ్. పి. వి. కార్మికులు గాజువాక తోటలోను, రైల్వే కార్మికులు వేరొక చోట పిక్‌నిక్ సమావేశాలు జరుపుతున్నారు.

సి ఐ.టి యు. రాష్ట్ర అధ్యక్షులు శ్రీ వర్మా సత్యనారాయణ, కార్యదర్శి శ్రీ బి వి రాఘవులు, యీ పిక్‌నిక్‌లకు హాజరై ట్రేడ్ యూనియన్ ఉద్యమ పురోగమాన్ని ప్రభుత్వరంగ వేతన సంప్రదింపుల సరళిని ట్రేడ్ యూనియన్ల కర్తవ్యాన్ని గురించి వివరించారు కులమత భావాలకు తావీయకుండా ఏటా కార్మికుల మధ్య సోదర భావాన్ని కటిష్ఠం చేసే విధంగా యీ పిక్‌నిక్‌లు జరుపుతున్నట్లు నిర్వాహకులు తెలియ చేశారు. ఏడాదికేడాది వీటిలో పాల్గొనేవారి సంఖ్య అధిక మవుతున్నది కార్మిక వర్గ చైతన్యం, సౌభ్రాతృత్వం పెంచటానికి దోహదపడుతున్నవి

o o o

హైవేస్, మున్సిపల్, పంచాయితీరాజ్ ఇరిగేషన్ ఎంప్లాయీస్ యూనియన్ల సంయుక్త సమావేశంలో ఈ క్రింది నిర్ణయాలు చేయబడినవి. 1) పంచాయితీరాజ్ ఉద్యోగుల మహాసభ మే14న భీమవరంలో 2) ఆర్. అండ్.బి ఉద్యోగుల మహాసభ జూన్ 18 న విశాఖలో, 3) మున్సిపల్ వర్కర్స్ మహా సభ మే నెలలో హైదరాబాదులో జరపాలని నిర్ణయించబడినది. మూడు నాలుగు మాసాల్లో బ్రాంచి, డివిజన్ స్థాయి కార్యకర్తలకు .టియు క్లాసు నిర్వహించాలని నిర్ణయం జరిగింది.

## పిఠాపురం

పిఠాపురం మున్సిపాల్టీలో పని చేయు చున్న పబ్లిక్ హెల్త్ వర్కర్లు దీర్ఘకాలంగా ఆ పరిష్కృతంగా వున్న తమ సమస్యల పరిష్కారాన్ని కోరుతూ మున్సిపల్ కమీషనర్ ఆఫీసు ఎదుట ధర్నా నిర్వహించారు. ధర్నా కార్యక్రమం ఉదయం 10 టలనుండి రాత్రి 9 గంటల వరకు జరిగింది. ఈ కార్యక్రమానికి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు జి. దావీదు నాయకత్వం వహించారు.

విశాఖపట్నం జిల్లా గాజువాక, అక్కిరెడ్డిపాలెం, నాతయ్యపాలెం, పెద్దగంట్యాడ తదితర పంచాయతీలలో పని చేసే ఉద్యోగులు విశాఖజిల్లా గ్రామపంచాయతీ అండ్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (సి.ఐ.టి యు) ఏర్పాటు చేశారు. శ్రీ.జి. సుబ్బారావు, శ్రీ కె. దుర్గారావు అధ్యక్ష, కార్యదర్శులుగా ఎన్నికైనారు.

o o o

కృష్ణాజిల్లా కొండపల్లి సి పి.సి. కంపెనీ వర్కర్స్ యూనియన్ (సి.ఐ టి. యు.) 5 మహాసభ, గత ఆదివారం కొండపల్లిలో శ్రీదాకసబోయిన పాండు రంగారావు అధ్యక్షతన జరిగింది. 90 మంది కార్మికులు హాజరయిన ఈ మహాసభలో యూనియన్ కార్యదర్శి, సి.ఐ.టి.యు నాయకులు శ్రీ జె.వి. ప్రభాకర్ మాట్లాడుతూ కార్మికవర్గం ఆర్థిక పోరాటాలకు పరిమితంకాక, రాజకీయపోరాటాల స్థాయికి ఎదగాలని కోరారు. శ్రీ పి జాని, శ్రీ జె వి. ప్రభాకర్‌లు అధ్యక్ష, కార్యదర్శులుగా, శ్రీ కుటుంబరావు వైస్ ప్రెసిడెంటుగా శ్రీ దోల చిన గోపాలరావు సహాయ కార్యదర్శిగా, శ్రీ గోవిందు కోశాధికారిగా 11 మందితో నూతన కార్యవర్గం ఎన్నికైంది.

## సి. ఐ. టి. యు. సెక్రటేరియట్ నిర్ణయాలు

సి. ఐ. టి. యు. కేంద్ర సెక్రటేరియట్ మార్చి 16న ఢిల్లీలో సమావేశమై ఈ క్రింది నిర్ణయాలు చేసింది.

బోట్‌క్లబ్ వద్ద ప్రదర్శనలు ధర్నాలు పార్లమెంటు సమావేశం జరిగినంతకాలం జరపరాదంటూ విధించిన నిషేధాన్ని ఖండించింది.

నిషేధాన్ని సహితం రెక్కచేయకుండా మార్చి 15వ తేదిన సి. ఐ. టి. యు. ఢిల్లీ కమిటీ ప్రదర్శన జరిపి నిషేధాన్ని ఎత్తివేయాలని కోరినందుకు ఢిల్లీ కమిటీని అభినందించింది. కార్మిక వ్యతిరేక ప్రజా వ్యతిరేక ప్రభుత్వ చర్యను ఖండించవలసిందిగా దేశంలోని కార్మికవర్గమంతటికి విజ్ఞప్తి చేసింది.

కేంద్ర ప్రభుత్వ నూతన జౌళి విధానం ఫలితంగా అనేక మిల్లులు పవర్‌లూమ్స్ మూతపడేరకంగా జౌళిపరిశ్రమలో సంక్షోభం సృష్టించబడింది. ఆంధ్రప్రదేశ్‌లో 42 మంది ఆత్మహత్యలు చేసుకోవటంగాని, ఆకలిచావులకు గురికావటాన్ని బట్టి పరిస్థితి ఎంత తీవ్రంగా అర్థంచేసికోవచ్చు. హైదరాబాద్‌లో పెద్దఎత్తున ప్రదర్శన జరపటమే గాక ఢిల్లీలోకూడ బోట్‌క్లబ్ వద్ద ధర్నా తలపెట్టినందుకు చేనేత కార్మిక సంఘాన్ని అభినందించింది.

జంషెడ్‌పూర్‌లోని టాటా ఉక్కు కర్మాగారంలో మేనేజిమెంటు కనీస ముందు జాగ్రత్తలు తీసుకోని కారణంగా 43మంది అగ్నిప్రమాదానికి బలైనందున ఆకేసులో జుడిషియల్ ఎంక్వయిరీ జరిపించాలని కంపెనీ చైర్మన్‌ను అరెస్టు చేయాలని డిమాండు చేసింది.

67 ప్రభుత్వరంగపరిశ్రమలకు సంబంధించి డి. ఎ. పెన మిశ్రా కమిటీ తయారు చేసిన రిపోర్టులో అనేక లోపాలున్నవి. దానిపైన సెక్రటేరియట్ విమర్శ వాని కార్మికులను చైతన్య వంతులను చేస్తుంది. త్రైపాక్షిక కమిటీని సమావేశపర్చి చర్యలు జరపాలని ప్రభుత్వాన్ని కోరినది.

బీడి ఆకుల వ్యాపారాన్ని జాతీయం చేసిన దరిమిలా మధ్య ప్రదేశ్‌నుండి యితర రాష్ట్రాలకు ఆకు సరఫరా ఆపివేయబడింది. ఫలితంగా బీడికంపెనీ యాజమానులు కార్మికులకిచ్చే కూలి నుండి కోసుకుంటున్నారు ఆ రాష్ట్రం నుండి నివేదిక తెప్పించుకొని వచ్చే వర్కింగ్ కమిటి సమావేశంలో చర్చిస్తుంది.

మే దినోత్సవాన్ని పెద్ద ఎత్తున జరపటానికి యిప్పటినుంచే సన్నాహాలు చేయాలని రాష్ట్ర కమిటీలకు పిలుపు యిచ్చింది.

మే దినోత్సవాలలో మాస్కోలో పాల్గొనేందుకు కన్నైబెనర్జీని నామినేట్ చేసింది

## తమిళనాడు

తమిళనాడు రాష్ట్ర సి ఐ టి యు కమిటి మార్చి 31 నుండి ఏప్రిల్ 2 వరకు మద్రాసులో సమావేశమై గత అక్టోబరు నుండి జరిగిన కార్యకలాపాలను సమీక్షించింది.

ఎన్నికలలో కాంగ్రెసు ఎ డి ఎం కె కు వ్యతిరేకంగా డి ఎం కె సి పి ఎం తదితర పార్టీలు సాధించిన విజయ ప్రాముఖ్యతను పేర్కొన్నది. ఎన్నికలలో కార్మికవర్గం పెద్దఎత్తున నిధి సమకూర్చింది. ఒక్క రోడ్ రవాణా కార్మికులే రెండున్నరలక్షలు సమకూర్చరు. వందలమంది సెలవులు పెట్టి పనిచేశారు. కొత్తగవర్నమెంటు మీద ఎన్నో ఆశలు పెట్టుకున్నారు.

ప్రభుత్వరంగ కార్మికులు సిమెంటు సహకారసంస్థల ఉద్యోగులు, పంచదార, బీడిపరిశ్రమ కార్మికులు, రైల్వేఉద్యోగులు విద్యుత్ పరిశ్రమలోని కాంట్రాక్టు కార్మికులు, రోడ్ రవాణా కార్మికులు చేసినరాష్ట్ర వ్యాపిత ఆందోళనలను పోరాటాలను సమీక్షించింది.

మే 15 నుండి ఆగష్టు 15 వరకు సభ్యత్వం చేర్పించాలని మే డినోత్సవాన్ని పెద్దఎత్తున జరపాలని నూతన ధరల సూచికి వ్యతిరేకంగా ఏప్రిల్ 21న నిరసన దినం పాటించాలని కాంట్రాక్టు కార్మికుల సమస్యలపై విస్తృతంగా సదస్సులు జరపాలని నిర్ణయించబడింది.

అణుకేంద్ర నిర్మాణానికి వ్యతిరేకంగా వేరువేరు ఏజన్సీలు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టటానికి రాష్ట్ర వ్యాపితంగా ప్రచారం చేయాలని నిర్ణయించింది.

తిక్కధిర్ సి ఐ టి యు సేధల సర్క్యులేషన్ పెంచాలని మూడు నెల్లో సి ఐ టి యు సేధ పత్రికను 15000 నుండి 20000 లకు పెంచాలని తీర్మానించింది

కార్మికులు ఫ్యాక్టరీలవద్ద ధర్నాలు, గేటు మీటింగలు పెట్టకోవాలంటే పోలీసులు అనుమతించటంలేదని సముద్రం ఒడ్డున పెట్టుకోమంటున్నారని రాష్ట్రపతి పాలనలో ప్రజాస్వామిక హక్కులపై జరిగిన దాడులు నేడుకూడ సాగుతున్నా

## పోరాటాల్లో

యని ప్రజా స్వామిక హక్కులను కుదించవద్దని కొత్త ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించింది. రాష్ట్రంలో అచ్చటచ్చటా తలెత్తుతున్న మత దురహంకార శక్తుల ప్రమాదాన్ని సమైక్యంగా ఎదుర్కొవాలని మరొక తీర్మానం చేసింది.

సి ఐ టి యు మద్రాసు జిల్లా కమిటి ఆధ్వర్యాన 2000 మంది స్త్రీపురుషులు తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వ సెక్రటేరియట్ వద్దకు ప్రదర్శనగా వెళ్లారు. ముఖ్యమంత్రికి మెమొరాండం సమర్పించారు.

సభలు, ధర్నాలు, ప్రదర్శనలు ఫ్యాక్టరీలు గేట్లు వద్ద జరుపుకొటానికి అనుమతి యివ్వకుండా పోలీసులు అధికారదర్పంతో వ్యవహరిస్తున్నారని, సిటీ పోలీసు యాక్టు సెక్షన్ 41 క్రింద పొందుపరిచిన "రెగ్యులేటరీ" ఆర్డర్లు ప్రజాసామ్యయుతంగా అసమ్మతి తెలిపే హక్కుల మీద శాశ్వతంగా నిషేధానికి దారితీస్తున్నదని మెమొరాండంలో పేర్కొన్నారు. మద్రాసు ఎరువుల ఫ్యాక్టరీలో 1500 మంది కాంట్రాక్టు కార్మికులను తొలగించి క్రొత్తవారిని భర్తీ చేసుకుంటున్నారని హైకోర్టు ఆజ్ఞలను కూడా మేనేజిమెంటు ధిక్కరిస్తున్నదని పేర్కొన్నారు.

o o o

1988_89 సంవత్సరానికి పార్లమెంటులో ప్రవేశపెట్టిన రైల్వేబడ్జెటు యూనియన్ బడ్జెటులకు వ్యతిరేకంగా మద్రాసు నగరంలోనే 7 కేంద్రాలలోను, కోయంబత్తూరు, కడ్డలూరు, మధుర, తంజావూరు దిండిగల్, తిరువత్తూర్, తిరువన్నామలై, నైవేలిపట్టణాలలో పెద్దఎత్తున ప్రదర్శనలు సభలు నిర్వహింపబడినవి.

o o o

బీడి కార్మికులకు తగినంత ఆకుసప్లయి చేయకుండావే కార్మికుల జీతాల్లో యజమానులు కోత పెడుతున్నారనీ, పరిశ్రమకు సరిపడా రాష్ట్ర వ్యాపితంగా సమ్మె చేశారు. తమ ఫ్యాక్టరీలకు తగినంత ఆకు సప్లయి చేయాలంటూ బీడి కంపెనీల యజమానులు కూడా "బంద్" ప్రకటించారు. నెల్లూరు, గుడియాత్తం, రానిపేట్, వనియంబాడి, తిరువత్తూర్ తిరునల్ వేలీ పట్టణాలలో సి ఐ టి యు నాయకత్వాని ప్రదర్శనలు జరిగినవి.

గతఏడాది మార్చి 15న భారత్ బంద్‌ను గుర్తుచేస్తూ ఈ సంవత్సరం మార్చి 15న ప్రజల ఐక్యతాదినంగా పాటించాలని రాష్ట్ర సి ఐ టి యు కమిటి పిలుపు యిచ్చింది.

## మధ్య ప్రదేశ్

3000 మందకుపైగా మృత్యువాత పడటానికి లక్షమందికిపైగా అంగవికలురను గావించటానికి కారణమైన భోపాల్ విషవాయువు దుర్ఘటనలో యూనియన్ కార్బయిడ్ యాజమాన్యానికి రాజీవ్‌గాంధీ ప్రభుత్వం లొంగిపోయిన దానికి నిరసనగా జబిర్‌పూర్ నగరంలో సి ఐ టి యు యల్ ఐ సి యం పి. యం ఆర్ ఎ సంస్థల నాయకత్వాన మౌనప్రదర్శన జరిగింది. మార్చి 14న పెద్ద పోస్టర్లు బ్యానర్లతో యీ ప్రదర్శన సాగింది, విషవాయువు బాధితులపట్ల ప్రభుత్వం అమానుషంగా వ్యవరించటాన్ని ఖండించింది.

7000 కరపత్రాలు పంచారు. 1500 మంది సంతకాలు చేసి మహజరును కలెక్టరుకు సమర్పించారు. ప్రధాన మంత్రికి పంపవలసిందగా కోరారు.

## బీహార్

75 రోజుల పాటు జరిగిన బీహారు యన్ జి ఓ ల ఉపాధ్యాయుల సమ్మె సందర్భంగా సమ్మె వ్యతిరేకవైఖరి తీసుకున్నందుకుగాను యోగేశ్వర్ గోప్‌ను రాష్ట్ర అధ్యక్షస్థానంనుంచి కమిటి సభ్యత్వంనుంచి బహిష్కరిస్తూ సి ఐ టి యు ప్రదేశ్ కమిటి తీర్మానించింది. సిఐటియు జనరల్ కౌన్సిల్ వర్కింగ్ కమిటి సభ్యత్వాలనుండి కూడ తొలగించవలెనంటూ రాష్ట్ర కమిటి అఖిల భారత కేంద్రానికి విజ్ఞప్తి చేసింది.

# ఖాయిలా పరిశ్రమలపై తీర్మానం

ఈనాడు దేశంలో పారిశ్రామిక రంగం ఎదుర్కొనే ఒక అతి తీవ్రమైన సమస్య పరిశ్రమల ఖాయిలా అని 1988-89 ఎకనామిక్ రివ్యూ ద్వారా కేంద్ర ప్రభుత్వం వెలిబుచ్చిన అభిప్రాయంతో సి.ఐ.టి.యు ఆంధ్రప్రదేశ్ కౌన్సిల్ సంపూర్ణంగా ఏకీభవిస్తున్నది. పరిశ్రమలలో అతి హెచ్చున ఆసక్తి గలవారు కార్మికులనీ, పారిశ్రామిక సంస్థలు మూతపడినా, సరిగా పనిచేయక పోయినా, అందరికంటే ఎక్కువగా దెబ్బ తినేది వారేనని, పరిశ్రమల ఖాయిలాకు గాని, కష్టాలకుగాని కార్మికులెంత మాత్రమూ బాధ్యులుకారనీ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పారిశ్రామిక ఖాయిలా గూర్చి నియమించిన కమిటీ తన నివేదికలో చెప్పిన దానితో కూడ ఈ కౌన్సిల్ పూర్తిగా ఏకీభవిస్తున్నది

1987 జూన్ ఆఖరుకు దేశంలో 258, 226 చిన్న పరిశ్రమలు, 1712 పెద్ద, మధ్య రకం పరిశ్రమలూ ఖాయిలా పడి వున్నవనీ ఆంధ్రప్రదేశ్‌లో 13004 చిన్న పరిశ్రమలూ 91 పెద్ద మధ్యరకం పరిశ్రమలు 1986 డిసెంబరు ఆఖరుకు ఖాయిలా పడి వున్నవనీ ప్రభుత్వ నివేదికలు తెలుపుచున్నవి. ఈ ఖాయిలాకు కారణాలు (1) తగినంత నిధులు లేక పోవడం (2) యంత్రాల లోపం, 3) వర్కింగు కాపిటల్ తగినంత లేక పోవటం (4) వాటాదారుల్లో పేచీలు, (5) పెట్టుబడిదార్ల అనాసక్తత, (6) మార్కెటు సమస్యలు, (7) ముడి సరుకుల సమస్యలు (8) యంత్రాలలో సాంకేతిక ఇబ్బందులు, (9) మేనేజిమెంట్‌ల్లో అవకతవకలు, చెడ్డ మేనేజిమెంట్లు (10 ప్రభుత్వ విధానాల్లో మార్పులు, వలన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ కమిటీనివేదికతో ఈ కౌన్సిల్ ఏకీభవిస్తున్నది. దేశంలో ఖాయిలాపడిన పెద్ద పరిశ్రమలలో 47 శాతం వస్త్ర పరిశ్రమ, జూట్ పరిశ్రమ, ఇంజనీరింగ్ పరిశ్రమకు సంబంధించినవని ఎకామిక సర్వే తెలుపుచున్న దానిని బట్టి బహుళ జాతి గుత్త సంస్థలకూ భారతీయ గుత్త సంస్థలకూ అనుకూలంగా 1956 పారిశ్రామిక విధానానికి తిలోదకాలిచ్చి నూతన ఆర్థిక విధానాన్ని, నూతన జౌళి విధానాన్ని కేంద్ర ప్రభుత్వం చేపట్టడమే ప్రధాన కారణమని తెలుస్తుంది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పారిశ్రామికాభివృద్ధి యెడల కనపర్చిన అనాసక్తి, విధానాల మార్పువల్లనే ఈ రాష్ట్రంలో పరిశ్రమల మూసివేతలూ, ఖాయిలాలూ పెరుగుచున్నవని ఈ కౌన్సిల్ అభిప్రాయ పడుచున్నది.

పరిశ్రమల సమస్యలు పరిష్కరించడానికి కేంద్రప్రభుత్వం కేవలం పైనాన్షియల్ సమస్యగానే చూడడం సరికాదని ఈ కౌన్సిల్ భావిస్తున్నది. చిన్న, మధ్య రకం పరిశ్రమల వినాశనానికి దారితీసే విధంగానూ, విదేశీ స్వదేశీ గుత్తసంస్థలకు అనుకూలంగానూ వున్న విధానాలను మార్చందే, మార్కెటింగు, ముడిసరుకుల సప్లయి మున్నగు వాటిలో ఈ పరిశ్రమలకు రక్షణ కలిగించనిదే, దగా మోసమూ నిధుల తరలింపూ, మున్నగు అక్రమ చర్యలకు పాల్పడే పారిశ్రామికాధిపతుల యెడ కఠినమైన చర్యలు తీసుకొననిదే కార్మికులకు యాజమాన్యంలో పూర్తి అధికారములతో భాగస్వామ్యం కల్పించనిదే పారిశ్రామిక ఖాయిలా సమస్య పరిష్కారం కాజాలదని ఈ కౌన్సిల్ భావిస్తున్నది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏర్పడిన కమిటీ ఖాయిలాల గూర్చి చేసిన సూచనలను ఈ కౌన్సిల్ పరిశీలించింది. ఖాయిలా త్రోవలో పరిశ్రమ నడుస్తున్నదని ప్రారంభంలోనే పసి గట్టడానికి వివిధ సంస్థల మధ్య సమన్వయం వుండాలని ఈ కమిటీ సూచించింది. రెండు నెలలకు పైగా పరిశ్రమలు మూతపడి వుంటే ఆ పరిశ్రమలోని కార్మికులకు బేసిక్ జీతం చెల్లించబడాలనీ, అందుకోరకై ప్రతి కార్మికుని నుండి వాని జీతంలో ఒక శాతం సేకరించాలనీ, అంతకు రెట్టింపు మొత్తాన్ని పారిశ్రామికాధిపతి నుండి సేకరించలనీ, ఈ ఫండు నుండి జీతాలు చెల్లించబడాలని కూడా ఈ కమిటీ సిఫార్సు చేసింది. పరిశ్రమల యాజమాన్యంలో కార్మికులకు భాగం కల్పించాలనీ, ఫ్లోర్ కౌన్సిల్ షాప్ కౌన్సిళ్లు, పరిశ్రమ కౌన్సిళ్లు ఏర్పరచబడాలనీ డైరెక్టరు బోర్డులో 25 శాతం కార్మికుల కివ్వాలనే ఈ కార్మిక డైరెక్టర్లను గుర్తింపు పొందిన యూనియన్లు నామినేట్ చేయాలనీ కూడా సిఫార్సు చేసింది. పారిశ్రామిక కార్మికుల సహకార సంఘాలు ఏర్పడి ఆ పరిశ్రమలను నిర్వహించడానికి తయారైతే అటువంటి సంస్థలకు యాజమాన్యం అప్పగించి ప్రత్యేకమైన రాయితీలు ఇవ్వాలని కూడా సిఫార్సు చేసింది. ఏ దురుద్దేశ్యంతో చేయబడిన ఈ సిఫార్సులనూ ఈ సిఫార్సులనను సవరించి తయారు కాబడిన బిల్లులను జనరల్‌గా ఈ కౌన్సిల్ హర్షిస్తూ వీటిలో వున్న లోపాలను తొలగించటానికి, కార్మికుల ప్రయోజనాలను మరింత సమర్థవంతంగా కాపాడటానిప ఖాయిలా పడిన, మూతపడిన పరిశ్రమలను నడిపించటానికి, కార్మిక వర్గ ప్రతినిధులతో వివరమైన చర్చలు సాగించాలని ఈ కౌన్సిల్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నది. (మిగతా 27 వ పేజీలో)

### జౌళి కార్మికులు

రాష్ట్రంలో టెక్స్‌టైల్ కార్మికుల పరిస్థితి అత్యంత దారుణంగా వుంది.

గత 8 సంవత్సరాలుగా జీతల పునర్నిర్ణయం జరగలేదు.

కోపరేటివ్, ఎన్.టి.సి మిల్లులు సక్రమంగా పని చేయక కార్మికులు నానా విధాలుగా యిబ్బంది పడుతున్నారు. వేలాదిగా వున్న కార్మికులకు పనేవుండడంలేదు. వీరు జరిపే పోరాటానికౌన్సిల్ బలపరుస్తుంది.

## నూతన ధరల సూచీని ఉపసంహరించుకోవాలి

1982 సంవత్సరం ప్రాతి పదికగా నూతన ధరల సూచీని ప్రవేశపెట్టింది కేంద్రప్రభుత్వం.

1960 ధరల సూచీలో అనేక లోపాలు వున్నాయని వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు నియమించిన కమిటీలు, కేంద్రమే నియమించిన రథ్ కమిటీ గూడా పేర్కొన్నాయి. రుజువు చేశాయి. ఆలోపాలను సవరించకుండానే 1982 ధరలసూచిని ప్రభుత్వం ప్రవేశపెట్టింది.

కుటుంబ బడ్జెట్ సర్వేలో, బ్యాస్కెట్ లోని ధరల సమీకరణలో, 1960_1982 ల మధ్య కన్వర్షన్ నిర్ణయించడంతో అన్నిటా 1982 ప్రాతిపదికలోపభూయిష్టంగానే వుంది.

కొత్త ధరల సూచిని, పాతధరల సూచీని పోల్చి 1988 ధరల పెరుగుదల, సూచీ పెరుగుదలను గమనిస్తే కొత్త ధరల సూచీ కేవలం కార్మికులకు కరువు భత్యం ఎగగొట్టేందుకు ఉద్దేశింపబడిందని అర్థమౌతున్నది

కేంద్రట్రేడ్ యూనియన్లు ఏకగ్రీవంగా నిరాకరించినా కేంద్ర ప్రభుత్వం దీనిని ప్రవేశ పెట్టింది.

ఈ సూచీ తమ జీతాలు ముడి పడి వున్న ఉద్యోగుల కార్మికుల సంఖ్య మన రాష్ట్రంలోనే లక్షల సంఖ్యలో వున్నది. కనీస వేతనాల రంగంలో వుండే వారికి సహితం వి డి.ఏ సౌకర్యం కలిగిస్తూ రాష్ట్రప్రభుత్వం డి.వో విడుదల చేసింది. అంటే ఇంకా అనేక వేలమంది ఈ పరిధి లోకి వస్తున్నారు.

అందువల ఈ దగాకోరు సూచీకి వ్యతిరేకంగా తీవ్రంగా పోరాడి, దానిని ఉపసంహరింప జేసుకునేందుకు అవకాశాలు మరింత మెరగైనాయి.

కార్మికవర్గం తమపై రుద్దబడిన దగాకోరు ధరలసూచీకి వ్యతిరేకంగా తీవ్రంగా పోరాడాలని ఈ కౌన్సిల్ కార్మిక,ఉద్యోగ వర్గాలకు విజ్ఞప్తి చేస్తున్నది.

## వర్కు-చార్జ్డ్ ఎన్.ఎం.ఆర్ ల సమస్యలు

రాష్ట్రంలో వివిధ ప్రభుత్వ శాఖల క్రింద ప్రభుత్వ కార్పొరేషన్లు బోర్డులు, మున్సిపాల్టీలు. పంచాయితీలు వగైరాల క్రింద పని చేస్తున్న వేలాది వర్కుచార్జ్డ్ యన్.యం.ఆర్ ఉద్యోగులు, కార్మికులు వున్నారు. గతంలో అనేక పోరాటాలు, ఆందోళనల ఫలితంగా ప్రభుత్వము పది సం॥లు సర్వీసుగల వర్కు చార్జ్డ్ ఉద్యోగులను పర్మనెంటు చేస్తూ, పెన్షన్ బెనిఫిట్స్ వర్తింపు చేస్తూ జి.వో.లు 130 మరియు 212 యిచ్చి యున్నది. యివి జారీ చేయబడి 10 సం॥ గడుస్తున్నది. ప్రభుత్వ ఉద్యోగులతో సమానముగా చూడబడకుండా యిప్పటికి అనేక విధాలుగా వివక్షత కొనసాగుతున్నది. పశ్చిమ బెంగాలులో మూడు సం॥లు సర్వీసుగల వర్కు చార్జ్డ్ వారిని క్వాసీ ప్రభుత్వ ఉద్యోగులుగాను, 1 సం॥ సర్వీసుగల వారిని టెంపరరీ ఉద్యోగులుగాను పరిగణిస్తున్నారు.

మన రాష్ట్రములో వర్కు చార్జ్డ్ విధానాన్ని రద్దు చేయాలని, ప్రభుత్వ ఉద్యోగులతో సమానముగా గుర్తించాలనీ, మూడు సం॥ల యన్.యం.ఆర్ లను రెగ్యులరైజ్ చేయాలని తదితర న్యాయమైన కోరికల కొరకు గత మూడు సం॥లకు పైగా సి.ఐ.టి.యు. యూనియన్లు వర్కుచార్జ్డ్ ఉద్యోగులు, కార్మికులు అనేక విధాలుగా ఆందోళన గావించారు. ప్రదర్శనలు ధర్నాలు పదే పదే నిర్వహించారు. అయినప్పటికీ ప్రభుత్వ వైఖరి, కాలయాపన, ఆశాభంగము కలిగించుతున్నది. పైగా యన్.యం. ఆర్‌లను అనేకచోట్ల రిట్రెంచ్ చేయడం జరుగుతుంది. ఈ పరిణామాల యెడల సి.ఐ.టి.యు. రాష్ట్ర కౌన్సిల్ ఆందోళన, చెందుతూ ప్రభుత్వ వైఖరికి తన తీవ్ర నిరసన వ్యక్తం చేస్తుంది. వెంటనే వర్కు చార్జ్డ్ ఉద్యోగులందరిని ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా పరిగణించాలని 3 సం॥ల ఎన్.ఎం.ఆర్ లను అందరిని రెగ్యులరైజ్ చేయాలని, ఖాళీలన్నీ భర్తీ చేయాలని, రిట్రెంచ్ మెంట్లు రద్దు కావాలని సి.ఐ.టి.యు. రాష్ట్ర కమిటీ ప్రభుత్వాన్ని గట్టిగా డిమాండు చేస్తూ తీర్మానించుచున్నది. 1979 మార్చిముందు రిటైర్డు వారికి పెన్షన్ మంజూరు చేయాలని, సైకిల్ అలవెన్సు జి.వో వర్తింపు చేయాలని కోరుతుంది.

ప్రభుత్వ ఉద్యోగులు 53 రోజుల సమ్మెకాలం వేతనాలు, బోనస్సు తదితర న్యాయమైన కోర్కెల కొరకు సాగిస్తున్న ఆందోళనలు సి.ఐ.టి.యు. కౌన్సిల్ మద్దతు ప్రకటిస్తూ ప్రభుత్వం వారి కోర్కెలను పరిష్కరించాలని కోరుతుంది.

## పంచదార పరిశ్రమ కార్మికులు

పంచదార కార్మికులకు వేతన నిర్ణాయక సంఘం అవార్డు యిచ్చింది. ఇది అత్యంత హేయమైన రిపోర్టు.

జీతాలను తగ్గించడం, ఒకే పనిచేసే కార్మికుల మధ్యనే వారు చేరిన తేదీని బట్టి జీతాలలో తేడా ఏర్పర్చడం, వి.డి.ఏ రేటు తగ్గించడం ఐ.డి.ఏ రేటులో సహితం తేడా సృష్టించడం, అవార్డు పదేళ్ళపాటు అమలులో వుండాలని కోరడం, అవార్డు పరిధిలోకి వచ్చే కార్మికులను తగ్గించడం వంటివి అందులో ముఖ్య అంశాలు.

దీనికి వ్యతిరేకంగా పంచదార కార్మికులలో సహజంగానే ఆగ్రహం పెచ్చరిల్లింది. పరిశ్రమ ప్రారంభమైన గత ఏభై ఏళ్ళలో ఏనాడూ లేనంతగా కార్మికులు కదిలి నిరసన సమ్మెలో పాల్గొన్నారు. మన రాష్ట్రంలోనూ అత్యధిక సంఖ్యలో కార్మికులు ఈ సమ్మెలో పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వం బి.పి.ఇ. ద్వారా యిచ్చిన సిఫార్సులు ఈ రంగానికి పూర్తిగా అమలు ఔతాయి. వీటిని తిప్పికొట్టాలి.

సమ్మె చేసి తన నిరసన వ్యక్తం చేసిన కార్మికులను ఈ కౌన్సిల్ అభినందిస్తున్నది.

వారి భవిష్యత్ పోరాటాలకు పూర్తిగా మద్దతు యివ్వగలమని హామి యిస్తున్నది.

# సుబ్బలక్ష్మి ఆత్మకథ

ఆర్. సుధాభాస్కర్

నన్ను సుబ్బలక్ష్మి అంటారండి. టామీయో, టైగరో ఉండాల్సిన కుక్క పేరు సుబ్బలక్ష్మి ఏమిటబ్బా అని ముక్కు మీద వేలేసుకోకండి. నా పేరు అదే. నామీద ప్రేమ ఎక్కువైనపుడు మా యజమాని ముద్దుగా "సుబ్బులూ" అంటూంటాడు. గత పది సంవత్సరాలుగా ఈ యజమాని దగ్గరే "కుక్కలా" పడున్నాను.

ఇక మా యజమాని గురించి రెండు ముక్కలు. ఆయన పేరు కుటుంబరావు. భార్య పేరు సంతానలక్ష్మి. కాని ఆశ్చర్య మేమంటే నేను తప్పా వాళ్ళకి వేరే స్వంత పిల్లలంటూ లేరు. మమత వహించిన కేంద్ర సర్కారు కొలువుతో ఓ పాతిక సంవత్సరాల్నుంచి ఎస్. యమ్. ఆర్. గానే జీవితం లాక్కొస్తున్నాడు ఆ బస్తీ అంతా చిన్న చితక ఉద్యోగాల్తో జీవితాలు గడుపుకునే వారే. వాళ్ళు వడేసే రెండు ముద్దలన్నంతో వారి మూటాముల్లెలకు కావలా కాసేది మేమే

ఆ రోజు మా బస్తీ అంతా ఎదో హడావుడిగా వుంది. కొన్ని ఇళ్ళ మీద కాషాయ జండాలు వెలుస్తూంటే ఇంకొన్ని ఇళ్ళ మీద ఆకుపచ్చ జెండాలు నిలుస్తున్నాయి. దానికి రెండు రోజుల ముందు నుంచి రాత్రిళ్ళు మా బస్తీలోకి కూడా ఇనప టోపీలు, మరతుపాకులు, ఖాకీ చొక్కాలు వచ్చి పోతున్నాయి. మనుష్యుల మీద ఉస్కో చేయటానికి అలవాటుపడ్డ వాళ్ళ మంత్ర దండాలు ఎవరూ దొరకనప్పుడు కబుర్లు చెప్పుకుంటూ, కూని రాగాలు తీసుకుంటూ, కునికి పాట్లు పడుతూ ఉండే మా బుర్రల పైన పడేవి. మేము కుయ్యో మొర్రో మని ఏడుస్తూ వుంటే వెకిలిగా నవ్వుకుంటూ వెళ్ళిపోయేవి ఖాకీలు. వాళ్ళ చేష్టలు చూసినప్పుడు వారి సేవలో ఉండే మాజాతి "క్లాస్" కుక్కలపై అసహ్యం వేసేది.....ప్చ్....ఏంచేస్తాం. ఎవడు తిండి పెడితే వాడికి సేవ చేసే జాతి కదా మాది అని సరిపెట్టుకునేవాళ్ళం.

ఉన్నట్లుండి పక్క బస్తీలో నుండి అరుపులు, కేకలు. వాటిల్తో పోటీ పడుతూ పైకి లేచిన మంటలు. కొద్ది సేపటికి ఢాం....ఢాం.... శబ్దాలు ఆ రాత్రంతా మేము కూడా మా యజమానుల ఇళ్ళల్లో బిక్కు బిక్కు మంటూ కూర్చున్నాం.

తెల్లవారుతోంది. రాత్రంతా అణచుకున్న ఉద్వేగానికి, ఉద్రేకానికి తెరపడింది ఒక్కసారిగా రోడ్డు మీదకు వచ్చాను మా కుర్రకుంకలు కొందరు అప్పటికే ఓమూల మీటింగు పెట్టారు. నన్ను చూడగానే పెద్ద దిక్కు వచ్చింది కదా అన్నట్లు నా చుట్టూ మూగారు. వాళ్ళ మనసులోని మాట అర్థం చేసుకున్న నేను పక్క బస్తీ వైపు నడక సాగించాను. లీవ్ అడగటానికి ఆఫీసరు గదిలోకి వెళ్ళి నోరు తెరవక ముందే ఆయనే "సీలీవ్ శాంక్షన్ హోవాయ్" అంటే సంబరపడి పోయే గుమస్తా సగటు శ్రీలా మొఖాలు పెట్టి తోకలాడించుకుంటూ నావెనుకే పరుగు తీశారంతా.

కాలిపోయిన ఇళ్ళు, మాడిపోయిన గోడలు, బూడిదైన సరుకులు అది అక్కడి దృశ్యం, రెండు తరాల్నుంచి కలిసి మెలిసి వుంటున్న రామయ్య, ఖాదర్‌భాయ్‌లను ఈనాడు మతోన్మాదం విడదీసింది. ఒకరు మీద ఒకరు కత్తులు నూరుకుంటున్నారిప్పుడు.

"అదిగో ఆ మనుషుల మంద దగ్గరికి పోదాం పదండి" అన్నది ఓ ముసలికుక్క. "ఛీ! వయసు వచ్చినా బొత్తిగా వ్యాకరణం తెలియదు, మనుషులైతే మంద అనకూడదు గుంపు అనాలి" అంటూ నేనా వైపు బయల్దేరాను. నా వెనకే మా మంద.

"నువ్వు ఏమైనా చెప్పు, అయోధ్యలో ఉన్నది మన బాబర్‌సాబ్ మసీదే. ఈ కాషాయ జండాలన్నీ కాలిపోయే దాకా మనం కొనసాగవల్సిందే." అంటూ ఊగిపోతున్నాడు ఓ బుల్లి గడ్డం. "ఒరేయ్ చోటే! ఎక్కడి ఉత్తరప్రదేశ్, ఏనాటి బాబర్, ఈ రోజు ఇక్కడ మన ఊళ్ళో దాని గురించి మనం నరుక్కుని చావటం అచ్చా నహీఁహై" సలహా ఇచ్చాడు తలపండిన ముసలి. "ఏయ్ బుడ్డే! నీకు చేత కాక పోతే నోరు మూసుకుని పడివుండు. పిరికి మందు మాకే ఎందుకు పోస్తావ్?" ఒక్కసారిగా ప్రశ్నించాయి పిల్ల గెడ్డాలు.

మా ముసలి కుక్క "పదండి పోదాం మనకెందుకీ మనుషుల గొడవ" అంటూ దోవతీసింది. కొద్ది దూరం పోయేసరికి ఒక ఇల్లోంచి మాకు పెదబద్ధ మాటలు నాలుగుగాళ్ళకు బంధాలైనాయి "అయోధ్యలో మన శ్రీరామచంద్రుడు పుట్టాడు పైగా అది రామజన్మ భూమేనని 30 సం॥ల వినాదానికి తెరదించింది ఒక తాలూకకోర్టు అసలు ఈ దేశం హిందువుంది. ఎవరైనా బ్రతక దల్చుకుంటే హిందువుగానే బ్రతకాలి............" అంటూ సాగిపోతున్నది ఓ ఉపన్యాసం కొద్ది సేపటికి "భారత్‌మాతాకి జై!" నినాదాలు ఆ ఇంట్లోంచి జనంబయటి కొస్తున్న చప్పుడు.

"ఈ భూమి మీద ఉంటే మనుషులే వుండాలి కుక్కలుండటానికి వీల్లేదు' అంటారేమో ఎవరైనా అనుకుంటూ ఇహ అక్కడ జరగబోయే కర్మ కాండను పసికట్టి అక్కడ్నుంచి తోకముడిచి మా బస్తీలో పడ్డాం.

సులేమాన్‌గారి నల్లకుక్క వాళ్ళయజమాని ఇంట్లో వండుతున్న గొడ్డుమాంసం ముక్కను తలుచుకుంటున్నట్టున్నది నోట్లోంచి చొంగ కార్చుకుంటూ వస్తోంది. మా మంతలోని ఓ కుర్ర కుక్కకి రానే వచ్చింది. పాడు ఆలోచన "మనం మన యజమానుల ఉప్పు పులుసు తింటున్నాం కాదా! వాళ్ళకోసం ఏమైనా చెయ్యటం మన "కుక్క బుద్ధికి" నిదర్శనం కదా! మరి ఇప్పుడు ఆ సాయబుగారి కుక్కను చంపేద్దామా? అన్నది. అమ్మో! ఎంత మనుషుల మధ్య బ్రతుకుతున్నా అంత ఘోరమైన ఆలోచనా! ఈ దరిద్రపు ముం...కి

(తర్వాయి 30వ పేజీకి)

మేడే శుభాకాంక్షలతో

సి. ఐ. టి. యు పట్టణ కౌన్సిల్

రాజమండ్రి

---

మేడే శుభాకాంక్షలతో

జంటనగరాలు మరియు సబర్బన్

ఏరియా భవన నిర్మాణ కార్మికుల సంఘం

(రిజిష్టర్ నెం 1775) హైదరాబాద్

## శ్రామిక మహిళ

### 6 నెలల ప్రసూతి సెలవును సాధించుకున్న పంజాబ్ ఉద్యోగినులు

పిల్లల పెంపకం సామాజిక బాధ్యత అనే దాన్ని ప్రభుత్వం గుర్తించేట్లుగా పంజాబ్ ఉద్యోగినులు పోరాటం చేసి విజయం సాధించారు. శ్రీ ములాజామ్ సమన్వయకమిటీ నాయకత్వంలో పంజాబ్ రాష్ట్ర ప్రభుత్వంలోని వివిధ శాఖల్లో పని చేస్తున్న ఉద్యోగినులు 6 నెలల ప్రసూతి శెలవును సాధించుకున్నారు.

పంజాబ్ సబార్డినేట్ సర్వీస్ ఫెడరేషన్ ప్రోత్సాహంతో ఈ ఉద్యోగినులు 1987 ఏప్రిల్ 17 వ తేదీన జలంధర్‌లో పెద్ద ఎత్తున సభ జరుపుకొని శ్రీ ములాజామ్ సమన్వయ కమిటీని స్థాపించుకున్నారు. ఈసభ నుద్దేశించి అఖిల భారత శ్రామిక మహిళల సమన్వయ కమిటీ కన్వీనర్ కామ్రేడ్ విమలా రణదివే ప్రసంగించారు, పంజాబ్ శ్రామికమహిళా ఉద్యమచరిత్రలో ఈ సభను ఒక మైలురాయిగా చెప్పుకోవచ్చు.

తరువాత, పంజాబ్ వేతన సంఘానికి శ్రీ ములాజామ్ సమన్వయ కమిటీ ఒక కోర్కెల పత్రాన్ని సమర్పించింది. సమాన పనికి సమానవేతనం, బేషరతుగా 6 నెలలగా ప్రసూతి శెలవు. క్యాజువల్ సెలవులను రెట్టింపు చేయటం, శిశు సంరక్షణ కేంద్రాలను ఏర్పాటు చేయటం, ఉద్యోగినుల కోసం హాస్టల్ నెలకొల్పటం మొదలైన డిమాండ్లు దీనిలో ఉన్నాయి. పిల్లల పెంపకం బాధ్యత స్త్రీలపై ఉన్నందున మహిళా ఉద్యోగులకు అదనపు సెలవు సౌకర్యం, ప్రసూతి సెలవు పొడిగింపు అవసరమని సమన్వయ కమిటీ పేర్కొంది. పిల్లల పెంపకం అనేది సామాజిక బాధ్యత కాబట్టి ఈ డిమాండ్లను ఆమోదించి తీరాలని శ్రీ ములాజామ్ సమన్వయ కమిటీ రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన నిర్వహించింది

టెర్రరిస్టులు భయోత్పాతం సృష్టిస్తున్న అమృత్‌సర్ ఫిరోజాపూర్, గురుదాస్‌పూర్ జిల్లాలతోసహా అన్ని జిల్లాలలో సమన్వయ కమిటీ సమావేశాలను, జిల్లా శాఖలను ఏర్పాటు చేసింది. మెరుగైన వేతనాలు, మెరుగైన పని పరిస్థితులు, మొదలైన వాటి కోసం పోరాడుతున్న రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులతో కలిసి సమన్వయ కమిటీ పోరాటాలు నిర్వహించింది

శ్రీములాజామ్‌కు సమన్వయ కమిటీ పోరాటం వృధా కాలేదు. ఉద్యోగినులకు సంబంధించి పంజాబ్ 3వ వేతన సంఘం ప్రభుత్వానికి అనేక సిఫార్సులు చేసింది. వాటిలో ప్రసూతి సెలవులు, క్యాజువల్ సెలవుల పెంపుదల కూడా వున్నాయి. దీనితో, పిల్లల పెంపకం సామాజికబాధ్యత అని సమన్వయ కమిటీ చేస్తున్న వాదనకు మద్దతు లభించినట్లయింది. తరువాత పంజాబ్ ప్రభుత్వం కూడా ఈ సిఫార్సులను గుర్తించటం పంజాబ్ శ్రామిక మహిళల ఘన విజయంగా పేర్కొనవచ్చు. ఈ సిఫార్సులన్నీ అమలు అయ్యేలా చూడటానికి పంజాబ్ ఉద్యోగినుల పోరాటం కొనసాగుతోంది. దేశవ్యాప్తంగా ఉన్న శ్రామికమహిళలు కూడా ప్రసూతి సెలవుల పెంపుదలకోసం పోరాడి వాటిని సాధించుకోవాలి.

వేతనాల పెంపుకోసం, బోనస్, శిశు సంరక్షణ కేంద్రం కోసం గత అనేక నెలలుగా పోరాడుతున్న కర్నాటక వస్త్ర పరిశ్రమ ఉద్యోగినులు తమ డిమాండ్లను సాధించుకున్నారు. ఫ్యాక్టరీ గేటు ఎదురుగా మొత్తం 125 మంది ఉద్యోగినులు ధర్నాను కొనసాగించారు. పోరాటాన్ని మరింత ముందుకు తీసుకెళ్ళటానికి జనవరి 9 నుంచి 16వ తేదీవరకు వారు సమ్మె చేశారు. యాజమాన్యం దిగివచ్చి వారి డిమాండ్లను అంగీకరించటంతో, సమ్మెను విరమించేశారు. వస్త్ర పరిశ్రమ ఉద్యోగినులు తమ పోరాటాల ద్వారా సాధించుకున్న డిమాండ్లు ఇవి. 5 రోజుల సెలవు, సంవత్సరానికి 11 రోజుల పండుగ సెలవులు వేతన పెంపుదల ప్రమోషన్ అవకాశాలు, 30 రూపాయల నుంచి 55 రూపాయల వరకు వార్షిక ఇంక్రిమెంట్లు ఇంటి అద్దె అలవెన్సు, మధ్యాహ్న భోజన, టీ అలవెన్సులు, పండుగ అడ్వాన్సు సౌకర్యం.

అన్నింటికంటే ముఖ్యమైనదేమిటంటే ఈ ఉద్యోగినుల సంఘానికి నాయకత్వం వహిస్తున్నవారికి సంఘ కార్యకలాపాలను నిర్వహించటానికి నెలకు ఓ సగం రోజు సెలవు ఇవ్వటానికి యాజమాన్యం అంగీకరించటం.

### కలకత్తా శ్రామిక మహిళల సదస్సు

పశ్చిమ బెంగాల్‌లోని కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘాల 8వ రాష్ట్ర మహాసభ సందర్భంగా, ఫిబ్రవరి 6వ తేదీన కలకత్తాలోని వివిధ కేంద్ర ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేస్తున్న శ్రామిక మహిళల సదస్సు జరిగింది. ఇటువంటి సదస్సు జరగటం ఇది మూడోసారి. సంఘ్ [illegible] మెంటు సభ్యుడు కామ్రేడ్ దీపేన్ ఘోష్, కామ్రేడ్ నినిక్ భట్టాచార్య, కామ్రేడ్ అనంతా భట్టాచార్య, కామ్రేడ్ ప్రసూన నంది అధ్యక్షవర్గంగా వ్యవహరించారు. పశ్చిమబెంగాల్ గణతంత్ర మహిళాసమితి

(తర్వాయి 30వ పేజిలో

(29వ పేజీ తర్వాయి)

అధ్యక్షురాలు, పార్లమెంటు సభ్యురాలు అయిన కామ్రేడ్ కనక ముఖర్జీ సదస్సును ప్రారంభించారు. శ్రామిక మహిళల అఖిల భారత సమన్వయ కమిటీ (సి.ఐ.టి యు.) అనుబంధంగా ఉన్న వివిధ సంఘాలకు చెందిన 550 శ్రామిక మహిళ ప్రతినిధులు సదస్సుకు హాజరయ్యారు కామ్రేడ్ కనక ముఖర్జీ ప్రసంగిస్తూ, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల ఉద్యమ స్రవంతిలోనే కాక, నిరంకుశత్వానికి, సామాజిక, దోపిడీకివ్యతిరేకంగా దేశవ్యాప్తంగా సాగుతున్న ప్రజాతంత్ర ఉద్యమంలో పాలు పంచుకోవల్సిన ప్రత్యేక బాధ్యత వుందని ప్రతినిధులను కోరారు. దేశంలో లక్షలాది సంఖ్యలో ఉన్న అసంఘటిత శ్రామిక మహిళలను సంఘటితం చేసేబాధ్యతనుకూడా ప్రతినిధులు తీసుకోవాలని ఆమె కోరారు. మహిళలతో సహా దోపిడీకి గురవుతున్న ప్రజలవిముక్తి కోసం వర్గ పోరాటాన్ని ముందుకు తీసుకెళ్ళటం శ్రామిక మహిళల తక్షణ కర్తవ్యమని ఆమె గుర్తు చేశారు.

శ్రామిక మహిళల అఖిల భారత సమన్వయ కమిటీకి అనుబంధంగా ఉన్న బెంగాల్ ఉపకమిటీ కన్వీనర్ కామ్రేడ్ అనిమా బెనర్జీ ముసాయిదా తీర్మానాన్ని ప్రవేశపెడుతూ, శ్రామిక మహిళలను సంఘటితం చేసే ఉద్యమంలోని బలహీనతలను ప్రస్తావించారు. ముసాయిదా తీర్మానంపై మొత్తం 13 మంది ప్రతినిధులు మాట్లాడారు. తరువాత ముసాయిదా తీర్మానాన్ని సదస్సు ఆమోదించింది. కామ్రేడ్ అనిమా బెనర్జీ కన్వీనర్‌గా, కామ్రేడ్ సుమిత్రాగోస్వామి సంయుక్త కన్వీనర్‌గా 9 మందితో ఉపకమిటీని సదస్సు ఎన్నుకొంది.

## అంగన్‌వాడీ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

రాష్ట్రంలో సుమారు 112 ప్రాజెక్టులకు 25,000 నుండి అంగన్‌వాడీ వర్కర్లు పని చేస్తున్నారు. రోజుకు 6 నుండి 8 గం॥లు పనిచేసే వర్కరుకు ప్రభుత్వం ఇచ్చేజీతం నెలకు 250రూ॥లు అదే హెల్పరు (ఆయా) లకు 110 రూ॥లు మాత్రమే అంగన్‌వాడీ వర్కర్లు గౌరవ వేతనం స్వీకరించే వారే గాని ప్రభుత్వ ఉద్యోగులు కాదనే పేరుతో ప్రభుత్వం వారిహక్కులను గుర్తించ నిరాకరిస్తున్నది.

## అంగన్‌వాడీ వర్కర్ల కోర్కెలు

1) అంగన్‌వాడీ వర్కర్లను ప్రభుత్వోద్యోగులుగా గుర్తించాలి.

2) ప్రభుత్వోద్యోగులతో సమానంగా జీతాలు ఇవ్వాలి.

3) అర్హతను బట్టి ప్రమోషన్లు ఇవ్వాలి.

4) గ్రామీణ ప్రాజెక్టులలో కట్టెలకోసం ఇప్పుడిస్తున్న 40 రూ॥లు 80 రూ॥లకు పెంచాలి.

5) అంగన్‌వాడీ సెంటర్లకు ఇప్పుడిచ్చే ఇంటిఅద్దె 25 రూ॥లు స్థానిక అవసరాలకు తగినట్లుగా పెంచాలి

6) ట్రాన్స్‌పోర్ట్ అలవెన్సు అందరికీ ఇవ్వాలి.

పైకోర్కెలు పరిష్కరించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కౌన్సిల్ సమావేశం డిమాండ్ చేస్తున్నది.

ఆత్మకథ (27వ పేజీ తర్వాయి)

అని ముక్కుమీద తోకలేనుకున్నాం అంతా మొత్తం మందంతా అప్రతిపాదన చేసిన పిచ్చికుక్క మీద విరుచుకుపడ్డాం "ఆ నల్ల కుక్క సులేమాన్ గారింట్లో కాక వెంకటయ్య గారింట్లోవుండి వుంటే ఆ మాట అనే దానివా? అదివున్న ఇంటిని బట్టి దాని [illegible] నిర్ణయిస్తామా? మనుషులకు లేకపోతే పోయే మనకైనా జ్ఞానం వుండొద్దా"? అంటూ దాన్ని చివాట్లుపెట్టాం నా తొమ్మిదవ కాన్పులో పుట్టిన ఏడవపిల్ల పాలుచీకటం ఓక్షణం ఆపి "అమ్మా! ఇంత చిన్న విషయం అంత పెద్ద మనుషులకు తెలియదా''? అన్నది.

ఈ సంభాషణ తనకేమి వినబడనట్లు మామూలుగానే తోకవూపుకుంటూ మందలోకి చేరింది సులేమాన్‌గారి నల్లకుక్క.

## రైస్ మిల్లు కార్మికుల సమస్యలు

మన రాష్ట్రంలో సుమారు 4 వేల బ్రేడింగు మిల్లులు 6 వేలు నాన్‌బ్రేడింగ్ మిల్లులు వున్నాయి. వీటిల్లో సుమారు లక్షా 50 వేల మంది కార్మికులు పనిచేస్తున్నారు. రైస్‌మిల్ పరిశ్రమ గత మూడు సంవత్సరాలుగా అనేక కారణాలవల్ల సంక్షోభానికి గురై అనేక మిల్లులు మూతబడినవి మిగిలిన మిల్లులు కూడా పూర్తికాలం పనిచెయ్యడంలేదు. దీనికి తోడు విద్యుత్ కోతవల్ల మరింత సంక్షోభాన్ని ఈ పరిశ్రమ ఎదుర్కొంటోంది. ఫలితంగా వేలాదిమంది కార్మికులు నిరుద్యోగులుగాను అర్ధ నిరుద్యోగులుగాను తయారై తీవ్రదుస్థితిలో వున్నారు. ఈ పరిశ్రమలో 90% మంది కార్మికులు పీస్‌రేటు రోజు కూలీలుగా పని చేస్తున్నారు, రాష్ట్రప్రభుత్వం ఈ క్రింది చర్యలు తీసుకుని కార్మికుల్ని పరిశ్రమను ఆదుకోవలసిందిగా సి. ఐ. టి. యు. రాష్ట్ర కౌన్సిల్ సమావేశం విజ్ఞప్తి చేస్తున్నది.

1) ప్రభుత్వం చొరవ తీసుకొని రాష్ట్ర రైస్ మిల్లర్స్‌అసోసియేషన్‌తో చర్చించి తగు చర్యలుగైకొనాలి.

2) రైస్‌మిల్లు పరిశ్రమను అత్యవసర పరిశ్రమగా గుర్తించి కరంట్ సరఫరా పూర్తిగా చేయాలి.

3) పనిలేని రోజుల్లో రిటైనింగ్ అలవెన్సు నిర్ణయించి జీవనభృతి కల్పించాలి.

4) ఈ పరిశ్రమలోని కార్మికులకు ఇ. ఎస్. ఐ. స్కీం అమలు జరపాలి.

5) ఈ పరిశ్రమలో కార్మికులకు పిఎఫ్ అమలు జరపాలి.

6) కనీస వేతన జీ. వో. సవరించి వెంటనే ప్రకటించాలి, రెండు సంవత్సరములకు ఒకసారి ఖచ్చితంగా సవరించాలి. ఆయిల్ మిల్స్ జీ.వో వచ్చి 4 సం॥లు అయినా ఇంతవరకూ రెవైజ్ కాలేదు.

7) రైస్, దాల్, ఆయిల్‌మిల్లు కార్మికులకు ఇండ్లస్థలాలు మంజూరుచేసి గృహాలు నిర్మించి యివ్వాలి.

1) దీనిని ప్రధానఆహార పరిశ్రమగా గుర్తించి సమర్థవంతమైన నిర్వహణకై కేంద్ర ప్రభుత్వం సహాయం చేయాలి.

# భోపాల్ గ్యాస్ కేసు తీర్పులో మార్పుకై సుప్రీంకోర్టుకు కార్డ్ ఉద్యమం

భోపాల్‌గ్యాస్ కేసులో భారత ప్రభుత్వం బహుళ జాతి గుత్తకంపెనీ Union Carbide ముందు సాష్టాంగ పడింది. 1984 డిసెంబరు 3 రాత్రి భోపాల్‌లోని యూనియన్ కార్బైడ్ ఫాక్టరీ నుండి వెలువడ్డ మిక్ వాయువు 2660 మందిని కబళించి 30.40 వేల మందికి తీవ్రరోగాలు తెచ్చిపెట్టింది. దీనిపై ప్రజల తరపున నష్టపరిహారం కొరకు యూనియన్ కార్బైడ్ మీద దావావేసింది. భారత ప్రభుత్వం మన ప్రభుత్వం అడిగింది 5 వేలకోట్ల రూ॥లు ఈ దావా తేలటం ఆలస్యం అవుతుంది. కనుక తాత్కాలిక భృతిగా రూ॥ 350 కోట్లు ఇవ్వాలని భోపాల్ కోర్టు తీర్పు చెప్పింది. దానిపై కార్బైడ్ కంపెనీమధ్యప్రదేశ్ హైకోర్టుకు వెళ్ళగా దాన్ని 250 కోట్లకు తగ్గించింది దీనిమీద భారత ప్రభుత్వం సుప్రీంకోర్టుకు వెళ్ళింది. సుప్రీం కోర్టు తన ముందున్న తాత్కాలిక సహాయం ఎంత ఉండాలనే సమస్యను ప్రక్కకు పెట్టి తానే అంతిమ తీర్పు చెప్పింది. మన ప్రభుత్వం అడిగింది 5 000 కోట్లు ఒకదశలో 900 నుండి 975 కోట్ల రూ॥లు ఇస్తానన్నది కార్బైడ్ కంపెనీ కాని రూ॥ 705/-కోట్లకు కేసును సెటిల్ చేస్తూతీర్పు చెప్పటం బహుళ జాతి కంపెనీకి మన కేంద్ర ప్రభుత్వం సాగిల పడటమేననీ దానికి సుప్రీంకోర్టు తీర్పు ఒక ముసుగు మాత్రమేననీ ఈ కౌన్సిల్ భావిస్తున్నది.

ఈ కేసుకు సంబంధించి దేశంలోని మరేదైనా కోర్టులో వ్యక్తిగత దావాలుంటే అవన్నీ పరిష్కారమైనట్లే ననటం చచ్చిపోయినవాళ్ళు బ్రతికి వున్నవాళ్ళు పుట్టబోయేవాళ్ళు భవిష్యత్తులో వేయబోయే దావాలన్నీ పరిష్కారమైనట్లేనని చెప్పటం నిస్సందేహంగా కార్బైడ్ కంపెనీకి భారత ప్రభుత్వం అమ్ముడు పోవటమేననికౌన్సిల్ ఖండిస్తున్నది. తీర్పును తిరగదోడాలని భోపాల్ బాధితులు బెంగుళూరు సైంటిస్టులు ప్రజాతంత్ర వాదులు జరిపే పోరాటానికి తన మద్దతు ప్రకటిస్తున్నది.

**ఇదీ కార్డు. అవసరం మేరకు అచ్చు వేయించి కొని వేలాదిగా సంతకాలు సేకరించి పంపండి.**

To
The Chief Justice,
guPreme Court Of Indla,
New Delhi.

Dear Sir'

The verdict of the Indian Supreme Court on history's worst industrial disaster involving Union Carbide, Bhopal has come as a rude shock to all citizens of India as also the Third world.

The criminal negligence of the profit-making multinational, Union Carbide, towards the safety of our lives has been universally condemned,

However, the present judgment appears as an approval of the multinational' idea that human life is dispensable and purchasable in countries like India.

Further the compensation granted is miniscule compared to the requirements of rehabiliation.

The verdict may also set a precedence, which is detrimental to the interests of the citizens of the Third world.

In view of these, we appeal to you for a reconsideration of the verdict.

yours truly,

# నమీబియా స్వాతంత్ర్యంపట్ల సి.ఐ.టి.యు. రాష్ట్రకౌన్సిల్ హర్షం

ఏప్రిల్ 1వ తేదీ నమీబియాకు స్వాతంత్ర్యం ఇవ్వాలని గతంలో ఒడంబడిక కుదిరింది. దీని ప్రకారం గత అర్ధరాత్రి నుండి కాల్పుల విరమణ అమలు జరుపబడింది, ఐక్యరాజ్యసమితికి చెందిన శాంతి దళాలు స్వాతంత్ర్య పరిపూర్తిని పర్యవేక్షించడానికి ఇప్పటికే కొన్ని నమీబియాకు చేరాయి. ఇంకొన్ని దళాలు చేరుతున్నాయి దీర్ఘకాల వాంఛితమైన నమీబియా స్వాతంత్ర్య వాంఛితం ఆచరణ రూపుదాల్చుతున్నందున సి. ఐ. టి. యు. రాష్ట్ర కౌన్సిల్ హర్షాన్ని ప్రకటిస్తున్నది. నమీబియా అనేక పోరాటాల ద్వారానూ వందలాది స్వాతంత్ర్య పోరాటయోధుల త్యాగాల ఫలితంగా స్వాతంత్ర్యం లభించే దిశలో తొలి చర్యగా జరుగుతున్న కాల్పుల విరమణ దినోత్సవం సందర్భంగా నమీబియా ప్రజలకు వారికి నాయకత్వం వహిస్తున్న "స్వాపో"కు రాష్ట్రకౌన్సిల్ జేజేలు పలుకుతుంది. ఆ ప్రజల ఆనందంలో రాష్ట్ర కౌన్సిల్ కూడా భాగం పంచుకుంటోంది.

కుటిల పన్నాగాలతో శ్వేతజాతి దురహంకార దక్షిణాఫ్రికా ప్రభుత్వం నమీబియా స్వాతంత్ర్యం సంపూర్ణం కాకుండా ఏమైనా అడ్డంకులు కల్పించినట్లయితే ప్రపంచ వ్యాప్తంగా వున్న శాంతి కాముకులు స్వాతంత్ర్యాభిలాషుల తీవ్ర ప్రతిఘటనను ఎదుర్కోవాల్సొంటుందని దక్షిణాఫ్రికా ప్రభుత్వాన్ని సి. ఐ. టి. యు. కౌన్సిల్ హెచ్చరిస్తున్నది.

నమీబియా స్వాతంత్ర్య కొరకై ప్రత్యక్షంగా సాయంచేసిన క్యూబా అంగోలా ప్రజలను ప్రభుత్వాలను- ఇతర దేశాలను ఈ కౌన్సిల్ సమావేశం అభినందిస్తున్నది.

మే డే శుభాకాంక్షలతో

# సి. ఐ. టి. యు
# అనుబంధ సంఘాలు

కర్నూలు జిల్లా

# పారిశ్రామిక కార్మికుల వినిమయ ధరల సూచీ

(న్యూసిరీస్ - 1982 సంవత్సరము 100 పునాదిగా)

| | అక్టోబరు 1988 (1982 పునాదిగా) | పాత పునాది | పాత పునాదికి లింకింగ్ ఫ్యాక్టర్ | 1988 నవంబరు | 1988 డిసెంబరు | 1989 జనవరి |
|---|---|---|---|---|---|---|
| ఆలిండియా | 167 | 1960 | 4.93 | 168 | 166 | 165 |
| ఆంధ్రప్రదేశ్ | | | | | | |
| గూడూరు | 163 | 1960 | 4.33 | 167 | 168 | 168 |
| గుంటూరు | 170 | 1960 | 5.60 | 170 | 166 | 164 |
| హైదరాబాద్ | 163 | 1960 | 5.23 | 165 | 162 | 161 |
| విశాఖపట్టణం | 177 | — | — | 177 | 179 | 178 |
| వరంగల్ | 163 | — | — | 165 | 163 | 162 |
| కొత్తగూడెం | 182 | 1966 | 3.25 | 184 | 186 | 185 |

## కార్మికలోకం
# ఏప్రిల్ 1989
# పెరుగుదల

| | | | |
|---|---|---|---|
| 1. | శ్రీ ఐ. జనార్ధనరెడ్డి - | గూడూరు | 10 |
| 2. | శ్రీ కె. ప్రసాద్ - | కోదాడ | 10 |
| 3. | శ్రీ ఎమ్. వెంకటయ్య - | భువనగిరి | 10 |
| 4. | శ్రీ టి. కనకలింగేశ్వరరావు - | జగ్గయ్యపేట | 5 |
| 5. | శ్రీ ఎమ్. కృష్ణారెడ్డి - | పెదవీడు (నల్గొండ) | 6 |
| 6. | శ్రీ డి. బద్యానాయక్ - | మిర్యాలగూడా | 15 |
| 7. | శ్రీ ఓ. వై. వి. రమణరావు | విశాఖ | 10 |
| 8. | శ్రీ ఎమ్. ఇంతియాజ్ - | అనంతపురం | 100 |
| 9. | శ్రీ ఎస్. సత్యనారాయణ - | బెల్లంపల్లి | 50 |
| 10. | శ్రీ పి. గంగాధరరావు - | కొవ్వూరు | 26 |
| 11. | శ్రీ వి. భాస్కరరెడ్డి - | పాడపల్లి (నల్గొండ) | 5 |
| 12. | శ్రీ ఎమ్. కొండయ్య - | ఆముదాలవలస | 10 |
| 13. | M E S కార్మికులు - | విశాఖ | 20 |

## త్రిపురకార్మికులకు సంఘీభావం

త్రిపుర రాష్ట్రంలోని రోడ్డురవాణా కార్మికులపైన యునియన్ కార్యాలయాల పైన కాంగ్రేసు గూండాలు, పోలీసులు కుమ్మక్కై చేస్తున్న దాడులను ఖండిస్తూ త్రిపుర ముఖ్యమంత్రికి టెలిగ్రామ్స్ పంపమని ఆర్.టి.సి స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ పిలుపు నిచ్చింది. ఈ పిలుపులో భాగంగా విజయనగరం, గుంటూరు, విజయవాడ, ఒంగోలు, నెల్లూరు, చిత్తూరు హైదరాబాద్, నల్గొండ, ఖమ్మం జిల్లా, లోని డిపోలనుండి టెలిగ్రామ్స్ [illegible] ఆ కార్మికులకు సంఘీభావంగా [illegible] డిపోనుండి రూ 75/లు, ఒంగోలు [illegible] రూ 50/లు, కరీంనగర్ నుండి రూ22/లు రాణిగంజ్ నుండి రూ 52/లు, దిల్‌సుఖ్ నగర్ నుంచి రూ 15/ నల్గొండ డిపో నుండి రూ 180/ లు నిధిని కూడ పంపారు ఆంధ్రప్రదేశ్ [illegible] ఫెడరేషన్ పిలుపుపై యిదివరకే నెల్లూరు, కాకినాడ,కర్నూలు మిర్యాలగూడల నుండి విరాళాలు పంపబడ్డాయి. పలుచోట్లనుంచి టెలిగ్రాములు పంపారు.

# మే డే శుభాకాంక్షలతో

## సి. ఐ. టి. యు. జిల్లా కౌన్సిల్

నెల్లూరు

# మేడే శుభాకాంక్షలతో...

ఆంధ్రప్రదేశ్ హైవేస్ (R&B) ఎంప్లాయిస్ యూనియన్

ఆ.ప్ర॥ P.W.D ఇరిగేషన్ ఎంప్లాయిస్ యూనియన్

ఆ.ప్ర॥ పంచాయితీరాజ్ (Z.P) ఎంప్లాయిస్ యూనియన్

ఆ.ప్ర॥ మున్సిపల్ అండ్ పంచాయితీరాజ్ ఎ.ఫెడరేషన్

ఆ.ప్ర॥ ఎ.పి.ఎస్.ఐ.డి.సి ఎంప్లాయిస్ యూనియన్

ఆ.ప్ర॥ గవర్నమెంట్ ప్రెస్ వర్కర్స్ యూనియన్

ఆ.ప్ర॥ లారీ అండ్ మోటారు వర్కర్స్ ఫెడరేషన్

ఆ.ప్ర॥ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్

స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్

ADDERESS

To

.... నీ చెమటతో తడిసి
పులకించిన నేల
పొంగించే సిరులు
నా స్వేదంతో నడిచే
యంత్రాల రాపిడి
కురిపించే సంపదల రాసులు
మనకుగాక
మరెవడికో దక్కే
ఈ వ్యవస్థ సమాప్తికి
సుత్తి. కొడవలి కలిసి
సాగించే మహాప్రస్థానానికి
నీకు నేను - నాకు నీవు
అండగా సాగే పోరాటంలో
కరం కలుపు.. కదం తొక్కు...

అఖిల భారత రైతు మహాసభ
ఏప్రిల్ 27-30
ఖమ్మంలో
కార్మిక-కర్షక ఐక్యతా నినాదంగా
ఏప్రిల్ 20న కదిలించండి
కార్మిక వర్గాన్ని
సౌహార్ద్రతా దినోత్సవంలో

★

ఏప్రిల్ 30న
ఖమ్మంలో మహాప్రదర్శనలో
20 వేలమంది కార్మికుల
సంఘీభావం

సభ నిర్వహణకు
రు 20 వేలకు పైగా
ధనాన్ని విరాళాల
వాగ్దానం

సి.ఐ.టి.యు రాష్ట్రకౌన్సిల్ పిలుపును జయప్రదం చేయండి

సి.ఐ. టి. యు. ఆంధ్రప్రదేశ్ కమిటీ తరపున శ్రీ నండూరి ప్రసాదరావుచే
నవతా ప్రింటర్స్‌లో ముద్రింపబడి 1-1-60/2
ఇఫ్తెకార్ మాన్షన్ హైద్రాబాద్-20 నుండి ప్రచురింపబడింది.

మనసు ఫౌండేషన్

పుస్తకాల పరిశీలనాపట్టిక

| | |
|---|---|
| పుస్తకం సంఖ్య | KLVO1A 234 |
| పుస్తకం పేరు | కాశీకలింకరం |
| తారీఖు | 24-8-2023 |
| ముందు అట్ట | NO |
| వెనుక అట్ట | NO |
| మొత్తం పేజీలు | 37 |
| పెద్ద సైజు పేజీలు | NO |
| ఖాళీ పేజీలు | NO |
| లేని పేజీలు | NO |
| తయారు చేసినది | Mounika |
| పేజీలు విడదీసినది | Mounika |
| స్కాన్ చేసినది | Nandhu |
| పరీక్ష చేసినది | pragathi |
| పేజీలు సరిచూసినది | |
| బైండింగు చేసినది | |
| ప్యాకింగు చేసినది | |
| స్కాన్ చెయ్యనివి | |
| తప్పులు | NO |
| పరిస్థితి | good |